ఫంటుల్ గత వారం జిల్లాల మెయిన్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 166 పేజీలు: 12 వెల: 6.50

ఇక జనసేన మరింత పటిష్టం: డి.సిఎం పవన్ 2లో

ఉత్తర, దక్షిణ భారత్‌ను వణికిస్తున్న వర్షాలు 5లో



పెన్సిల్వేనియాలో ప్రచారం జరుగుతుండగా కాల్పులకు గురైన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

## ప్రచారంలో పేలిన అమెరి'గన్'

### తృటిలో తప్పిన ప్రాణాపాయం

### చెవివద్ద తీవ్ర గాయంతో మాజీ అధ్యక్షుడు ఆసుపత్రికి తరలింపు

# ట్రంప్‌పై కాల్పులు

### పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచారం జరుపుతుండగా దాడి

### దుండగుడిని వెంటనే పట్టుకుని కాల్చివేసిన భద్రతా సిబ్బంది

### గాయపడిన మరో వ్యక్తి మృతి

### అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ సహా పలువురు ప్రపంచ నేతల దిగ్భ్రాంతి

### ఘటనను తీవ్రంగా ఖండించిన నాయకులు



**పెన్సిల్వేనియా (యుఎస్‌ఎ), జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ర్యాలీలో కాల్పులు చోటుచేసుకున్నాయి. పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై కాల్పులుజరిగాయి. ఈ ఘటనలో గాయపడిన ట్రంప్‌ని ఆసుపత్రికి తరలించారు. దుండగుడి కాల్పుల్లో ట్రంప్ చెవికి గాయమైంది. ఈ కాల్పుల్లో ర్యాలీకి హాజరైన ఒక వ్యక్తి మరణిం చాడు. కాల్పులుజరిపిన దుండ గుడిని భద్రతా బలగాలు హతమార్చాయి. ట్రంప్ ప్రచారం నిర్వహిస్తుండగా దుండగుడు కాల్పులు జరి పాడు. దీనితో ఆయన ఒక్కసారిగా స్టేజిపైనుంచి కిందపడిపోయారు. భద్రతా సిబ్బంది వెంటనే ట్రంప్ చుట్టూ రక్షణగా చేరారు. మాజీ అధ్యక్షుడిని వేదికపైనుంచి దించివేసి ఆసుపత్రికి తరలించారు. ట్రంప్ సురక్షితంగానే ఉన్నట్లు భద్రతా అదికారులు తెలిపారు. ఈఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. కాగా ముందస్తు ప్రణాళికతోనే దాడిజరిగిందని అనుమానాలున్నాయి. ముష్కరుడు దాడిచేయడానికి నక్కిన ఇంటిపైకి ఎక్కేందుకు నిచ్చెన ఉంది. ట్రంప్ వచ్చే >>2

# షిండేతో చంద్రబాబు భేటీ

## ఉభయ రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అవసరమన్న ఎపి సిఎం



ఆదివారం మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండేతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి అంశాల్లో రాష్ట్రాల మధ్య పరస్పరం అత్యంత అవసరమని సిఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పారిశ్రామిక, వ్యవసాయ, ఇరిగేషన్ రంగాల్లో పొరుగు రాష్ట్రాల నడుమ అవగాహన, సమన్వయం ఉండటం వలన ఉభయ ప్రయోజనం ఉంటుందన్నారు. ముంబయి పర్యటనలో భాగంగా ఆదివారం ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో ఆయన అధికారిక నివాసంలో భేటీ అయ్యారు.

చంద్రబాబు తమ నివాసమైె వర్షకు విచ్చేయడంతో ఏక్‌నాథ్ షిండే ఘన స్వాగతం పలికారు. ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇద్దరు ముఖ్యమంత్రుల నడుమ తాజా రాజకీయ పరిస్థితులు, పలు రంగాల్లో పరస్పర సహకారం, మౌలిక వసతుల అభివృద్ధి, పలు ఆర్థికంశాలపై చర్చించినట్లు సమాచారం. దాదాపు 40 నిమిషాల పాటు ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య చర్చలు జరిగాయి. ఎపి అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించే దిశలో ముందుకు అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం భారీగా ఆర్థిక భారంవేసిందని, ఎన్నో ఇబ్బందులను ముందుంచిందని వివరించారు. వీటిని ఒక స్థిరచిత్తంతో అధిగమిస్తామనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఇక ఇద్దరు సిఎంల మధ్య జరిగిన బేటీ విషయాన్ని, ఛాయాచిత్రాలను మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే తన ఎక్స్(ట్వీటరు) ఖాతాలో పోస్టు చేసారు. ఎపీ, మహారాష్ట్రాలు పరస్పరం సహకారం ద్వారా అభివృద్ధిని ఎలా సాధించవచ్చుననే అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు షిండే >>2

## గంజాయి నిర్మూలనకు వంద రోజుల ప్రణాళిక

### త్వరలో యాంటి నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు: డిజిపి ద్వారకా తిరుమలరావు

**కాణిపాకం, జులై 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు అనుకున్నది నెరవేరాలి...ఎలాంటి ఆటంకాలు కలుగకుండా విఘ్నాలు తొలగిపోవాలని, శాంతి భద్రతలు కాపాడే విషయంలో పోలీసు శాఖ చేసే కృషికి స్వామివారి సహకారం >>2

## జగన్ హయాంలో ఇంకిపోయిన సాగునీరు

### - రాష్ట్ర నీటిపారుదల మంత్రి నిమ్మల

**ఆత్మకూరు,(నెల్లూరు)జులై14,ప్రభాతవార్త :** వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న గతప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సాగునీటి రంగం నిర్వీర్యమైందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు కలిసి ఆదివారం ఆయన సోమశిల జలాశయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామానాయుడు మాట్లాడారు. 2014-19 తొలి నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో 7లక్షల కోట్ల రూపాయలు రాష్ట్ర బడ్జెట్‌గా ఉండేదన్నారు. అలాంటి సమయాల్లో రాష్ట్రఇరిగేషన్ రంగానికి 80వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించారన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ >>2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard equipment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఇరిగేషన్ మంత్రి రామానాయుడు. చిత్రంలో మంత్రులు ఆనం, నారాయణ తదితరులు

# ఇంకిపోయిన సాగునీరు

>>హయాంలో 12లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఉండగా సాగునీటి రంగానికి , జలాశయాల పునర్నిర్మాణాలకు కేవలం 30వేల కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించడంతో సాగునీటి రంగం పట్ల జగన్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమవుతుందన్నారు. 12లక్షల కోట్ల రూపాయలు అప్పుగా ఉన్న ప్రస్తుత రాష్ట్రంలో తమకు గుదిబండగా మారిందన్నారు. అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ అప్పు తీవ్ర అవరోధంగా నిలిచిందని రామానాయుడు పేర్కొన్నారు.

2021 తుఫాన్ మూలంగా వరద బీభత్సంతో నెల్లూరుజిల్లా జలవరప్రసాధినిగా ఉన్న సోమశిల ప్రాజెక్ట్ ఆఫ్రాన్, రక్షణ గోడలు దెబ్బతిని జలాశయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఆఫ్రాన్ నిర్మాణాన్ని పూర్తిచేయకపోవడంతో డ్యామ్ కొట్టుకుపోయే పరిస్థితి నేడు ఏర్పడి ఉందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో సోమశిల జలాశయానికి దెబ్బతిన్న పనుల పునర్నిర్మాణంలో చర్యలు తీసుకొనకపోవడంతో నేడు ఈ జలాశయానికి ప్రమాదఘంటికలు తీవ్రంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగాన్ని తాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతాంశంగా తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే సోమశిల జలాశయానికి మహర్దశ రానున్నదన్నారు.

సోమశిల ప్రాజెక్ట్‌కు సంబంధించి దెబ్బతిన్న అఫ్రాన్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి 60రోజుల్లో సోమశిల జలాశయ ఆఫ్రాన్ నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. ఈనిర్మాణ పనులను చేస్తున్న ఏజెన్సీని ప్రతిదినము పని లక్ష్యాన్ని నిర్దేశించి సంబంధిత శాఖ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు.

సోమశిల జలాశయానికి సంబంధించిన హైలెవల్ కెనాల్ పనులకు సంబంధించి 2014-19 సమయంలో 66శాతం పనులు జరిగాయన్నారు. 2019నుంచి2024వరకు 4శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. రానున్న రోజుల్లో హైలెవల్ కెనాల్ ఫేస్-1, ఫేస్-2 పనులను జిల్లా మంత్రుల సహకారంతో వేగవంతం చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వం డ్యామ్ రూఫ్స్, షట్టర్లు, గేట్లు మరమ్మత్తులు కూడా చేపట్టక పోవడం అత్యంత దారుణమన్నారు.

సోమశిల జలాశయానికి సంబంధించి కొన్ని నిర్మాణ పనుల్లో గుత్తేదారులు పనులు చేయకుండానే దొంగబిల్లులు పెట్టుకున్నారని రైతుసంఘాలు, ప్రజా ప్రతినిధులు, సాగునీటి సంఘాల చైర్మెన్‌లు గత ప్రభుత్వానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదు చేశారన్నారు. ఆ ఫిర్యాదులన్నీ బుట్టదాఖలయ్యాయన్నారు. తమ ప్రభుత్వం ఆ ఫిర్యాదులను శాఖాపరంగా పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఆగుత్తేదారులపై చర్యలు తీసుకుంటామని రామానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఆనంద్, ఇరిగేషన్ ఎస్.ఇ కృష్ణమోహన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లాకు చెందిన టిడిపి నాయకులు, నియోజకవర్గ పరిధిలోని ఎన్‌డిఎ కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతు నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రంప్‌పై కాల్పులు

>> సమయానికే ఆతడు పైకప్పు ఎక్కి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికితోడు సభాస్థలి గన్‌మెన్ పొజిషన్ తీసుకున్న ప్రదేశంనుంచి స్పష్టంగా కనిపిస్తోంది. ఈదాడికి పాల్పడిన నిందితుడి వయసు 20 ఏళ్లు. ఆతడిపేరు థామస్ మాథ్యూక్రూక్స్‌గా గుర్తించారు. స్థానికుడేనని అక్కడి నివాసితులు చెపుతున్నారు. దర్యాప్తు సంస్థలు నిందితుడి పేరు మాత్రం వెల్లడించలేదు. నిందితుడు ఏఆర్‌శ్రేణి సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో ట్రంప్‌పై కాల్పులుజరిపాడు. ఆయుధం కూడా భద్రతా దళాలు స్వాధీనంచేసుకున్నాయి.

మరోవైపు ఎత్తయిన పొజిషన్‌లో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది స్నిప్పర్ స్పందించి ఆతడిపై ఎదురు దాడిచేసాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇంటర్నెట్‌లో వైరల్ అయింది. మరోవైపు గాయపడి కిందకు వంగిన ట్రంప్ పైకి లేవగానే నేనెప్పటికీ లొంగిపోను అని పిడిగిలి బిగించి నినాదంచేసారు. ట్రంప్‌పై కాల్పుల సంఘటనను హత్యాయత్నంగానే దర్యాప్తుచేపట్టారు. ఎఫ్‌బిఐ అధికారికంగా కూడా ప్రకటించింది. ట్రంప్‌పై దాడి జరగవచ్చున్న అనుమానంతోనే ఆయన సీక్రెట్ సర్వీస్ భద్రతను కొన్నాళ్లక్రితమే మరింత కట్టుదిట్టంచేసారు.

**ట్రంప్‌పై దాడినిఖండించిన బైడెన్**

ట్రంప్‌పై దాడిని అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రంగా ఖండించారు. కాల్పులఘటనపై భద్రతా ఏజెన్సీల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమెరికాలో హింసకు చోటులేదని అన్నారు. ట్రంప్‌తో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వయంగా మాట్లాడినట్లు శ్వేతసౌధం ప్రకటించింది. వారాంతంలో భాగంగా డెలావెర్‌లోని నివాసానికిబయలుదేరిన బైడెన్ తన ప్రయాణం రద్దుచేసుకున్నారని వివరించింది. వైట్‌హౌస్‌కు తిరిగొచ్చినట్లు పేర్కొంది. కాల్పుల అనంతర పరిణామాలను అధ్యక్షుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం.

**ట్రంప్ సత్వరమే కోలుకోవాలి: కమలా హ్యారిస్**

ట్రంప్‌పై కాల్పుల ఘటనను అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఖండించారు. అమెరికాలో హింసకు తావులేదన్నారు. కాల్పుల్లో గాయపడిన ట్రంప్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనలో తక్షణం స్పందించిన యుఎస్ సీక్రెట్‌సర్వీస్ లోకల్ అథారిటీస్‌ను ఆమె అభినందించారు.

## కాల్పులు జరిపిన దుండగుడి కాల్చివేత

### బెతెల్ పార్క్‌కు చెందిన థామస్ మాథ్యూక్రూక్స్‌గా గుర్తింపు

**వాషింగ్టన్, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై హత్యాయత్నం యావత్‌ప్రపంచాన్ని ఉలిక్కిపడేలాచేసింది. ఆ దేశ రాజకీయ చరిత్రలో ఇదోమచ్చగా మిగిలిపోనున్నది. ఈ దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తిని ఎఫ్‌బిఐ తాజాగా గుర్తించింది. ఆతడిని 20 ఏళ్ల థామస్ మాథ్యూక్రూక్స్‌గా ధృవీకరించారు. పెన్సిల్వేనియాలోని బెతెల్‌పార్క్ చెందిన వ్యక్తిగా తెలిపింది. ప్రభుత్వ ఓటింగ్ రికార్డులప్రకారం ఆతడు రిపబ్లికన్ పార్టీ మద్దతు దారుడిగా నమోదుచేసుకన్నాడు. కానీ ఆతడు 2021 సంవత్సరంలో 15 డాలర్లను డెమొక్రాట్లకు అనుబంధంగా పనిచేసే ప్రొగ్రెసివ్ టర్న్‌ఔట్ ప్రాజెక్టుకు విరాళంగా ఇచ్చాడు. ప్రస్తుతంక్రూక్స్ ఇంటివద్ద భారీగా పోలీసులు మొహరించారు. ఆమార్గంలో ఎవరినీ రానీయడంలేదు. దుండగుడు క్రూక్స్‌కు సంబంధించిన ఫోటోలో విడియోలు ముందుగానే సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

కొన్ని మీడియా సంస్థలుసైతం అనుమానితుడిగా పేర్కొంటూ ఆతడి ఫోటోలను ముందే ప్రసారంచేసాయి. మరోవైపు కాల్పులకు ముందు ఆతడు రికార్డు చేసినట్లుగా చెపుతున్న ఒక విడియోకూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. అందులో రిపబ్లికన్ పార్టీని ట్రంప్‌ను నేను ద్వేషిస్తున్నానని ఆతడు చెపుతున్నట్లుగా ఉంది. ట్రంప్‌ప్రసంగించడానికి ఏర్పాటుచేసిన వేదికకు 130 గజాల దూరం నుంచి దాడి జరిగినట్లు తెలుస్తోంది.

ఓ తయారీ కేంద్రం పైకప్పున మాటువేసి ఈ కాల్పులకు తెగబడినట్లు స్పష్టంఅవుతోంది. వెంటనే అప్రమత్తమైన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఆతడిని మట్టుబెట్టారు. క్రూక్స్ 2022లో బెతెల్‌పార్క్ హైస్కూలు నుంచి గ్రాడ్యు యేట్ అయినట్లు స్థానిక మీడియా ప్రచురించింది. నేషనల్ మ్యాత్స్ అండ్ సైన్స్ ఇనీషియేటివ్‌నుంచి ఆతడు 500 డాలర్ల స్టార్ అవార్డుకూడా అందు కున్నట్లు తెలిపింది. స్కూలులో ఉండగా గణితంలో ఆతడు చురుగ్గా ఉండేవాడని సమాచారం. ఈఘటనపై పూర్తి విచారణ జరుపుతామని ఎఫ్‌బిఐ ప్రకటించింది. కొన్ని నెలల సమయం పట్టవచ్చని వెల్లడించింది. ఏదయినా సమాచారం ఉంటే తమతో పంచుకోవాలని ర్యాలీకి హాజరైనవారిని ఎఫ్‌బిఐ కోరింది.



మహారాష్ట్రలోని థానేలో భారీవర్షాలకు నదులు పొర్లిపొంగుతున్న దృశ్యం

### ప్రజారోగ్యం, వ్యవసాయం, సాగు, మంచినీరు

# ప్రాధాన్యత అంశాలుగా గుర్తించండి

### వివిధ శాఖల అధికారులకు సిఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**విజయవాడ, జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యం, వ్యవసాయం,సాగు,మంచినీరు ప్రాధాన్యత అంశాలుగా గుర్తించి, ఆ దిశలో ప్రజావసరాలకు అనుగుణం కార్యచరణ ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.రాష్ట్రంలో సాగు,మంచినీటి అవశ్యత, ప్రజారోగ్యం ఇతర అంశాలపై సీఎం చంద్రబాబు ఆయా శాఖల యంత్రాంగంతో ఇంట్రాక్ట్ అవుతున్నారు.ఒక పక్క వివిధ శాఖల సమీక్షలు,పర్యటనల్లో తీరిక లేని స్దితిలో ఉంటున్నా కొన్ని ప్రభుత్వశాఖ అధికారులను ఆయన ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.సాగునీటి ప్రాజెక్టులో నీటి వనరులను సక్రమంగా నిర్వహించి సాగునీటి కొరత అనేది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇరిగేషన్ శాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.డెల్టా ఆయకట్టు భూమికి సాగునీటితో పాటు,ఆ ప్రాంత ప్రజలకు మంచినీటి అవసరాలు తక్షణ అవపరంగా అందుబాటులోకి తీసుకుని వచ్చిన నీటి విడుదల ఒక నిర్దిష్ట ప్రణాళిక దిశలో సాగుతున్నది లేని ఎప్పటికప్పుడు నిఘా ఉండాలన్నారు.గోదావరి డెల్టాకు ఇప్పటకే నీరందించిన నేపథ్యంలో పట్టిసీమ, పుష్కర, తాటిపూడి, పురుషోత్తం పట్నం ద్వారా నీటిని విడుదల చేసినందున ఆ దిశలో దృష్టి పెట్టాలని సిఎం చంద్రబాబు ఇరిగేషన్ విభాగానికి ప్రత్యేకంగా ఆదేశాలు జారీచేసారు.పులిచింతల రిజర్వాయరులో నీటి లభ్యత లేనందునే పట్టిసీమ ద్వారా వచ్చే నీటి ద్వారానే కృష్ణా డెల్టాకు సాగునీరు ఇస్తున్నామనే విషయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నీటిలభ్యతను సద్వినియోగం చేసుకోనే దిశలో రైతులకు మార్గదర్శకాలు జారీ చేసారు. తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే సరాసరి 50 శాతం అదనపు వర్షపాతం నమోదు అయ్యిందని వివరించారు.

ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 4,14,490 లక్షల ఎకరాలు సాగు జరగాల్సి ఉండగా 3,04,604 ఎకరాల సాగు జరిగిందని తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. గత 5 ఏళ్లలో ప్రభుత్వ విధానాల కారణంగా సాగు భారంగా మారిపోయిందని సిఎం అన్నారు. దేశంలో ఎక్కువ అప్పులు ఉండే రైతులు ఎవరంటే మన రైతన్నలే అనే పరిస్థితి వచ్చిందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేశారని కనీసం గేట్లకు గ్రీజు కూడా రాయలేదని అన్నారు.

ఈ మొత్తం పరిస్థితి మారాలని ప్రాజెక్టుల నిర్వహణ నీటినిర్వహణలో మళ్లీ ఉత్తమ విధానాలు అమలు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. అధికంగా పురుగు మందులు కొట్టే విధానాలను స్వస్తి పలకాలని ఏ తెగులకు ఏ మందు కొట్టాలి అనే విషయంలో అధికారులు రైతులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పంట కాలువల్లో 5 ఏళ్ల కాలంలో పూడిక కూడా తీయని దుస్థితి నెలకొందని అన్ని పంట కాలువల్లో గుర్రపుడెక్క తొలగించాలని ఆదేశించారు. కృష్ణా నదీ నీటిని రాయలసీమకు ఎక్కువ ఉపయోగించి వృధాగా పోయే గోదావరి వరద నీటిని సద్వినియోగం చేసుకుని కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వాలని సిఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:14/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NA 770254
2nd Prize Rs.1000000/- 963218
3rd Prize Rs.7000/- 36513
4th Prize Rs.3500/-
22038 56585 62183 70380 73367
77025 81432 94556 95160 96761
5th Prize Rs.200/-
0291 1667 3486 4384 4651
4799 5080 5178 5383 9541
6th Prize Rs.100/-
0149 1142 1852 2450 3190
4065 5776 5842 7887 8077
7th Prize Rs.50/-
043 176 200 312 425
596 636 777 831 980
8st Prize Rs.100000/- 770254
9st Prize Rs. 50000/- 70254
10st Prize Rs. 30000/- 0254
11st Prize Rs. 1000/- 254
12st Prize Rs. 100/- 54
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SL 402005
2nd Prize Rs.1000000/- 517336
3rd Prize Rs.7000/- 53414
4th Prize Rs.3500/-
38783 43656 45576 59927 62790
65380 71965 73232 95492 96761
5th Prize Rs.200/-
1066 1118 3186 4275 5944
6011 6061 9055 9243 9493
6th Prize Rs.100/-
0081 1313 4171 5513 6792
7128 7461 8602 8996 9461
7th Prize Rs.50/-
049 121 285 312 474
534 677 701 885 953
8st Prize Rs.100000/- 402005
9st Prize Rs. 50000/- 02005
10st Prize Rs. 30000/- 2005
11st Prize Rs. 1000/- 005
12st Prize Rs. 100/- 05
13st Prize Rs. 10/- 5

DrawDate on:14/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- LE 317832
2nd Prize Rs.1000000/- 751187
3rd Prize Rs.7000/- 46112
4th Prize Rs.3500/-
02600 06974 16780 17816 26658
33391 54243 63036 67429 86024
5th Prize Rs.200/-
1105 1998 2463 2552 2734
4604 4817 7404 7726 8473
6th Prize Rs.100/-
1909 3654 5763 5767 6336
6350 6452 8063 9212 9967
7th Prize Rs.50/-
047 160 242 351 477
563 655 733 850 936
8st Prize Rs.100000/- 317832
9st Prize Rs. 50000/- 17832
10st Prize Rs. 30000/- 7832
11st Prize Rs. 1000/- 832
12st Prize Rs. 100/- 32
13st Prize Rs. 10/- 2

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- TE 449655
2nd Prize Rs.1000000/- 864854
3rd Prize Rs.7000/- 77677
4th Prize Rs.3500/-
11323 15760 23293 36802 39406
48965 50557 62745 70496 73878
5th Prize Rs.200/-
0740 1290 2325 4349 5002
5080 7125 7203 8232 9608
6th Prize Rs.100/-
0291 2590 4126 4752 5905
7026 7380 8063 8910 9868
7th Prize Rs.50/-
013 147 298 333 464
526 665 728 898 945
8st Prize Rs.100000/- 449655
9st Prize Rs. 50000/- 49655
10st Prize Rs. 30000/- 9655
11st Prize Rs. 1000/- 655
12st Prize Rs. 100/- 55
13st Prize Rs. 10/- 5

DrawDate on:14/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- AL 396300
2nd Prize Rs.1000000/- 627198
3rd Prize Rs.7000/- 58591
4th Prize Rs.3500/-
19267 27881 28451 30016 31979
35636 41087 52378 82755 98895
5th Prize Rs.200/-
0391 2405 2505 2732 3650
5647 7117 7477 7869 8055
6th Prize Rs.100/-
0461 0479 1132 2323 3674
5768 6893 7209 7809 8130
7th Prize Rs.50/-
035 185 215 356 498
538 675 738 842 925
8st Prize Rs.100000/- 396300
9st Prize Rs. 50000/- 96300
10st Prize Rs. 30000/- 6300
11st Prize Rs. 1000/- 300
12st Prize Rs. 100/- 00
13st Prize Rs. 10/- 0

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- GG 770973
2nd Prize Rs.1000000/- 435306
3rd Prize Rs.7000/- 69170
4th Prize Rs.3500/-
10120 13164 19921 22817 32677
38412 58939 65610 90399 90806
5th Prize Rs.200/-
0679 1991 2322 4803 5449
5653 6018 6598 7258 7650
6th Prize Rs.100/-
0698 0742 1204 1776 3144
5963 6740 7475 8395 9895
7th Prize Rs.50/-
070 187 231 370 471
527 659 719 893 938
8st Prize Rs.100000/- 770973
9st Prize Rs. 50000/- 70973
10st Prize Rs. 30000/- 0973
11st Prize Rs. 1000/- 973
12st Prize Rs. 100/- 73
13st Prize Rs. 10/- 3

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:14/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 316382
2nd Prize Rs.7000/- 74761
3rd Prize Rs.3500/-
05649 23015 29363 36154 57287
86386 89048 92386 92621 96450
4th Prize Rs.200/-
0701 0830 1072 1365 1439
2936 5177 5619 5943 7028
5th Prize Rs.100/-
0899 2075 2130 3892 4767
4837 5392 7449 8448 8888
6th Prize Rs.50/-
035 167 259 311 447
548 660 733 836 979

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 984828
2nd Prize Rs.7000/- 50023
3rd Prize Rs.3500/-
15097 32242 39052 51269 52190
53001 71939 84752 95872 99261
4th Prize Rs.200/-
0683 1135 2249 3364 3808
3911 5214 6594 7904 8757
5th Prize Rs.100/-
1588 4616 4640 6037 6445
6543 7876 9284 9377 9793
6th Prize Rs.50/-
085 118 237 307 498
593 619 706 821 910

DrawDate on:14/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 544481
2nd Prize Rs.7000/- 57435
3rd Prize Rs.3500/-
03087 03693 11193 25658 29033
45166 45453 70920 84349 84368
4th Prize Rs.200/-
1913 1949 3727 4192 4902
5303 5461 6741 8382 9932
5th Prize Rs.100/-
0256 0732 1888 3951 4119
4276 5074 5729 9224 9801
6th Prize Rs.50/-
075 116 277 357 480
573 618 704 865 990

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 168519
2nd Prize Rs.7000/- 42949
3rd Prize Rs.3500/-
04123 19084 27152 37260 40784
69611 74472 78393 83169 88610
4th Prize Rs.200/-
0591 0672 2095 2588 2806
3777 4271 4318 6966 7164
5th Prize Rs.100/-
0655 1782 2148 2557 3574
3978 5153 5220 6761 9604
6th Prize Rs.50/-
047 131 294 328 422
511 691 779 847 979

DrawDate on:14/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 454260
2nd Prize Rs.7000/- 65991
3rd Prize Rs.3500/-
19523 21313 21800 32918 43353
54960 76470 87213 87833 98590
4th Prize Rs.200/-
1255 1913 5226 5354 6057
6197 7687 7819 8145 9942
5th Prize Rs.100/-
0215 1177 1680 1848 3832
4349 4926 5076 5887 9712
6th Prize Rs.50/-
064 188 244 315 405
538 645 777 869 970

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 386975
2nd Prize Rs.7000/- 42923
3rd Prize Rs.3500/-
18403 29622 31884 42297 53644
64707 75159 86396 97312 97749
4th Prize Rs.200/-
0192 0404 2637 3308 3403
3925 3955 6923 7867 8515
5th Prize Rs.100/-
1242 3311 3559 3645 4021
4861 5144 6291 7425 9186
6th Prize Rs.50/-
044 182 205 395 412
543 699 758 809 950

# వంద రోజుల ప్రణాళిక



ఆదివారం మీడియాతో డిజిపి ద్వారకా తిరుమలరావు

>>వుండాలని కాణిపాకం స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్ర డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఆదివారం ఆయన కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను డిజిపిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి రాష్ట్రంలో నేరపరిశోధన, శాంతి భద్రతలు, ఆలయాలకు భద్రత, ప్రజలకు భద్రత కల్పించే విషయంలో చర్యలు తీసుకునేందుకు ఎస్పీలతో సమీక్షించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నూతన ఎస్పీలను నియమించడం జరిగిందని తెలిపారు.వారికందరికి దిశా నిర్దేశం చేసి సరైన పద్ధతిలో చట్టాలను గౌరవిస్తూ ఇంతకు ముందు ఎప్పుడైనా చిన్నచిన్న పొరబాట్లు జరిగినా ఇకపై అలాంటివి జరుగకుండా చూడాలని, అలాగే ఇంతకు ముందు ఎక్కడైనా చర్యలు తీసుకోని కేసుల్లో చర్యలు తీసుకోవాలని, ప్రజలకు జవాబుదారితనంగా వుండాలని, సమాజానికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు ఇవ్వాలని దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి ఇంతకు ముందు కూడా టాస్క్‌ఫోర్స్ పెట్టామని అయితే గత కొంత కాలంగా ఈఫోర్స్ స్థబ్దుగా వుందని దీన్ని మరింత బలోపేతం చేసి ఎర్రచందనం అక్రమరావాణాను అరికడతామని డిజిపి తెలిపారు.


అలాగే రాష్ట్రంలో గంజాయి పూర్తి స్థాయిలో నిర్మూలనకు వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేసి వంద రోజుల్లో ఈ సమస్యను ఒక కొలిక్కి తీసుకురానున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరలో యాంటి నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అలాగే గంజాయి నిర్మూలనపై నిరంతరం చర్యలు వుంటాయని చెప్పారు. ఇదిలా వుండగా రాష్ట్రంలో ఏపార్టీ వారైనా ఎవరైనా సరే దాడులు చేయడం, తప్పులు చేయడం ఒప్పుకోమని డిజిపి ద్వారకా తిరుమలరావు హెచ్చరించారు. ఒకరిపై ఒకరు దాడులు చేయడం కరెక్ట్ కాదు, ఇంతకు ముందు చేసింది కరెక్ట్ కాదు ఇప్పుడు చేసేది కరెక్ట్ కాదు దానికి సంబంధించి అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో దిశ చట్టం అమలు కావడం లేదని అన్నారు. ఇంతకు ముందు దిశ చట్టంకు సంబంధించి అసెంబ్లీలో పాస్ అయి కేంద్రానికి అనుమతి కోసం వెళ్లిందని అక్కడ నుండి అనుమతి ఇంత వరకు రాలేదని దిశ చట్టమే లేనపుడు దిశ పోలీసు స్టేషన్‌లకు నామకరణం మారుతుందని చెప్పారు. ఈవిలేకరుల సమావేశంలో రేంజ్ డిఐజి డాక్టర్ షియోషి బాజ్పేయి, చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు, అడిషన్ ఎస్పీ అరీపుల్లా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇక జనసేన మరింత పటిష్టం

### 18 నుంచి 10 రోజులు భారీగా సభ్యత్వ నమోదు: డి.సిఎం పవన్

**విజయవాడ. జులై14, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత శక్తివంతమైన దిశలో జనసేనపార్టీని పటిష్టం చేసుకోవాలని ఆ పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.పార్టీ ఎన్డీఏ కూటమిలో భాగంగా అధికారంలోకి వస్తేనే సరిపోదని,ప్రజల్లో మరింతగా బలపడాలన్నారు.దీని వలన మనం ప్రజలకు అత్యంత దగ్గరగా వెళ్లి సేవలు అందించకలుగుతామన్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ పరంగా కొన్ని కీలకనిర్ణయాలు తీసుకుంది. జనసేన ఇప్పుడు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సిద్ధం అవుతోంది. ఈ నెల 18 నుంచి జనసేన క్రియాశీలక సభ్యత్వ మహాయజ్ఞం ఉంటుందని 10 రోజులపాటు ఈ నాల్గో విడత సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఆ పార్టీ ప్రకటించింది. ఆ దిశలో పవన్ కల్యాణ్ జిల్లాలవారిగా పార్టీక్యాడర్‌తో వర్చువల్‌గా మాట్లాడుతున్నారు.ఈనేపథ్యంలోఒక్కో నియోజకవర్గంలో 50 మంది వాలంటీర్లతో నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.ఈ



నేపథ్యంలో సమష్టిగా పవన్ కల్యాణ్ ఆశయ సాధనకోసం పనిచేద్దాం అంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నాయకులతో జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్‌లో స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్‌రేటుతో జాతీయ స్థాయిలో చర్చించు కునే విధంగా పార్టీ విజయం సాధించడానికి అంతాసమిష్టిగా కష్టపడ్డాం అన్నారు. ఈ నెల 18 నుంచి ప్రారంభంకానున్న సభ్యత్వ నమోదులో 9 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలనేది లక్ష్యం అన్నారు.

# చంద్రబాబు భేటీ

>> పేర్కొన్నారు. ఈ భేటీలో కేంద్ర విమానయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన నాయుడు, మహారాష్ట్ర పీడబ్ల్యూడీ మంత్రి భుసే షిండే తనయుడు ఎంపీ శ్రీకాంత్‌షిండే ఉన్నారు.ఇరు రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి,డిజిటల్‌రంగంలో అవకాశాల విస్తరణ తదితరంశాలపైన చర్చించినట్లు కీలకసమాచారం టిడిపి,శివసేన(షిండేవర్గం) పార్టీలు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నాయి. ఉభయరాష్ట్రాల సిఎంల నడుమ ఇరిగేషన్‌అంశాల పైనా చర్చజరిగినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 15-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
నవమి రా. 7.19,
స్వాతి రా. 12.29
వర్జ్యం ఉ.4.15-6.01
దు.మ.12.48-1.40
2) మ.3.25-4.17
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం:** విద్యార్థులకు అనుకూల ఫలితాలు పొందుతారు. సంఘ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం:** కొత్త విషయాలు గ్రహిస్తారు. సంఘంలో పరపతి పెరుగుతుంది.

**సింహం:** నూతన వ్యక్తులు పరిచయమై సాయం అందిస్తారు. దీర్ఘ సమస్యల నుండి బయటపడతారు.

**కన్య :** దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో విజయం సాధిస్తారు. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:**పనుల్లో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత అనుకూలంగా వుండును.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

15-7Pg3exHMNWJQE.qxd:15-7Pg3exHMNWJQE.qxd 1/1/02 6:29 AM Page 1



# పోలవరం నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేయాలి

### సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

### ఈ ప్రాజెక్టు పరిస్థితి మేడిగడ్డలా మారుతుందేమో,విజయవాడలో పోలవరం శ్వేతపత్రంపై సెమినార్‌లో పలువురు కీలక వ్యాఖ్యలు



**విజయవాడ,జూలై 14,ప్రభాతవార్తప్రతినిధి:** దీర్ఘకాలిక ప్రణాళిక లేకుండా ముందుకు వెళ్తే పోలవరం ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తి కాదని సీపీఎం పోలిటీబ్యూరో సభ్యులు బివి రాఘవులు స్పష్టం చేసారు.పోలవరంపై నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేయాలన్నారు. తెలంగాణాలో మెడిగడ్డలో జరిగిన పరిస్థితి పోలవరానికి రాకూడదన్నారు.పోలవరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రం పూర్తి తప్పుల తడకగా ఉందని వ్యాఖ్యానించారు.గతంలో తాము దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో మేము నేరుగా 50 ఏళ్ళకు సైతం ప్రాజెక్టు పూర్తి చేయలేరని చెప్పామన్నారు. రాజకీయాల్లో ఎవ్వరున్నా పోలవరం ప్రాజెక్టు విషయంలో దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమన్నారు.విజయవాడలోని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో పోలవరంపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంపై సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశంలో బివి రాఘవులు మాట్లాడుతూ ప్రాజెక్టులో మనుష్యులకు మొదటి ప్రాధాన్యత,నీటికి రెండో ప్రాధాన్యత, ప్రాజెక్ట్‌కు మూడో ప్రాధాన్యత ఉండాలన్నారు.గిరిజనులను మనుషులుగా చూడటం లేదన్నారు.పట్టి సీమ కాల్వలకు పోయిన భూములకు ఎకరానికి రూ.38లక్షలు ఇచ్చిన వాళ్ళు గిరిజనులకు ముష్టివేస్తున్నారని ఆరోపించారు.రాజధానికి భూమి ఇచ్చిన వారికి ప్లాట్ డెవలప్ చేసి ఇచ్చారు.గిరిజనులకు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.2026 నాటివకి 1వ దశలో 12వేల కుటుంబాలకు, 25వేల కుటుంబాలకు పాత పద్దతిలో కాకుండా మిగిలిన చోట్ల ఇచ్చే విధంగా నష్టపరిహారం ఇవ్వాలన్నారు.నష్టపరిహారంపై అనుభవజ్ఞులైన వారితో కమిటీ వేసి విధి, విధానాలను రూపొందించించి ఇవ్వాలన్నారు .గిరిజన వినాశక ప్రాజెక్టుగా ఉండాలో.మానవ ప్రయోజన ప్రాజెక్టుగా ఉండాలో చంద్రబాబు నిర్ణయించుకోవాలన్నారు. పోలవరం భూమి కాదు,చరిత్ర ,ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలో ఆదివాసీలు లేరు,వారి చరిత్రకు విలువ ఇవ్వలేదని ప్రఖ్యాత పాత్రికేయురాలు, పరిశోధకురాలు ఆర్,ఉమామహేశ్వరి ఆరోపించారు. ఆమె"ఆదివాసుల జల సమాధి పోలవరం" పరిశోధత్మాక సిద్దాంత రచన చేసి సంచలనం సృష్టించారు.సెమినార్‌లో ఆమె మాట్లాడుతూ జర్నలిస్టుగా పోలవరం నిర్వాశితుల బాధలను తాను దగ్గరుండి చూసి,డాక్యుమెంట్ చేసానన్నారు.పోలవరం బాధితులకు కుడా ఒక ఇతిహాసం,గుర్తింపు ఉందన్నారు.పాలకులు మాత్రం ఇవేవి పట్టించుకోలేదన్నారు.గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను హైదరాబాద్‌లో జర్నలిస్టుగా ఉన్నానన్నారు. మేకలను బ్యాన్ చేసిన సీఎం చంద్రబాబు అని గుర్తు చేసారు. భూమిపై గడ్డినంతా హారించివేయడానికి మేకలే కారణమంటూ వాటిని నిషేదించిన సీఎం, పీఎంలు మనకు ఉండటం శోచనీయమన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తప్పులతడక శ్వేత పత్రంతో సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్వాశితులకు అన్యాయం చేయాలనుకుంటున్నారన్నారు.

# వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను కాపాడతాం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.జులై 14,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, అబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మైనార్టీ లందరూ ఐకమత్యంగా మెలగాలన్నారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, అబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం మచిలీపట్టణం రాజపేటలో ఉన్న బిస్మిల్లా ఖాన్ షాదీఖానాలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొహారం పండుగ సందర్భంగా 123 మంది ఆస్థానాలు ముజావర్లకు ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున బ్యాంకు చెక్కులను మంత్రి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మొహారం పండుగ దేవునికి నివాళులర్పించే కార్యక్రమమని, 40 రోజులు పైగా దు:ఖ దినాలుగా దీక్ష పూని కర్బలా మైదానంలో జరిగిన త్యాగాలకు ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా షియా సోదరులు ఈ కార్యక్రమం జరుపుకుంటున్నారన్నారు. హైదరాబాద్ తర్వాత మచిలీపట్నంలోనే ఈ కార్యక్రమం ఎంతో బాగా చేస్తారని ముస్లింలందరూ ఐకమత్యంగా మెలగాలని, వారికి ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మైనార్టీలకు అత్యంత పక్షపాతి ఏపీ చంద్రబాబు అన్నారు.ఎన్నికల్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎటువంటి హామీలనైతే ఇచ్చామో వాటిని కార్యచరణలో పెడతామన్నారు.కేంద్ర ప్రభుత్వం మైనార్టీల ప్రయోజనాలకు ఎన్నో చర్యలు చేపడుతుందని ఎంపీ వల్లభనేని శౌరి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షమీ ఉన్నిసా, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం సోదరులు రషీద్ హుస్సేన్, ఇలియాస్ భాష,షేక్ అమీర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



షియా ముస్లిం సోదరులకు ఆర్థిక చేయూతను అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర,ఎంపీ వల్లభనేని బాలశౌరి

# విజయనగరం జిల్లాలో పసికందుపై అత్యాచారం

### పోక్సో కేసు కింద నిందితుడు అరెస్టు

**రామభద్రపురం (విజయనగరం జిల్లా), జులై 14 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో దారుణం జరిగింది. మండలంలోని జీలికవలస గ్రామంలో అమానుషమైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముక్కుపచ్చలారని ఆరు నెలల పసికందుపై అత్యాచారం చేసిన సంఘటన వెలుగు చూసింది. జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. కొండకెంగువ పంచాయతీ జీలికవలస గ్రామానికి చెందిన ఆరు నెలల పసికందుపై వరుసకు చిన తాత అయిన వ్యక్తి అత్యాచారం చేశాడని డీఎస్పీ శ్రీనివాసరావు చెబుతూ సంఘటనకు సంబంధించిన అంశాలను వివరించారు. జన్నివలస పంచాయతీ నేరళ్ళ వలస గ్రామానికి చెందిన బోయిన ఎరకన్న దొర (40) చుట్టరికానికి జీలికవలస గ్రామానికి వచ్చాడు. శనివారం పసికందుకు తల్లి స్నానం చేయించి ఉయ్యాలలో వేసింది. అనంతరం పసికందు తల్లి నిత్యావసరాలు కొనేందుకు వెళ్ళింది. ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న ఎరకన్న ఉయ్యాలలో ఉన్న పసికందును బయటకు తీసి అత్యాచారానికి ఒడిగట్టాడు.

పసికందు తల్లి వెంటనే గ్రామస్తుల సహకారంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విషయాన్ని తెలియచేసింది. పోలీసులు తొలుత పసికందును ప్రాథమిక చికిత్స కోసం బాడంగి పీహెచ్‌సీకి అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయనగరంలోని ఘోషాసుపత్రికి తరలించారు. దుర్ఘటనకు పాల్పడిన ఎరకన్నపై పోక్సో కేసు నమోదు చేశామని డీఎస్పీ శ్రీనివాసరావు వివరించారు. అంతేకాకుండా ఆదివారం ఉదయం ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు నేరెళ్ళవలస వెళ్ళి ఎరకన్నను అదుపులోకి తీసుకున్నారని, అతడిని సోమవారం కోర్టులో ప్రవేశపెడతామని డీఎస్పీ చెప్పారు. బొబ్బిలి గ్రామీణ సీఐ బి.తిరుమలరావు, ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, ఏఎస్ఐ అప్పారావు, ఇతర పోలీసు సిబ్బంది నాగార్జున, లీల కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు

**ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

రామభద్రపురం మండలంలో జరిగిన అమానుష సంఘటనపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆమె ఆదివారం మధ్యాహ్నం విజయనగరం వచ్చి ఘోషాసుపత్రిలో పసికందు కుటుంబాన్ని పరామర్శించారు. పసికందుకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫాస్ట్ ట్రాక్‌కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని ఆమె స్పష్టం చేశారు.

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి: హోమ్ మంత్రి వంగలపూడి అనిత**

విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో జరిగిన సంఘటనపై హోమ్ మంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలను ఆమె సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇదే సంఘటనకు సంబంధించి విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజుతో పాటు అధికారులతో కూడా అనిత మాట్లాడారు. నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసు అధికారులను ఆదేశించారు.

## సత్యసాయి పేరుతోనే జిల్లా కేంద్రంగా హిందూపురం

### త్వరలో సిఎంతో మాట్లాడతా: ఎమ్మెల్యే బాలయ్య



విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేస్తున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం, జూలై 14 ప్రభాతవార్త :** హిందూపురంను జిల్లా కేంద్రంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడుతానని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో ఒక రోజు పర్యటన నిమిత్తం ఆదివారం బాలయ్య ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు బాల య్య స్పందిస్తూ అందరి అభిప్రాయం హిం దూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని వుంద న్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీసత్యసాయి పేరుతోనే జిల్లా కేంద్రంగా హిందూపురాన్ని చేస్తా మన్నారు. ఈ అంశంపై బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతున్న సమయంలో పక్కనే వున్న ఎంపి పార్థసారధి అడ్డు తగిలారు. పార్థ మాట్లాడుతూ ఈ విషయంపై జిల్లాలోని అందరూ ఎమ్మెల్యేలతో, ముఖ్యమంత్రితో కూర్చుని మాట్లా డాల్సి వుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి కేవలం వంద రోజులు కూడా కాలేదని రాష్ట్రంలో ఎన్నో ముఖ్యమైన సమస్యల పరిష్కా రం చేయాల్సి వుందన్నారు. అంతకు ముందు టిడ్కో ఇళ్ల కోసం ప్రత్యేకంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే బాల య్య భూమిపూజ చేశారు. దాదాపు 3.50 కోట్ల తో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు విద్యుత్‌శాఖ ఎస్ఇ సురేంద్ర, స్థానిక ఇఇ భూపతి తెలిపారు.



## గంగానమ్మ తల్లి ఆలయంలో మంత్రి లోకేష్ దంపతుల పూజలు

**మంగళగిరి,జూలై 14,ప్రభాతవార్త :** తాడేపల్లిలోని గంగానమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు.లోకేష్,బ్రాహ్మణీలకు ఆలయ కమిటీ పెద్దలు ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి లోకేష్ దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుతూ ప్రతిఏటా ఆషాడమాసంలో గంగానమ్మతల్లి ఉత్సవాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. తాడేపల్లికి చెందిన సీనియర్ నేత దొంతిరెడ్డి సాంబిరెడ్డి నేతృత్వంలో ఇటీవల ఆలయాన్ని పున:నిర్మాణాన్ని చేపట్టారు.ఆలయ పునరి న్ర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన సీనియర్ నేత దొంతిరెడ్డి సాంబిరెడ్డి కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయాభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, టిడిపి తాడేపల్లి టౌన్ అధ్యక్షుడు వల్ల భనేని వెంకట్రావు, టిడిపి, జనసేన, బిజేపి నియోజకవర్గ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# పశువుల షెడ్ల నిర్మాణానికి 90%, గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్లకు 70% రాయితీ

### పెంపకందారులకు రూ. 2.07 లక్షల వరకు లబ్ధి

**విజయవాడ.జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** పశువుల షెడ్ల నిర్మాణానికి 90% రాయితీ ఇవ్వాలనీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గొర్రెలు, మేకలు, కోళ్లకు షెడ్లు నిర్మించుకుంటే 70% రాయితీ ఇస్తుంది. యూనిట్‌కు గరిష్ఠంగా రూ.60,900 నుంచి రూ.2,07,000 వరకు పెంపకందారులకు లబ్ధి చేకూరనుంది. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద దీన్ని అమలు చేయనుంది.

2014- 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గోకులం పేరుతో అమలైన పథకం అమలైంది. గత ప్రభుత్వంఅధికారంలోకి వచ్చాక దీన్ని నిలిపివేసారు. అప్పటికే షెడ్లు నిర్మించుకున్న రైతులకు రాయితీ సొమ్ము చెల్లించకపోవడం తీవ్ర వివాదస్పదంగా మారింది.అధికారంలోకి వచ్చాక గోకులం అమలు చేస్తామని ప్రజాగళం మ్యానిఫెస్టోలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే షెడ్ల నిర్మాణానికి రాయితీ ఇస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి కన్నబాబు ఉత్తర్వులు, మార్గదర్శకాలు విడుదల చేశారు. ఇందు సంబంధించిన వివరాలను వ్యవసాయశాఖ మంత్రి కార్యాలయం ఇప్పుడు విడుదల చేసింది. రాయితీపై పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు షెడ్లు నిర్మించు కునేందుకు అర్హులకు ప్రోత్సాహం కల్పిస్తామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ పేదల జీవనోపాధిని మెరుగు పరిచేందుకు ఈ పథకం దోహదపుడతుం దన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అమలు చేస్తామని వివరించారు.

# తిరుమల సమాచారం



## సామాన్యభక్తులకు సత్వర దర్శనం చేయించండి

### వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### తిరుమలలో ఏపి సిఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్

**తిరుమల,జులై14ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు స్వతరం సంతృప్తికర దర్శనం చేయించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్‌ప్రసాద్ టిటిడి అధికారులకు సూచించారు. సామాన్యభక్తులు సంతోషంగా స్వామి వారిని చూశామనే అభిప్రాయం వ్యక్తం చేయాలన్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో నీరబ్‌కుమార్‌ప్రసాద్‌తొలిసారిగా తిరుమలకు వచ్చారు.

ఆదివారం వేకువజామున కుటుం బంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ పి.హారేంధ్రనాధ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జెఇఒ గౌతమి స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం వేదపం డితుల వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పోలీసు ప్రతిష్టను ఇనుమడింపజేస్తా

### సవాళ్లు ఎదుర్కొనేలా నైపుణ్యం మెరుగు

### శ్రీవారి దర్శనంలో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసేలా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తామని, సవాళ్ళను ఎదుర్కొనేలా సమర్ధవంతంగా విధులు నిర్వహించే అవకాశం కల్పిస్తామని రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకాతిరుమలరావు పేర్కొన్నారు. పోలీసులు నైపుణ్యం పెంపొందించుకుని పనితీరును మెరుగుపరచుకునేలా చూస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలో పోలీసుల నియామకాలు చేపడతామని, క్షేత్రస్థాయిలో బేసిక్‌పోలీసింగ్ అమలుచేస్తామన్నారు. బాలికలు, మహిళలపట్ల అఘాయిత్యాలను కట్టడి చేస్తామని ,నేరస్తులపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త చట్టాలపై పోలీసులుఅవగాహన కల్పించుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించుకుంటూ, ప్రజలకు అన్ని విధాలా మంచిచేసేందుకు పోలీసులుపనిచేస్తారన్నారు. రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా ఆదివారం వేకువజామున రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులు తిరుమల ఆలయంవద్దకు చేరుకున్నారు. ఆలయం వద్ద బదిలీ అయిన టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తిరుమల డిఎస్పీ శ్రీనివాసాచారి, టిటిడి విఎస్ఒ నంద కిశోర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వేకువజామున సుప్రభాతసేవలో స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రం బహుకరించారు.



## టిటిడిలో నాణ్యతాప్రమాణాలు దిగజారాయి

### ఐదేళ్ల అరాచకపాలన అంతమైంది

### ప్రజాపాలన చంద్రబాబుతో మొదలు: అమరావతి జెఎసి

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో నాణ్యతా ప్రమాణాలు దిగజారాయని, నాణ్యత మెరుగుపరచుకోవాలని అమరావతి జెఎసి కన్వీనర్ పువ్వాడసుధాకర్‌రావు, అరుణ, శివకుమారి, సురేష్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో గత ఐదేళ్ళ అరాచకపాలన అంతమైందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రజాపాలన మొదలైందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధిని కాంక్షించి సంక్షేమం చేపట్టే దిశగా పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు ఉండటం రాష్ట్రప్రజలు ఆకాంక్షల మేరకు పాలన సాగుతుందన్నారు. న్యాయస్థానం నుండి దేవస్థానం ర్యాలీ చేపట్టినా దానికి గత ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం రావడంతో అమరావతి కాపాడుకు న్నామన్నారు. అమరావతి జెఎసి సభ్యులు కలసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రసాదాల నాణ్యత మెరుగుపరచాలి: కడప ఎమ్మెల్యే మాధవి

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ దేవాలయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గత ప్రభుత్వ విధానాలనే అధికారులు కొనసాగిస్తున్నారని, స్వామివారికి నివేదించే నైవేద్యప్రసాదాల నాణ్యత తీసికట్టుగా ఉందని కడప ఎమ్మెల్యే మాధవి అసహనం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ళలో చేసిన తప్పులను చేయొద్దని అన్నారు. టిటిడిలో అధికారులు పనితీరులో మార్పుతెచ్చుకోవాలని, సామాన్య భక్తులకు సంతృప్తి దర్శనం చేయించాలని ఆమె సూచించారు. దేవునికి సమర్పించే నైవేద్యాల ప్రసాదాలనాణ్యతను మెరుగుపరచాలని ఆమె కోరారు. భక్తులకు అందిస్తున్న ప్రసాదాలు స్వయంగా తాను చూడటంతో బాధ కలిగించిందన్నారు. భక్తులకు సేవలందించడంపై టిటిడి అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళతానని ఆమె అన్నారు. కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆమె విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.తీర్థప్రసాదాలు అందజేశారు.



15-7Pg6exHMNWJQE.qxd:15-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1





## తిరుమలలో భారీ వర్షాలకు కూలిన చెట్టు

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శనివారంరాత్రి కురిసిన భారీ వర్షానికి రింగురోడ్డులోని బాటగంగమ్మ ఆలయం వద్ద భారీ చెట్టు నేలకొరిగింది. రోడ్డుకడ్డంగా పడటంతో ఆదివారం ఉదయం వరకు అలాగే వదిలేశారు. చెట్టును తొలగించకపోవడంతో మధ్యాహ్నాం వరకు వాహనాల పార్కింగ్‌కు భక్తులు ఇబ్బందులు పడ్డారు. పార్కింగ్‌లో ఉన్న వాహనాలను బయటకు తీసుకురావడానికి భక్తులు గంటల తరబడి నిరీక్షించారు. మధ్యాహ్నాం తరువాత చెట్టును టిటిడి అటవీశాఖ తొలగించడంతో భక్తుల వాహనాలు తీశారు.




టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలయ్య

## వైఎస్సార్సీ పాలన స్కామ్‌ల మయం

### జగన్‌పై ఎమ్మెల్యే బాలయ్య తీవ్ర విమర్శలు

**హిందూపురం, జూలై 14 ప్రభాతవార్త :** కొత్తగా రాష్ట్రం ఏర్పడి అభివృద్ధిబాటలో చంద్రబాబు పాలిస్తున్న సమయంలో పొరపాటుగా ఐదేళ్ల క్రితం వైసిపి పాలన ఏర్పడి స్కాంల మయంగా చేసిందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం టిడ్కో ఇళ్ల నిర్మాణాల పరిశీలన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో ఇసుక, మద్యం, మైన్స్ వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను జగన్ మోసం చేశారన్నారు. ఇప్పుడు చంద్రబాబు పాలనలో కొత్తగా డిఎస్‌సికి నోటిఫికేషన్ ఇచ్చి 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ జరగనుందన్నారు. 2014-19 టిడిపి పాలనలో హిందూపురంలో 2786 టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభిస్తే నేటికి అవి పూర్తికాలేదన్నారు. 6 నెలల్లో బిల్డింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు వినియోగంలోకినవచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు చిలమత్తూరు మండలం సోమగట్టలో మినరల్‌వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద కైవారం తాతయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నుండి నిత్యాన్నదానం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే హాజరై లాంఛనంగా ప్రారంభించారు. 20 ఏళ్లుగా హిందూపురంలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినా నెరవేరలేదని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో ఇంటి పట్టాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని బాలయ్య హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రామాంజి, ప్రశాంత్, అంజిబాబు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రైవేటు బస్టాండ్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం మున్సిపల్ సాధారణ నిధులు 44.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, కౌన్సిల్ విపక్షనేత డిఇ రమేష్, నాయకులు నెడ్డప్ప, భాస్కర్, బేవనహళ్లి ఆనంద్, చంద్రమోహన్‌యాదవ్, మంగేష్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్‌కుమార్, అమర్నాథ్, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా మున్సిపల్ మార్కెట్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జనసేన జిల్లా అధికారప్రతినిధి నిమ్మకాయల రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి





దక్షిణ భారత దేశ వేదమహాసభలో ప్రసంగిస్తున్న బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి


## వేద పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి సాధిస్తా

### ఎంఎల్‌ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పేరుకు తగ్గట్లు ధార్మిక,ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా తీర్చిదిద్దుతామని ఇక్కడ వేదపాఠశాలను నిర్వహించుటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చించి దేవాదాయశాఖ ద్వారా మంజూరు చేయిస్తామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.ఇక్కడి కైలాసగిరి పర్వత పంక్తుల్లోని దేవస్థానం నిర్వహిస్తున్న గంగాసదన్‌లో నాలుగు రోజుల పాటు జనార్ధన సరస్వతీ సంస్కృత ట్రస్టు సారథ్యంలో నిర్వహించిన దక్షిణ బారత దేశ వేదమహాసభల 15వ వార్షికోత్సవం ముగింపు సమావేశానికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్య అతిధిగా వచ్చారు.ఆయనతో పాటు ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితారెడ్డి,ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మెన్ తూములూరి సాయినాథ్‌శర్మ మాట్లాడుతూ వేదం పరిరక్షణకు, ప్రచారానికి ట్రస్టు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోతుందన్నారు.15 సంవత్సరాలుగా ఒక్కొక్క పుణ్యక్షేత్రంలో మహాసభలను ఏర్పాటు చేస్తూ 'వేదం ప్రాధాన్యతను' వివరిస్తున్నామన్నారు.అంతేకాక ఒక్కొక్క జిల్లాలో కనీసం నాలుగువేదాల్లో 100 మందిని శిక్షణ ఇవ్వాలన్నది తమ లక్ష్యమన్నారు. ఇందుకు ట్రస్టు విశేష కృషి చేస్తుందన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 15వ మహాసభలుగా ఏర్పాటు చేసామన్నారు. మహాసభల్లో రెండు రోజులు 170 మంది నాలుగువేదాల్లో శిక్షణ పొందిన వారికి రాత పరీక్షలు నిర్వహించారు. వారికి ముగింపు సందర్భంగా ఆదివారం నాటి సభలో ధృవీకరణ పత్రాలను శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి బహూకరించారు. సభల్లో సుమారు 400 మందికి పైగా వేదపండితులు పాల్గొన్నారు.

# జీవనప్రమాణాల మెరుగే లక్ష్యంగా మిషన్‌లైఫ్ : సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 14, ప్రభాతవార్త :** రాష్ట్రప్రజల జీవన ప్రమాణాల పెంపొందించటమే లక్ష్యంగా మిషన్‌లైఫ్ పనిచేయటం అభినందనీయమని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో మిషన్‌లైఫ్ కార్యక్రమానికి సంబంధించిన బిఈఈ దక్షణాదిరాష్ట్రాల మీడియా సలహాదారు ఏ.చంద్రశేఖరరెడ్డి రూపొందించిన పోస్టర్‌ను ఆదివారం సియం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లా డుతూ కేంద్రప్రభుత్వ సహకారంతో బ్యూరోఆఫ్ ఎనర్జీ ఏఫిషియన్సీ(బిఈఈ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్‌లైఫ్ కార్యక్రమంతో రాష్ట్రం సుస్థిర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రధా నమంత్రి నరేంద్రమోడీ దర్శనికతతో రాష్ట్రాన్ని బాగస్వామ్యం చేస్తూ అమలు చేస్తున్న ఈ ప్రతి ష్టాత్మక కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అం దిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, పరిశ్రమకు నాణ్యమైన విద్యుత్‌ను అందించే విధంగా సమగ్ర కార్యాచరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుస్థిర పర్యాటకం, సేం ద్రియ వ్యవ సాయాన్ని ప్రోత్సహించటం, పెట్టుబడు లను ఆకర్షించటంతోపాటు ఆర్థిక స్థితి స్థాపకత, జిడిపి వృద్ధిని మిషన్‌లైఫ్ కార్యక్రమం బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. సౌరవిద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించటం, ఎల్‌ఈడి లైట్లు వినియోగిం చటం, విద్యుత్ వాహనాల వినియోగం పెంచటం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతూ విద్యుత్‌ను ఆదాచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్, చంద్రశేఖర రెడ్డితదితరులు పాల్గొన్నారు.





మిషన్‌లైఫ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

## నేడు కెసిఆర్ పిటిషన్‌పై విచారణ చేపట్టనున్న సుప్రీంకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** విద్యుత్ కొనుగోలు వ్యవహారంలో విచారణ కమిషన్ ఏర్పాటు అక్రమమని, దానిని రద్దు చేయాలని పెట్టుకున్న పిటీషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్ విచారణ జూలై 15(సోమవారం)న జరుగనున్నది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్థివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం సోమవారం కేసు విచారణ చేపట్టనున్నది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ అక్రమమని ప్రకటించాలని కోరుతూ మాజీ సిఎం కెసిఆర్ పిటీషన్ దాఖలు చేశారు. తెలంగాణకు చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడం,మణుగురులో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం, దామరచర్లలో యాదగిరి థర్మల్ ప్లాంట్ నిర్మించడం వంటి విషయాలలో విచారణ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ సరైనది కాదని ఆయన తన పిటీషన్‌లో పేర్కొన్నారు.

# దుర్గమ్మకు భాగ్యనగర్ మహంకాళి అమ్మవారి బంగారు బోనం

### ఆదివారం దుర్గమ్మకు బోనాలందించిన 4350 భక్తబృంద సభ్యులు

**ఇంద్రకీలాద్రి, జూలై 14, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మకు అంగరంగ వైభవంగా హైదరాబాద్‌లోని భాగ్యనగర్‌కు చెందిన శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయ ఊరేగింపు కమిటీ బంగారు బోనం, ఆషాడం సారె, పట్టువస్త్రములను సమర్పించారు. ముందుగా హైదరాబాద్ కమిటీవారు 1000 మంది బృందం జమ్మిదొడ్డి వద్దకు చేరుకుని అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం రథం సెంటర్ వద్దకు చేరుకున్నారు. దుర్గాఘాట్ వద్ద గంగ తెప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి వారు దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు బంగారుబోనాలను, పట్టువస్త్రా లను, ఆషాడం సారెను మహామండపంలోని 6వ అంతస్తుకు చేరకుని అక్కడి అమ్మవారి వద్ద వుంచి పూజాదికాలు నిర్వహించారు. అనంతరం కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య, ఇతర కమిటీ సభ్యులకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రములను, దుర్గమ్మ జ్ఞాపికలను ఇఓ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**ఆషాడం సారె సమర్పణకు వెల్లువెత్తిన భక్తబృందాలు :** బృందాలు వారు కలిపి మొత్తం 65 బృందాలు, 4350 మంది సభ్యులు దుర్గమ్మకు ఆషాడం సారెను వేడుకగా తీసుకురాగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఈ భక్తబృందాలవారికి స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిథికి తోడ్కొని వెళ్ళగా, దుర్గమ్మ దర్శనానంతరం వారు మహామండపం లోని 6 వ అంతస్తు లోని దుర్గమ్మవారికి ఆషాడం సారెను సమర్పించారు. అక్కడ ప్రత్యేక పూజలు పూర్తయిన తరువాత భక్తబృందాల వారికి వేదాశీర్వచనాలు పండితులు అందించారు.

**ఆదివారం సాయంత్రానికి రు.51లక్షల ఆదాయం:** దుర్గమ్మను దర్శించుకోడానికి ఒక్క ఆదివారం సాయంత్రం 7గంటల వరకు వచ్చిన 52వేలమంది భక్తుల ద్వారా రు.51లక్షల16వేల 548ల ఆదాయం లభించినట్లు ఇఓ రామారావు తెలిపారు.

**దుర్గమ్మకు బంగారు హారం కానుక:** దుర్గమ్మకు ఆదివారం గుంటూరుకు చెందిన ఎస్ హనుమాన్, ఎస్‌విఆర్‌ఎల్ జ్యోతిలు 71 గ్రాముల బరువుకల లక్ష్మీ కాసుల హారం బంగారు హారాన్ని కానుకగా ఇఓ కెఎస్ రామారావు అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.

**26న హైదరాబాద్ పాతబస్తీ అమ్మవార్లకు దుర్గమ్మ బోనాలు:** బెజవాడ దుర్గమ్మ ఆలయం తరపున హైదరాబాద్ పాతబస్తీలోని అమ్మవార్లకు ఈనెల 26న పట్టువస్త్ర సమర్పణ చేయనున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**19 నుండి శాకంబరి దేవి ఉత్సవాలు:** దుర్గమ్మ శాకంబరిగా దర్శనమిచ్చే శాకంబరి ఉత్సవాలను ఈ నెల 19 నుండి 21 వరకు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**దుర్గమ్మకు నాట్యనీరాజనానికి పరవశించిన భక్తజనం :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న ధర్మపథంలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌కు చెందిన శ్రీ వారాహీ డాన్స్ అకాడమి నాట్యాచార్యులు శంకరమంచి ఆదిలక్ష్మి మరియు శిష్యబృందం సమర్పించిన నాట్యార్చనతో భక్తులు పరవశించారు. దుర్గమ్మను కీర్తిస్తు సాగిన కీర్తనలకనుగుణంగా సాగిన నాట్యరీతులు ఎంతో అలరించాయి.

**వారాహి నవరాత్రోత్సవాలకు నేడు పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో ఆషాడమాసంలో నిర్వహించే శ్రీ వారాహీ నవరాత్రోత్సవాలకు సోమవారం ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.





హైదరాబాద్ భాగ్యనగర్ ఉమ్మడి దేవాలయాల కమిటీ తెచ్చిన ఆషాడమాసం బోనాలకు స్వాగతం పలుకుతున్న ఇఓ కెఎస్ రామారావు, బంగారు హారాన్ని అందజేస్తున్న దాతలు

# తెరుచుకున్న జగన్నాథుని రత్నభాండాగార్

### మధ్యాహ్నాం 1.28 గంటలకు తెరిచిన ప్రత్యేక కమిటీ
### సొమ్మసిల్లి పడిపోయిన పూరీ ఎస్పీ
### జీర్ణావస్థకు చేరిన బాక్సుల స్థానంలో కొత్తవి ఏర్పాటు
### పొద్దుపోవడంతో లెక్కింపును నిలిపివేసిన కమిటీ బృందం

**పూరి, జులై 14:** జగన్నాథ రథయాత్ర అనంతరం పూరిలో ఇపుడు రత్న భాండాగారంపైనే దేశం నలుమూలల ప్రజలు ఆసక్తితో చూస్తున్నారు. అధికారుల బృందం ఎట్టకేలకు ఆదివారం మధ్యాహ్నాం 1.28 గంటలకు భాండాగారాన్ని తెరిచింది. రత్నభాండాగారం తెరవనున్న క్రమంలో ఉదయాన్నే శ్రీక్షేత్రంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండిచా మందిరానికివెళ్లి జగన్నాథుడి అనుమతులు తీసుకున్నారు. లోకనాథ ఆలయానికి చేరుకుని అక్కడ పూజలుచేసారు. ఆజ్ఞమాల తీసుకుని శ్రీచక్రం అంటే ఖజానా గదివద్దకు చేరారు. అంతకుముందు శ్రీచక్రానికి రక్షణగా ఉన్న విమలాదేవి, మహాలక్షిన సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఆ తల్లుల అనుమతిలోర త్నభాండాగారం తెరిచారు. గదిలో సర్పాలు ఉన్నాయన్న అనునమానంతో ముందు జాగ్రత్తచర్యలుగా స్నేక్ హెల్ప్‌లైన్, 40 మందితో కూడి ఒడిఆర్‌ఎఫ్ బృందాలను ఆలయం వెలుపల సిద్ధంచేసారు. రత్నభాండాగారంపై ఒడిశా ప్రభుత్వం నియమించిన కమిటీ ఛైర్మన్‌జస్టిస్ బిశ్వనాథ్ రథ్, ఆకమిటీ సభ్యుడు సిబికె మహంతి, ఆలయ పాలనాధికారి అరవిందపాడి, పూరీజిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్, పురావస్తుశాఖ ఇంజనీర్ ఎన్సీపాల్,పూరీ రాజప్రతినిధితోపాటు ఐదుగురు ఆలయ సేవాయత్‌లు రత్నభాండాగారంలోపలికి వెళ్లారు. కాగా మద్యాహ్నాం 1.28 గంటలకు రహస్యగది తలుపులు తెరిచారు. అయితే సాయంత్రం చీకటి పడుతుండటంతో భాండాగారంలో లెక్కింపు, పరిశీలన కార్యక్రమాలను నిలిపివేసి బృందాలు వెనక్కి వచ్చేసాయి. తిరిగి మళ్లీ లెక్కింపు, తరలింపునకు ప్రత్యేక తేదీ ప్రకటిస్తామని ఈ కమిటీప్రతినిధులు వెల్లడించారు. సంపద ఉన్న పెట్టెలు జీర్ణావస్థకు చేరితే వాటిని మార్చేందుకు 15 చెక్కపెట్టెలను కూడా సిద్ధంచేసారు. వాటిలో ఆరింటిని రహస్యగదివద్దకు ఆదివారం ఉదయమే తరలించారు. శ్రీక్షేత్రంలో జగన్నాథుడికి నిత్యం 119 మూలికాసేవలు జరుగుతాయి. వీటిని నిర్ణీత వేళల్లో సేవాయత్‌లు చేస్తారు. సేవలకు అంతరాయం లేకుండా భాండాగారం తెరిచేందుకు అధికారులు ముందే ఏర్పాట్లుచేసారు. రత్నభాండాగారం సంపదను మరోచోటికి తరలించి పూర్తి పటిష్టమైన భద్రతమధ్యనే లెక్కిస్తారని తెలుస్తోంది. ఆభరణాల లెక్కింపు తదితరప్రక్రియనంతా ఒడిశా ప్రభుత్వం డిజిటైజేషన్‌చేస్తోంది. ప్రస్తుతం పూరీలో రథయాత్ర ఉన్నందున 19వరకూ జగన్నాథ , బలభద్ర, సుభద్రలు ఆలయం వెలుపలే ఉంటారు. అందువల్ల లెక్కింపునకు ఎన్నిరోజులు పడుతుందనేది అధికారులు చెప్పలేకపోతున్నారు. 11 మందితోకూడిన ప్రత్యేకబృందం కొత్తగా తయారుచేసిన బాక్స్‌ల్లో వాటిని తరలించినట్లు ఆలయం చీఫ్ అరబింద పథే వెల్లడించారు. లోపలి ఛాంబర్ తెరిచే ఉంటుందని, పూర్తిప్రక్రియ ముగించేందుకు తేదీలుప్రకటిస్తామన్నారు. పొద్దుపోవడంతో ఆదివారం నగల విలువ లెక్కింపును అధికారులు నిలిపివేసారు.

పూరీ జగన్నాథుడి రత్నభాండాగారాన్ని 1978లో లెక్కించారు. ఆనాడు లెక్కింపు పూర్తిచేయడానికి 70 రోజులుపట్టింది. అప్పట్లో కొన్నింటిని వదిలేయడంతో లెక్కలపై సందేహాలు వెల్లువెత్తాయి. హైకోర్టులో దాఖలైన వ్యాజ్యంపై విచారణచేసిన న్యాయస్థానం భాండాగారం తెరిచి సంపద లెక్కించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది. రహస్య గదులు జీర్ణావస్థకు చేరి వర్షపునీరు లీకై గోడలు బీటలు వారుతునానయి. వాటిని మరమ్మతులు చేయాలని 2018లోనే కోర్టులు పురావస్తుశాఖకు ఆదేశాలిచ్చాయి. మళ్లీ 2019 ఏప్రిల్ ఆరోతేదీ నవీన్ సర్కారు 13 మంది అధ్యయనసంఘం తలుపులు తెరిచేందుకువెళితే రహస్యగది తాళం చెవి కనిపించలేదు. దీనితో ఆనాడు వెనక్కి వచ్చేసారు. రెండో తాళం చెవి పూరి కలెక్టరేట్ ట్రెజరీలో ఉన్నట్లుగుర్తించారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చాక రత్నభాండాగారం తెరిపిస్తామని బిజెపి ప్రచారం చేసుకుంది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథ్‌రథ్ అధ్యక్షతన 16 మందితో కమిటీవేసింది.



#### సొమ్మసిల్లి పడిపోయిన ఎస్పీ

పూరి జగన్నాథుని రత్నభాండాగారం తలుపులు మధ్యాహ్నాం తెరుచుకోగానే అక్కడి బృందంలో ఉన్న పూరి జిల్లా ఎస్పీ పినాక్‌మిశ్రా గదిలో సొమ్మసిల్లిపడిపోయారు. దానితో ఆయన్ను ఆలయ పరిసరాల్లో ఏర్పాటుచేసిన వైద్యశిబిరానికి తరలించారు. డాక్టర్ సిబికె మహంతి ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఎస్పీ ఆరోగ్యపరిస్థితికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. కేరళలోని పద్మనాభ ఆలయం తరహాలోనే రత్నభాండాగారానికి కాలసర్పాలు కాపలా ఉంటాయన్న ప్రచారంపై అధికారులు కూడా పాములు పట్టే ప్రత్యేక బృందాలను కూడా సిద్ధంచేసారు.

# జిపిఎస్‌ను తక్షణం రద్దు చేయాలి

### ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్

**విజయవాడ, జూలై 14, ప్రభాతవార్త:** జిపిఎస్ అమలుపై జూలై 12న గెజిట్ నోటిఫికేషన్‌ను తక్షణం రద్దు చేయాలని, 16వ తేదీ జరిగే క్యాబినెట్ సమావేశంలో రద్దు నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అద్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామని మాటిచ్చి అధికారంలోకి రాగానే మాటతప్పిన జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా రాష్ట్ర ఉద్యోగులందరూ కలిసికట్టుగా కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడానికి కృషి చేశారన్నారు. జిపిఎస్ అమలు చేస్తున్నట్లు వచ్చిన జీఓ పై సిపిఎస్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓపిఎస్ అమలు చేయడానికి కమిటీ వేసి సంవత్సరంలోపు నిర్ణయం తీసుకుంటామని జనసేన అధ్యక్షులు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సిపిఎస్ ఉద్యోగులకిచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కోరుతున్నామన్నారు.

## సినీ తారలపై అసభ్యకర వ్యాఖ్యలు

### ఐదు యూట్యూబ్ చానళ్లు రద్దు చేయించిన 'మా'

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** సినీ తారలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ, వారి కుటుంబ, వ్యక్తిగత విషయాలపై దుష్ప్రచారం చేస్తున్న ఐదు యూ ట్యూబ్ ఛానళ్లపై చర్యలు తీసుకున్నట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ వెల్లడించారు. ఈ మేరకు ఒక ప్రకటనలో నటీనటులపై అసభ్యంగా కామెంట్లతో మనశిక క్షోభకు గురిచేస్తున్న ఐదు యూ ట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు చెప్పారు. వీటిలో జస్ట్ వాచ్ బీబీసీ, ట్రోల్స్ రాజా, బచిన లలిత్, హైదరాబాద్ కుర్రాడు, ఎక్స్‌వైజెడ్‌ఎడిట్‌జెడ్007 యూ ట్యూబ్ ఛానళ్లు ఉన్నాయి. వీటిపై యూ ట్యూబ్ సంస్థకు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లేఖ రాసింది. సినీ తారలపై అభ్యంతరకరంగా ప్రచారం చేస్తున్న యూ ట్యూబ్ చానల్స్ వైఖరిపై ఆ లేఖలో వివరించారు. కాగా నటీ నటులపై అసభ్యకర, అశ్లీల వీడియోలు చేస్తున్న యూ ట్యూబర్లకు మంచు విష్ణువర్ధన్ వార్నింగ్ ఇచ్చి రెండు రోజులు కాకముందే చర్యలు తీసుకున్నారు. యూ ట్యూబర్లు నటీ నటులు, వారి కుటుంబీకులపై పెట్టిన వీడియోలు, పోస్టులను 48 గంటల్లో తొలగించాలని రెండు రోజుల క్రితం హెచ్చరించారు. అలా తొలగించని పక్షంలో అటువంటి యూ ట్యూబర్లపై క్రిమినల్ కేసులు పెట్టి వాటిని మూసివేయిస్తామని స్పష్టం చేసినా, దానిపై స్పందించక పోవడంతో పూర్తిగా రద్దు చేయించినట్లు వెల్లడించారు.

# చెవి మీదుగా దూసుకెళ్లిన బుల్లెట్

## మీడియాతో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**చికాగో, జూలై 14:** పెన్సిల్వేనియా ర్యాలీలో జరిగిన కాల్పుల్లో ఓ బుల్లెట్ తన కుడిచెవి పైభాగంనుంచి వెళ్లిందని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వెల్లడించారు. ట్రూత్ సోషల్‌మీడియాలో ఆయన స్పందించారు. సీక్రెట్ సర్వీస్ సిబ్బంది తన ప్రాణాలు కాపాడారన్నారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన కాల్పుల్లో వేగంగా స్పందించినందుకు అమెరికా సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘటనలో మరణించిన వ్యక్తి కుటుంబానికి అలాగే గాయపడిన మరొక వ్యక్తికి నా సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. ఇలాంటి చర్య మన దేశంలో జరగడం నమ్మశక్యం లేదని, కాల్పులు జరిపిన వ్యక్తి గురించి ప్రస్తుతం ఏమీ తెలియదని, నా కుడిచెవి పైభాగంలోనుంచి బుల్లెట్ వెళ్లిందని కాల్పుల శబ్దాలు వినగానే ఏదో జరుగుతున్నదని అర్థం అయిందని, అంతలోనే బుల్లెట్ నాచెవిపైనుంచి దూసుకెళ్లినట్లు అనిపించిందన్నారు. చాలా రక్తస్రావం జరిగిందని, ఏంజరుగుతుందో గ్రహించానని గాడ్‌బ్లెస్ అమెరికా అని ట్రంప్ పోస్టు చేసారు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌ప్రాంతంలో రిపబ్లికన్ పార్టీ ఎన్నికలప్రచారం నిర్వహిస్తుండగా గుర్తు తెలియని దుండగుడు కాల్పులుజరిపాడు. ట్రంప్‌నే లక్ష్యంగాచేసుకుని ఈ దాడిచేసాడు. బుల్లెట్‌ట్రంప్ చెవిపైనుంచి దూసుకెళ్లడంతో ఈఘటనను ఆయనపై జరిగిన హత్యాయత్నంగానే అమెరికా మీడియా విశ్లేషించింది. అమెరికా కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 6.15 గంటలకు జరిగింది. ఈ ర్యాలీకి వేలాది తరలిరాగా,అమెరికా మీడియా ఈ కార్యక్రమం ప్రత్యక్షప్రసారంచేసింది. దీనితో కాల్పుల దృశ్యాలు, తర్వాత జరిగిన పరిణామాలన్నీ వీడియోల్లో రికార్డయ్యాయి. బుల్లెట్ ట్రంప్‌చెవిపైనుంచి దూసుకెళ్లడం, ఆయనకు రక్తస్రావం కావడం అన్ని దృశ్యాలు టీవీలో ప్రత్యక్షప్రసారంలో కనిపించాయి. కాల్పుల శబ్దం విన్న ట్రంప్ అప్రమత్తం అయి పోడియం కింద చేరి తనను తాను రక్షించుకునే ప్రయత్నం చేసారు.

అప్పటికే సీక్రెట్‌సర్వీస్ ఏజెంట్లు ఆయనకు రక్షణగాచేరి బయటకు తీసుకెళ్లారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య కారులో సమీప ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# లింకన్ నుంచి కెనెడీ దాకా..

# అమెరికా 'గన్స్'కు బలైనవారే



### అధ్యక్షులు, మాజీలపై కాల్పులు అనేకమార్లు

**వాషింగ్టన్, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలాచేసింది. అధ్యక్షుడు బైడెన్‌తోపాటు ప్రపంచదేశాధినేతలు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. అయితే రాజకీయ హింసకు సంబంధించిన ఇటువంటి ఘటనలు అగ్రరాజ్యానికి కొత్తేమీకాదు. గతంలో పలువురు అధ్యక్షులు, మాజీలు పలు పార్టీలకు చెందిన అధ్యక్ష అభ్యర్థులు కూడా ఈ తరహా ప్రమాదాలు చవిచూసారు. 1776లో అమెరికా స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి నేటివరకూ కొన్ని సంఘటనలు పరికిస్తే ఇదే అర్థం అవుతుంది. అమెరికాలో రాజకీయ హింసకు బలైన వ్యక్తుల్లో మొదటి నేత అబ్రహం లింకన్; 1865 ఏప్రిల్ 14న జాన్ విల్కెస్ బూత్ అనే దుండగుడు ఆయనపై కాల్పులు జరిపాడు. దాంతో లింకన్ తల వెనక భాగంలో తీవ్ర గాయమైంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అధ్యక్షుడుప్రాణాలు కోల్పోయారు. నల్లజాతీయుల హక్కులకోసం మద్దతుగా నిలవడమే ఆయనహత్యవెనుక ప్రధాన కారణమని తేల్చారు. ఇక అమెరికా 20వ అధ్యక్షుడు జేమ్స్ గ్యార్ఫీల్డ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆరునెల ల్లోనే గార్ఫీల్డ్ హత్యకు లోనయ్యారు. 1881 జులై 2వ తేదీ ఇఆంగ్లండ్ వెళ్లేందుకు వాషింగ్టన్‌లోని ఓ రైల్వేస్టేషన్‌కు వెళుతున్న సమయంలో ఛార్లెస్‌గిటౌ అనే దుండగుడు కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆయన వైట్‌హౌస్‌లో అనేక వారాలపాటు చికిత్స పొందారు. చివరకు సెప్టెంబరులో కన్నుమూసారు. ఇక అమెరికా 25వ అధ్యక్షుడు విలియం మెక్‌కిన్లే 1901 సెప్టెంబరు ఆరోతేదీ సామాన్యులతో కరచాలనం చేస్తున్న సమయంలో కాల్పులు జరిగాయి. రెండు బుల్లెట్లు ఆయన ఛాతీలోకి చొచ్చుకుపోయాయి. దాదాపు వారంపాటు మృత్యువుతో పోరాడిన ఆయన సెప్టెంబరు 14న తుదిశ్వాస విడిచారు. రెండోసారి అధ్యక్షబాధ్యతలు చేపట్టిన ఆరునెలల్లోనే ప్రాణాలుకోల్పోయారు. ఇక అమెరికా 35వ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ 1963 నవంబరులో డల్లాస్ సందర్శన సమయంలో జాన్‌ఎఫ్ కెన్నడీపై కాల్పులుజరిగాయి. అధ్యక్షుడి కాన్వాయ్‌పై అత్యంత శక్తివంతమైన రైఫిల్‌తో దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. వెంటనే కెన్నడీని పార్క్‌ల్యాండ్ మెమో రియల్ ఆసుపత్రికి తరలించగా అక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు.

# కాల్పులు జరిపిన ప్రాంతంలో బాంబ్ క్లియరెన్స్ స్క్వాడ్ గాలింపు

## మరికొన్ని అనుమానిత పేలుడు సామాగ్రి లభ్యం



**వాషింగ్టన్, జులై 14:** ట్రంప్‌పై దుండగుడు కాల్పులుజరిపిన ప్రాంతాన్ని ఇంకా అనుమానిత స్థలంగానే పరిగణిస్తున్నట్లు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ప్రకటించింది. దుండగుడు కాల్పులు జరిపిన ప్రదేశంలో ఇంకా కొన్ని అనుమానిత ప్యాకేజిలను గుర్తించామని తెలిపింది. అవన్నీ పేలుడు పదార్థాలుగానే తాము భావిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అసలు కాల్పులుజరిపింది ఎవరనే విషయాన్ని ధృవీకరించేపరిస్థితి లేదని ఎఫ్‌బిఐ ప్రత్యేకప్రతినిధి కెవిన్ రోజెక్ అన్నారు. దుండగుడి లక్ష్యం ఏమిటనేది ఇంకా తెలియ డంలేదన్నారు. కాల్పుల ఘటనకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని ఎఫ్‌బిఐ కోరింది. అందుకోసం ప్రత్యేక వెబ్ సైట్‌ను ఏర్పాటుచేసామని తెలిపారు. విడియోలు ఫోటోలు సహా ఇతర ఏ సమాచారం అయినా సరే తమతో పంచుకోవాలని విజ్ఞప్తి చేసింది. ట్రంప్‌ప్రచార బృందం తమను ఎలాంటి అదనపు భద్రతను కోరలేదన్నారు. కాల్పులు జరిగేవరకూ సీక్రెట్ సర్వీస్ ఇంకా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని దానికి కొన్ని నెలలు పడుతుందని అన్నారు. ఈప్రాంతానికి దుండగుడు ఎలా చేరాడు. ఏ ఆయుధం వాడాడు ఇవన్నీ తెలియాల్సి ఉందని ముందస్తు జాగ్రత్తగా ఘటనా స్థలంలో బాంబ్ క్లియరింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ట్రంప్‌పై కాల్పులను ఆయనపై హత్యాయత్నంగానే భావిస్తున్నామని ఆకోణంనుంచే దర్యాప్తు జరుగుతున్నదన్నారు. సీక్రెట్ సర్వీస్ డైరెక్టర్ కింబర్లీకి అమెరికాప్రతినిధుల సభకు చెందిన ఒక కమిటీ సమన్లు జారీచేసింది. దీనిపై విచారణకు రావాలని ఆదేశించింది.

# నేపాల్ కొత్త ప్రధానిగా కెపి శర్మ ఓలి



**కాఠ్మండు, జూలై 14:** నేపాల్ నూతన ప్రధానమంత్రిగా కెపి శర్మ ఓలి నియమితులయ్యారు. అంతకుముందు ప్రధానిగా ఉన్న పుష్పకమల్ దహాల్ అలియాస్ ప్రచండ (69) నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవల కుప్పకూలిన విషయం విదితమే. పార్లమెంట్‌లోని ప్రతినిధుల సభలో శుక్రవారం నిర్వహించిన విశ్వాస పరీక్షలో ప్రచండ ఓడిపోయారు. ఈ క్రమంలోనే కెపి శర్మ ఓలి (72) నేతృత్వంలోని సిపిఎన్-యుఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్ (ఎన్‌సి)ల కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే 165 మంది సభ్యుల (సిపిఎన్-యుఎంఎల్-77, ఎన్‌సి-88) సంతకాలను ఓలి సమర్పించారు. 275 సీట్లున్న సభలో విశ్వాస తీర్మానం నెగ్గడానికి 138 ఓట్లు కావాల్సి ఉండగా, ప్రచండకు అనుకూలంగా 63 ఓట్లు మాత్రమే వచ్చాయి. 194 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. దీంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి వైదొలగారు. కొత్త ప్రధానిగా ఓలిని దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ నియమించారు. ఓలితోపాటు కొత్త మంత్రివర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేయనుంది. కొన్ని రోజుల క్రితమే ఓలి, దేవ్‌బాల మధ్య అధికారాన్ని పంచుకోవడంపై ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తొలి 18 నెలలు ఓలి ప్రధానిగా ఉంటారు. ఆయన ఇదివరకు రెండుసార్లు ప్రధానిగా పని చేశారు. ఆ తర్వాత పార్లమెంటు గడువు ముగిసే వరకూ దేవ్‌బా ప్రధానిగా కొనసాగుతారు.

# ఉన్నతాధికారులపై ఉత్తర కొరియా అధినేత వేటు



**ప్యాంగాంగ్, (ఉత్తరకొరియా) ,జులై 14:** ఉత్తర కొరియా నియంత కిమ్‌జోంగ్ ఉన్ తాజాగా పలువురు ఉన్నతాధికారులను డిస్మిస్ చేశారు. ఉత్తర కొరియా నియంత కిమ్‌జోంగ్ ఉన్ తాజాగా పలువురు ఉన్నతాధికారులను విధుల నుంచి తొలగించినట్లుగా అంతర్జాతీయ మీడి యా వెల్లడించింది. తమ దేశంలో నిర్మిస్తున్న కొత్త నగర నిర్మాణంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించినందుకు కిమ్ వారిపై వేటు వేసిటనట్లు మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ మీడియా వివరాల ప్రకారం కొత్త అపార్ట్‌మెంట్‌లు, హోటళ్లు, స్కీరిసార్ట్, వాణిజ్య, సాంస్కృతిక, వైద్యసదుపాయాలతో సామ్‌జియోన్‌లో 'సోషల్ ధామం' నిర్మాణం చేపట్టారు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సందర్శించిన సందర్భంగా కిమ్ మాట్లాడుతూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ అధికారుల బాధ్యాతా రాహిత్యం వల్లే పనులు నాసిరంగా జరుగుతు న్నాయని, ఆర్థికంగా నష్టం వాటిల్లిం దని పేర్కొంటూ పలువురు ఉన్నతాధికారులను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర నిర్మాణ నియంత్రణ మంత్రిగా నియమించిన రి సన్ చోల్ డిసెంబర్ నుంచి ఒక్కసారి కూడా ఈ పనులను పర్యక్షవేక్షిం చలేదన్నారు. హాజరు కావాల్సిందిగా ఆయన్ను ఆదేశించారు. ప్రాజెక్ట్ నిర్మాణ తనిఖీ కమిటీ సభ్యులందరినీ కిమ్ సస్పెండ్‌చేశారు. దేశీయ పర్యాటకుల కోసం కొత్తగా నిర్మించిన హోటళ్లను సందర్శించిన కిమ్ వాటి నిర్మాణంలో ఆధునిక లేదని, పాత పద్ధతిలో, నాసిరకంగా నిర్మాణాలు చేపడతున్నారని అసతృప్తి వ్యక్తం చేశారు. వాటిని పునర్మించాలని అధికారులను ఆదేశించారు.

# లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ నేతగా గౌరవ్ గొగోయ్



**న్యూఢిల్లీ,జులై 15:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అస్సాంలో ముఖ్య నేత అయిన గౌరవ్ గొగోయ్‌ను లోక్‌సభలో డిప్యూటి నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ నిర్ణయానికి సంబంధించిన లేఖను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ పంపింది. లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటీలీడర్, చీఫ్ విప్, ఇదనదరు విప్‌లను కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీచైర్‌పర్సన్ సోనియా గాంధీ నియమించారని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఈ మేరకు లేఖను సోనియా గాంధీ పంపించారన్నారు. కాగా కేరళ నుంచి ఎనిమిదిసార్లు ఎన్నికైన కొడికున్నిల్ సురేష్ లోక్‌సభలో పార్టీచీఫ్ విప్‌గా వ్యవహరిస్తారని కేసి వేనుగోపాల్ తెలిపారు. విరుద్‌నగర్ ఎంపి మాణికం ఠాగూర్, కిషన్‌గంజ్ ఎంపి మహ్మద్‌జావేద్ లోక్‌సభలో పార్టీ విప్‌లుగా ఉంటారన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మార్గనిర్దేశంలో కాంగ్రెస్, ఇం డియాకూటమి పార్టీలుప్రజల సమస్యలపై శక్తివంతంగా పనిచేస్తాయని వేణుగోపాల్ తెలిపారు.

# నా స్నేహితుడిపై కాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నా : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పుల ఘటన ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. దీనిపై ఆయన తీవ్రంగా విచారం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన కాల్పుల ఘటనను యావత్ సమాజం తీవ్రంగా ఖండించింది. ప్రధాన మంత్రి మోడీ సహా అమెరికా మాజీ అధ్యక్షులు, వ్యాపారవేత్తలు ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి హింసాయుత ఘటనలకు తీవులేదని ముక్తకంఠంతో ఉద్ఘాటించారు. 'నా స్నేహితుడు డొనాల్డ్ ట్రంప్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజకీయాల్లో హింసకు తావు లేదు. ఈ ఘటనలో గాయపడివారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని మోడీ పేర్కొన్నారు.

**ఇలాంటి హింసాయుత ఘటనలకు తావులేదు: -బైడెన్. అమెరికా అధ్యక్షుడు:** అమెరికాలో ఇలాంటి దాడులకు చోటులేదని బైడెన్ అన్నారు.' ఎన్సిల్వేనియాలోని ట్రంప్ ర్యాలీలో జరిగిన కాల్పులు ఘటనపై నాకు సమాచారం వచ్చింది. ఆయన సురక్షితంగా ఉన్నారని తెలిసి నా మనసు కుదుటపడింది. ఆయన్ని కాపాడిన సీక్రెట్ సర్వీస్‌కి నా ధన్యవాదాలు. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, ర్యాలీలో ఉన్నవారంతా క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. ఇలాంటి ఘటనల్ని ఖండించటంలో యావత్ దేశం ఏకతాటిపై నిలవాల్సిన అవసరం ఉంది' 'ట్రంప్‌పై జరిగిన కాల్పుల్లో ఆయనకు పెద్దగా ప్రమాదమేమీ జరగలేదని తెలిసి ఊరట చెందాను. ఆయనతోపాటు ఈ కాల్పుల్లో గాయపడిన వారందరి క్షేమం కోసం ప్రార్థిస్తున్నాం. ఆయనతోపాటు కాల్పుల్లో గాయపడిన వారంది క్షేమం కోసం ప్రార్థిస్తున్నాను. ట్రంప్‌ను కాపాడిన సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు. ఇలాంటి హింసకు అమెరికాలో స్థానం లేదు. సీక్రెట్ సర్వీస్ సహా సిబ్బందికి కృతజ్ఞతలు ఇలాంటి హింసకు అమెరికాలో స్థానం లేదు.మనందరం ఈ అసహ్యకరమైన చర్యను ఖండించాలి. ఇది మరింత హింసకు దారితీయకుండా చూసేందుకు మన వంతు కృషి చేయాలని ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అన్నారు. 'తనపై జరిగిన పిరికిపందల దాడి నుంచి ట్రంప్ సురక్షితంగా బయటపడ్డారని తెలిసిన నేను, నా సతీమణి లారా ఊరట చెందాం. వేగంగా స్పందించి ఆయన్ని కాపాడిన సీక్రెట్ సర్వీస్ సిబ్బందిని అభినందిస్తున్నామని మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వ్యాఖ్యానించారు.

'పెన్సిల్వేనియా లో జరిగిన అర్థరహిత హింసలో గాయపడినా నా తండ్రి ట్రంప్ సహా ఇతరుల కోసం ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బంది వేగంగా స్పందించి తీసుకున్న చర్యలకు వారికి కృతజ్ఞతలు. ఈ దేశ క్షేమం కోసం మేం ఎప్పుడూ ప్రార్థిస్తూనే ఉంటాం. లవ్‌యూడాడీ' అని ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టుచేసారు.

ట్రంప్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా ఆయన అధ్యక్ష అభ్యర్థిత్వానికి నా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నా. అమెరికా ఇలాంటి కఠినమైన సమయాన్ని రూజ్‌వెల్ట్ సమయంలో ఎదుర్కొంది. సీక్రెట్ సర్వీస్ అసమర్థత లేదా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసి ఉండాలి. వారు వెంటనే రాజీనామా చేయాలని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అన్నారు.

'అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం నన్ను తీవ్రంగా ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి చర్యలను అత్యంత కఠినంగా ఖండించాలి. ఆయన త్వరగా సంపూర్ణంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# చట్టవిరుద్ధ విధానాల వల్లనే ఈ దాడి

## ట్రంప్‌పై దాడిపట్ల రష్యా స్పందన

**మాస్కో, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన నేపథ్యంలో రష్యా స్పందించింది. అమెరికా చట్ట విరుద్ధమైన విధానాలను ప్రేరేపించిన ఫలితమే ఈ దాడి అని విమర్శించింది. విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని అమెరికాకు హితవు పలికింది.ఉక్రెయిన్ సాయిన్ని నిలిపివేసి.. ఆ మొత్తంతో అమెరికా హితవు పలికింది. ఉక్రెయిన్‌కు సాయాన్ని నిలిపివేసి.. ఆ మొత్తంతో అమెరికాకు శాంతి భద్రతలను బలోపేతం చేసుకోవచ్చని రష్యా విదేశాంగ అధికార ప్రతినిధి మారియ జఖరోవా తెలిపారు. అధికారంలోకి వస్తే ఉక్రేయిన్‌కు మద్దతు ఉపసంహరిస్తానని ట్రంప్ పరోక్షంగా చెప్పడంతో ఆయనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జఖరోవా తెలిపారు. ఉక్రెయిన్ ఆయుధ సహకారం చేసే నాయకులను అమెరికా ప్రజలు ఎన్నుకున్నారని విమర్శించారు. ఈ తరహా చర్యలే రష్యా అధ్యక్షుడిపైనా దాడులకు ప్రేరేపించాయన్నారు. కీవ్‌కు సాయం చేసే బదులు.. ఈ మొత్తాన్ని అమెరికా పోలీస్ వ్యవస్థ బలోపేతానికి వినియోగించుకోవచ్చని సూచించారు. తద్వారా దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని చెప్పారు. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ నేతృత్వంలో ఉక్రె యిన్‌కు అమెరికా అండగా నిలుస్తోంది. రష్యాతో యుద్ధానికి అత్యాధునిక ఆయుధాలను సమకూ రుస్తోంది. అయితే, నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఒకవేళ ట్రంప్ విజయం సాధిస్తే.. ఉక్రెయిన్‌కు సాయం కొనసాగిస్తారా? లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే రష్యా-ఉక్రెయిన్ సమస్యను త్వరితి గతిన పరిష్కరిస్తారని ట్రంప్ సంకేతాలిచ్చారు. దీంతో కీవ్ భయపడుతోంది. ఆయుధ సహకారాన్ని నిలిపివేస్తారేమనని అనుమానిస్తోంది. మరోవైపు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ట్రంప్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నట్లు వెల్లడించారు.

# బిజెపి గూటికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ ఆర్య



**భోపాల్,జులై 14:** మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ ఆర్య భారతీయ జనతా పార్టీలో చేరారు. పదవీ విరమణ చేసిన దాదాపు మూడు నెలల అనంతరం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. భోపాల్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర విభాగం చీఫ్ డాక్టర్ రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. 1962 ఏప్రిల్ 28న జన్మించిన జస్టిస్ ఆర్య 1984 ఆగస్టులో న్యాయవాదిగా విధుల్లో చేరారు. 2003 ఆగస్టు 26న మధ్యప్రదేశ్ సీనియర్ న్యాయవ్యాదిగా నియమితులయ్యారు. 2013 సెప్టెంబర్ 12న మధ్యప్రదేశ్ న్యాయమూర్తిగా నియమితులైన ఆయన..2015 మార్చి 26న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. తన వృత్తిజీవితంలో అనేక కేసులను పరిష్కరించి తనకంటూ గుర్తింపు సంపాదించారు. 2021లో ఇండౌర్‌లో జరిగిన న్యూ ఇయర్ ఈవెంట్‌లో చెలరేగిన మతరపరమైన ఘర్షనలు, హాస్య నటులు మునావర్ ఫరూకీ, నలిన్ యాదవ్ కోవిడ్ -19 ప్రొటోకాల్‌ను ఉల్లంఘించిన కేసులను విచారించారు. 2020లో మరొక ముఖ్యమైన కేసులో యువతితో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఓ నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ..యువతితో అతడికి రాఖీ కట్టించారు. ఇకపై తనను ఓ సోదరిగా భావిం చాలని ఆమెకు ఎటువంటి హాని చేయకుడదని షరతులు విధించారు. కాగా ఈ తీర్పు పలువురు విమర్శించడంతో సుప్రీం కోర్టు రద్దు చేసింది.

# మణిపూర్‌లో కాల్పులు.. సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి

**ఇంపాల్, జులై 14 :**మణిపూర్‌లో సాయుధ దుండగుల హింసాత్మక దాడులు కొనసాగుతున్నాయి. ఆదివారం మణిపూర్‌లోని జిరి బామ్‌లో సెంట్రల్ రిజర్వుడు పోలీసు ఫోర్స్, రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సాయుధ తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్‌తో పాటు మరో ముగ్గురు గాయపడ్డారు. ఉదయం 9.40 గంటలకు గుర్తుతెలియని దుండగుడు 20వ సిఆర్‌పిఎఫ్ బెటాలియన్‌పై కాల్పులు జరిపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. సిఆర్ పిఎఫ్ బలగాలు, పోలీసులు మాన్‌బంగ్ గ్రామం లో చేపట్టిన సెర్చ్ ఆపరేషన్ సమయంలో జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కాల్పుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్



అజయ్‌కుమార్ (43), జిరి బాగ్ ఎస్ఐతోపాటు ముగ్గురికి గాయాలు అయి నట్లు అధికారులు తెలిపారు. ఇక.. ఇటీవల కాలంలో జిరిబామ్ ప్రాం తంలో పలు హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటు న్నాయి. జూన్‌లో కుకీ, మైతేయి వర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణల్లో సుమారు 70 ఇళ్లు, పోలీసు పోస్టులకు తిరుగుబాటుదారులు నిప్పంటించారు.

# ట్రంప్‌పై కాల్పులు.. భారీగా పెరిగిన విజయావకాశాలు!

**వాషింగ్టన్, జులై 14:** పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఓ దండగుడు కాల్పులు జరిపిన ఘటన ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన తర్వాత ట్రంప్ విజయావకాశాలు భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. పోల్‌స్టర్ తాజా నివేదికలో వెల్లడించింది. ఈ దాడి అనంతరం ట్రంప్‌కు ప్రజల్లో మద్దతు ఒక్కసారిగా 8 శాతం పెరిగినట్లు పేర్కొంది. దీంతో ఆయన ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ కంటే బాగా ముందంజలో ఉన్నట్లు తెలు స్తోంది. ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచేందుకు 70 శాతం అవకాశాలున్నట్లు అంచనా వేసింది. అంతేకాకుండా ప్రచారానికి విరాళాలు పెరిగినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.

**ట్రంప్‌పై నెట్టింట ప్రశంసలు**

తనపై బుల్లెట్లు దూసుకొచ్చినా ఆయన భయపడలేదు. పైకి లేచి 'ఫైట్.. ఫైట్' అంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆయన ఆత్మస్థైర్యంతో మరింత ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్‌కు మద్దతు తెలుపుతూ నెట్టింట కామెంట్లు గుప్పిస్తున్నారు. కాగా అమెరికాలో ఈ యేడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు.

ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. వేగంగా స్పందించినందుకు అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు.

# ఉత్తర, దక్షిణభారత్‌ను వణికిస్తున్న వర్షాలు, వరదలు

**న్యూఢిల్లీ,జులై 14:** ఈశాన్యరాష్ట్రాలనుంచి ఇటు ఉత్తర భారత్‌ను కూడా వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. ఉత్తరాఖండ్‌లో పోటెత్తిన వరదలకు చార్‌ధామ్ యాత్రకూడా తాత్కాలికంగా నిలిచిపోయింది. బీహార్,యుపి రాష్ట్రాల తోపాటు దక్షిణాదిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలను వరదలు వర్షాలు వణికిస్తున్నాయి. బీహార్‌లో బాగమతి నది పొంగి ప్రవహిస్తుండటంతో ఇళ్లలోనికి వరదనీరు వచ్చిచేరింది. ముజఫరాపూర్‌లో ఇళ్లు, పాఠశాలల్లోకి వరదనీరుచేరిపోయింది. జిల్లాలోని సుమారు 18 పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొన్నది. వరదలకారణంగా అనేక కుటుంబాలకు జిల్లా కేంద్రంతో కనెక్టివిటీ కట్ అయిపోయింది. జిల్లాలోని అనేక గ్రామాల్లో ఉన్న విద్యాసంస్థలన్నీ వరదనీటితో నిండిపోయాయి. సకాలంలో స్కూళ్లకు చేరినా మోకాలిలోతు నీటిలో నిలుచుని ఉన్నామని ఉపాధ్యాయలు చెపుతున్నారు. అందుకోసమే చిన్నారులకు శెలవులు ప్రకటించారు. బర్రి, బాస్ఘట్ట పంచాయతీలు వందలాది ఇళ్లలోకి వరదనీరు వచ్చిచేరింది. అలాగే నదీ తీరం వెంబడి గట్టు కోతకు గురవుతుండటంతో మరింత ముంపు పరిస్థితి ఏర్పడింది. బాగమతి నది గాంజియానుంచి బకూచిచౌక్‌వరకూ ఈ నదికి వచ్చిన వరదలతో ఈప్రాంతాలన్నీ సతమతం అయ్యాయి. బాగమతి నదీనీటిమట్టం మరింతపెరిగినట్లు తేలిందని కాట్రా సర్కిల్ అధికారి మధుమిత కుమారి వెల్లడించారు. అందువల్లవెంటనే ఈప్రాంతాలన్నింటికీ పడవ లను పంపించినట్లు ఆమె తెలిపారు. తమిళ నాడులోని తీరప్రాంత జిల్లాలన్నింటికీ భారీ వర్షాల తాకిడి ఎక్కువ ఉంది. అలాగే చెన్నైలో కురుస్తున్న భారీ వర్షాలకు అనేకప్రాంతాల్లో నివాసితులు ఇళ్లు ఖాళీచేసి సురక్షితప్రాంతాలకు తరలివెళ్లారు. ఎప్పటికప్పుడు వరదపరిస్థితిని సమీక్షిస్తున్న వాతావరణశాఖ మరో మూడు రోజుల పాటు ఇవే పరిస్థితులు కొనసాగుతాయని అన్నారు. చెన్నైలో ఈ వారం మొత్తం విభిన్న వాతావరణ సూచనలు వచ్చాయి. ఒకమోసనతరునుంచి భారీ వర్షాలు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడా ప్రజలను భయాందోళనలకు గురిచేసాయి. చెన్నైనగరంలో ఉన్న 40 లోతట్టు ప్రాంతాల్లో ఉపద్రవ నివారణ చర్యలుచేపట్టామని



చెన్నై కమిషనర్ వెల్లడించారు. మోటార్ల సా యంతో నీటిని బయటకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇదే పరిస్థితి చెన్నై, ఇతర తమిళనాడు కోస్తాప్రాంతానికి మరో నాలుగు రోజులుపాటు కొనసాగుతుందని వాతా వరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# 98వార్డులో మహా రక్తదానశిబిరం

సింహాచలం జూలై14 ప్రభాతవార్త




నవయువసేవా సంఘం ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ సెంటర్, వైజాగ్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో స్థానిక ఆర్.ఆర్.ఫంక్షన్ హాల్ మహారక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం స్థానిక కార్పొరేటర్ పి.వి.నరసింహం, జనసేన నాయకులు పంచకర్ల సందీప్ సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ గంట్ల శ్రీనుబాబు పాల్గొన్నారు. సుమారు 250 మంది రక్తదానం చేశారని నవయువసేవా సంఘం సభ్యులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాథ పిల్లలు కల్కి 2898 ఏడి చిత్రం వీక్షణం

## జేసిఐ ఆధ్వర్యంలో ఉచిత ప్రదర్శన

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త




వారంతా అనాథ పిల్లలు రోజూ తరగతి గదిలో పాఠాలు చదువుకుంటారు. ఇక ఆదివారం వస్తే ఆటవిడుపు ఆగలు పాటలతో కాలక్షేపం అవుతుంది. కానీ ఒక నవ్వంద నంస్థ ముందుకు రావడంతో వందలాది మంది అనాథ పిల్లలకు ఉచిత సినిమా ప్రదర్శన జరిగింది. జేసిఐ (జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వైజాగ్ పోర్టు) అమిగోస్ ఆధ్వర్యంలో 120మంది అనాథలకు ఉచిత చలనచిత్ర ప్రదర్శనను తీసుకువెళ్లింది. ప్రభాస్ దీపిక పదుకొనె అమితాబ్ బచ్చన్ ముఖ్యపాత్రలో నటించిన కల్కి ఏడి చిత్రం మహాభారతంకు సంబంధించినది కావడం తెలిసిందే పిల్లలు కథలోని నీతి ఇంకా విలువల గురించి మరింత తెలుసుకోగలిగారు. ఈ మేరకు విశాఖ లోని రామాటాకీస్, జగదాంబ కాంప్లెక్స్ థియేటర్లలో ఆదివారం ఈ సినిమా ప్రదర్శించారు కాగా పిల్లలు ఈ సినిమా చూసేందుకు ఉత్సాహం చూపారు సినిమాలో తెలుసుకొని ఆనందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హాజరై పిల్లలతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాథలకు ఆహ్లాదకరమైన విద్యా వినోద అనుభవాన్ని అందించడానికి జేసీఐ వైజాగ్ పోర్ట్ అమిగోస్ కార్యక్రమాన్ని నిర్వహించడం పిల్లలు ఈ సినిమా నుంచి విలువైన పాఠాలను నేర్చుకోగలరని అన్నారు. ప్రెసిడెంట్ భార్గవ్ మహర్షి మాట్లాడుతూ గత 4ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్పాన్సర్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి సంతోష్ కుమార్, పూర్వ అధ్యక్షులు మాధురి సామినేని చంద్రమౌళి, సాయివర్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో మానవహక్కుల కౌన్సిల్ సేవలు ప్రశంసనీయం

## మహిళలపై దాడుల నివారణపై అవగాహన కల్పించాలి -విశాఖలో ఘనంగా కౌన్సిల్ రజతోత్సవ వేడుకలు : ఏపీ హైకోర్టు న్యాయమూర్తి యూ.దుర్గాప్రసాద్‌రావు

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త



సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నివారణకై మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు ప్రజలకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పిస్తూ అటువంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గడిచిన 25ఏళ్లుగా ప్రజలకు విస్తృత సేవలందించడం ప్రశంసనీయమని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి యు దుర్గాప్రసాద్‌రావు అన్నారు. విశాఖలో ఆదివారం ఓ హోటల్ మానవహక్కుల కౌన్సిల్ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ ఆర్థికంగా బలహీన పడిన ఎటువంటి ఆసరా లేని మహిళలను టార్గెట్ గా చేసుకొని కొంతమంది మహిళల టార్గెట్‌గా చేసుకొని కొంతమంది మహిళల ఆత్మా రవాణా హైతరించడానికి పాల్పడుతున్నారని ఈ విషయంలో జాగురుకతతో వ్యవహరించాలని కోరారు. చట్టాల పట్ల రాజ్యాంగం పట్ల అవగాహన కలిగివున్నప్పుడు ప్రజలకు మహిళలకు విద్యార్థులకు భరోసా నింపే విధంగా ఈ కార్యక్రమాలు ఉండాలని దీనికి సంబంధించి ప్రత్యేక గా టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి వారిని కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. తొలి వైస్ ఛాన్స్‌లర్ ప్రొ. వై.సత్యనారాయణ మాట్లాడుతూ 1999లో మానవహక్కుల కౌన్సిల్ స్థాపించారని ఈ కౌన్సిల్ 25ఏళ్ళ పూర్తియిన సందర్భంగా ఈవేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మానవహక్కుల కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్, మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రావు, ఏయూ డా.అంబేద్కర్ లా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.సీతామాణిక్యం విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చెవరా సత్యనారాయణ మాజీ జిల్లా న్యాయమూర్తి పోలీస్ కంప్లెంట్ అథారిటీ ఛైర్మన్ వరప్రసాద్‌రావు, హ్యూమన్ రైట్ కౌన్సిల్ కార్యదర్శి సభ్యులు ఎస్పీ రమణ, తెలంగాణ అధ్యక్షురాలు సుభాషిణీ, సామాజిక విశ్లేషకులు సనమూర్తి, వివిధ జిల్లాల కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులు కు బహుమతులు ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు.

# ఈమా ఆధ్వర్యంలో బీచ్ క్లీన్

## బీచ్ వాక్‌దాన్ చేపట్టిన ఈవెంట్ మేనేజర్లు -ఉత్సాహంగా పాల్గొన్న గీతం యువత

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త



ఈవెంట్ మేనేజర్ల అసోసియేషన్ ఈమా విశాఖ చాప్టర్ సారథ్యంలో బీచ్ క్లీన్ కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. ఆదివారం ఉదయం ఆర్కేబీచ్ నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న బీచ్ వరకు ఈవెంట్ మేనేజర్లు యాంకర్లు సింగర్లు, డాన్సర్లు, రోటరీ క్లబ్ ప్రతినిధులు బిజినెస్ నెట్వర్క్ ఆఫ్ ఇంటర్నేషనల్ సభ్యులు తమీరా స్కిన్ క్లినిక్ డాక్టర్లు వైజాగ్ వాలంటీర్స్ గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. జీవీఎంసీ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి ఈమా అధ్యక్ష కార్యదర్శులు సందీప్ కుమార్ షరీఫ్‌ఖాన్ సారథ్యం వహించారు. అంతకుముందు మొత్తం 200మంది సభ్యులు బీచ్‌వాక్ దాన్ చేపట్టారు. అనంతరం విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల గ్రౌండ్లో సభ్యులందరూ విద్యార్థులతో కలిసి జుంబా నృత్యాలు చేశారు. ఈకార్యక్రమంలో ఈమా కార్యవర్గ సభ్యులు సురేష్‌బాబు, జి ఎన్ రాజు, సంతోష్‌కుమార్, కామేష్ పోలారౌ, ఆశ పట్నాయక్, జగదీష్ తమీరా స్కిన్ క్లినిక్ డా.జ్యోతిస్వరూప్ రాంకోర్ సంస్థ ఉమేష్ ఈవెంట్ మేనేజర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దాడి రవికుమార్, సీనియర్ ఈవెంట్ మేనేజర్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీవారాహి అమ్మవార్ల నవరాత్రి మహోత్సవాలు

జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త



శ్రీసాయి శ్రీమేరుట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వ శ్రేయస్సు ను ఆకాంక్షిస్తూ లోకకళ్యాణార్థం సాయి దర్బార్ ప్రాంగ ణంలో భక్తివిశ్రద్ధలతో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న శ్రీవారాహి నవరాత్రి మహోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. శైవ ఆగమ సాంప్రదాయంలో మంగళధ్వని వేద మంత్రాలతో ఆలయ అర్చకుల భక్తుల సమక్షంలో యజ్ఞ దీపం వెలిగించి విఘ్నేశ్వర పూజను ఆచరించి సన్నిధిలో వేంచేసిఉన్న అనఘలక్ష్మి వారాహి రాజ శ్యామల అమ్మవార్లకు అభిషేకము నిర్వహించిన అనంతరం వెండి, నూతన వస్త్ర పుష్పమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించి కుంకుమార్చన అష్టోత్తర సహస్రనామార్చన పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. ఛైర్మన్ ప్రసన్న, కార్యదర్శి శ్రీనివాస సుబ్రహ్మణ్యశాస్త్రి, ట్రస్టీలు గ్రంధి రాజేష్, రామరాజు, ఈశ్వర్‌గుప్తా, స్వప్న, లత, రాజేశ్వరి, పద్మజా, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కొత్తశ్రేణి కెఎఫ్‌సి రోల్స్‌తో ఎప్పుడైనా, ఎక్కడైనా స్నాక్ చేయండి

## -కేవలం ఐఎన్ఆర్ 99తో

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

ఆకలి ఎక్కడైనా ఎప్పుడైనా దాడి చేయవచ్చు ఈక్షణాలలో ఏమి తినాలనే దాని గురించి తరచుగా గందరగోళం ఉంది. దీనికి సరైన పరిష్కారాన్ని అందించడం కెఎఫ్‌సి రోల్స్ కొత్త శ్రేణి కహీన్ భీ ఖావో మీరు ఎక్కడ ఉన్నా లేదా రోజులో ఏ సమయంలో ఉన్నా థాయ్ స్పైసీ, కొరియన్ టాంగీ, అమెరికన్ నాష్‌విల్లే ఇండియన్ తందూరి అద్భుతమైన 5రుచుల శ్రేణి నుంచి ఎంచుకోండి.భిన్నమైన వాటికొసంఒ వెతుకు తున్నట్లయితే కెఎఫ్‌సి ఫింగర్ లిక్కిన్‌మంచి రుచితో కిమ్చి వంటి కొరియన్ రుచులను మిళితం చేసే టాంగీ రోల్ ని కొరుకుకొండి ఇంటికి కొంచెం దగ్గరగా ఉండే వారికి కావలసిన రుచుల కసం ఇండియ తందూరీ రోల్, ఇండియన్ స్పైసీ వెజ్‌రోల్ ఉన్నాయి. ఇప్పుడు ఆకలితో ఉన్నప్పుడు గందరగోళం లేదు కొత్త కెఎఫ్‌సి రోల్స్ శ్రేణితో రోలింగ్ పొందండి అన్ని కెఎఫ్‌సి రెస్టారెంట్లలో డైన్ ఇన్ టేకావే కోసం ఆర్డర్ చేయడం ద్వారా సరికొత్త సౌకర్యవంతమైన కెఎఫ్‌సి యాప్ ద్వారా లేదావెబ్‌సైట్‌లో హెచ్‌టిటిపిఎస్://ఆన్‌లైన్.కెఎఫ్‌సి.కో.ఇన్/ ఆనందించండి..



# అపూర్వ కలయిక

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

అక్కడ చిరునవ్వుల పొంగిపోర్లాయి ఒరేయ్ ఒసేయ్ అనుకుంటూ చిన్ననిటి జ్ఞాపకాలన్ని గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నందీ అవార్డు గ్రహీత మీగడ రామలింగ స్వామి అనాటి ఎన్‌సిసి మాస్టార్ భగవాన్ ని ఘనంగా సత్కరించారు. నగరంలోని డాక్టర్ వీఎస్ కృష్ణా కళాశాలలో 1986-1991మధ్య చదువుకున్న వాళ్లంతా ఆదివారం సాగర్‌నగర్‌లోని బేలీఫ్ రెస్టారెంట్‌లో కలుసుకుని ఆనందంగా గడిపారు. సమాజానికి కొంతైనా సేవ చేసేందుకు నిర్ణయించుకున్నారు. బైరెడి పోతనరెడ్డి, జిఎస్‌ఆర్ శ్రీనివాస్, గిరి నాగమణి, మాధవి తదితరులు సుమారు 50మంది పూర్వ విద్యార్థుల కలయికతో ఆ ప్రాంతమంతా సమ్మేళనంగా సాగింది. ఆట పాటలతో రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

# పరగడుపున టీ, కాఫీ తాగటం అనర్థమే!

## 'సోషల్ మీడియా'లో రాజేంద్రపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.మనోజ్ఞ

కొయ్యూరు, జూలై14, ప్రభాతవార్త



పరగడుపున టీ,కాఫీ త్రాగటం ఆరోగ్యానికి అనర్థమేనని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డా.మనోజ్ఞ చెబుతున్నారు. గతకొంత కాలంగా సోషల్ మీడియా ద్వారా డా.మనోజ్ఞ నూతన ఆరోగ్యచిట్కాలు వల్లిస్తున్న విషయం విధితమే. ఇందులోభాగంగా తాజాగా డా.మనోజ్ఞ టీ,కాఫీ ప్రియులకు సంభంధించి ఇలా చెప్పారు. పరగడుపున టీ త్రాగటం వల్ల సాధారణంగా మనిషి లో ఉండే జీర్ణశక్తి లోపించి, తద్వారా తిన్నఆహారపదార్థాలు జీర్ణంకాక అజీర్తి, గుండెల్లోమంట, గ్యాస్టిక్ సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. అలాగే పరగడుపున కాఫీ త్రాగటం వల్ల ఇబ్బందేనన్నారు. కాఫీ అనేది ఒక నేచురల్ డయోరిటిక్ అని, కాఫీ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎక్కువగా యూరిన్‌అయి, వంట్లో ఉండే నీరు వృథాగా బయటకు పోయి, డీహైడ్రేట్ అయి, నీరశం వస్తుందని చెబుతున్నారు. అయితే తప్పక కాఫీ,టీ త్రాగదలిచిన వారు ముందుగా ఒకగ్లాస్‌నీరు త్రాగిన తరువాత టీగాని, కాఫీగాని త్రాగాలని, ఇలా నీళ్ల ముందుగా త్రాగడం వల్ల డీహైడ్రేషన్, గ్యాస్టిక్ సమస్యలను కొంతలోకొంత తగ్గించవచ్చునని డా.మనోజ్ఞఅభిప్రాయపడ్డారు.

# విజ్ఞానంతోపాటు వినోదం అందించడమే లక్ష్యం

## కొయ్యూరు బాలుర ఆశ్రమ పాఠశాలలో 'ఐయామ్ కలాం' చిత్రప్రదర్శన

కొయ్యూరు, జూలై14, ప్రభాతవార్త



శెలవుదినాల్లో విద్యార్థులు ఆశ్రమ పాఠశాలలను వీడి ఇళ్లకు వెళ్లకుండా నిరోధించే ఉద్దేశ్యంతో ఐటిడిఏ అధికారులు ప్రయోగాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సెలవు దినాల్లో విద్యార్థులకు విజ్ఞానంతోపాటు వినోదం అందించే చలనచిత్రాలను ప్రదర్శించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈనెల14 ఆదివారం మండల కేంద్రంలోని కొయ్యూరు బాలుర ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు 'ఐయామ్‌కలాం' చలనచిత్రం ప్రదర్శించారు. ఈ చలనచిత్రాన్ని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా, ఆతృతగా తిలకించారు. శెలవు దినాల్లో విద్యార్థులు ఇళ్లబాట పట్టకుండా ఐటిడిఏ అధికారులు శ్రీకారం చుట్టిన ఈ వినూత్న కార్యక్రమం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# ఉచిత మోకాళ్ళ నొప్పులపై అవగాహన

జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త



మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పది గంటల నుండి నగరంలోని ఎర్నిమాంబ కళ్యాణమండపంలో ఉచిత మోకాళ్ళ నొప్పుల నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఛీఫ్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ శ్రీధర్ గంగవరపు, కన్సల్టెంట్ అండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎన్‌వియస్ వినయ్ సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్‌కుమార్ ఈ క్యాంపు పెట్టడానికి ముఖ్యకారణం మోకాళ్ళకు సంబంధించి అనేక సందేహాలను నివృత్తి చేయడానికి, రోగి ఈ ఆర్థరైటిస్ సమస్య నుంచి ముందుగానే తెల్సుకుని బయటపడటానికి, మెడికేషన్ కన్నా ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తే ఇటువంటి నొప్పుల బారి నుండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగలరనేది పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పల్లా శ్రీనవాస్‌రావు,నార్త్ షిర్డీసాయి టెంపుల్ ఛీఫ్ సెక్రటరీ, ఆనంద్‌మార్గ్ చిల్డ్రన్ హమ్ ఛైర్మన్ ఆర్ పాత్రో, సౌత్ ఇండియన్ కాఉ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ ఒబ్బిన సన్యాసినాయుడు ఎంఎస్‌వి హెల్పింగ్ హ్యాండ్స్‌ఫౌండర్ ప్రదీప్, భవన నిర్మాణ కార్మిక సేవా సంఘం అధ్యక్షుడు అప్పారావు, శాంతి బలహీనవర్గాల సేవా సంఘం అధ్యక్షుడు ఒమ్మిన పైడిరాజు, సిఐలు అరుణ్, నూకరత్నం, అప్పలకొండ, నాగమణి పాల్గొన్నారు.

# మానవ హక్కుల రక్షణ మండలి ప్రధాన కార్యదర్శిగా మామిడి

ఆనందపురం, జూలై 14, ప్రభాతవార్త



మండలంలోని లొడగలవానిపాలెం గ్రామానికి చెందిన మామిడి ఉదయ్‌శంకర్ జాతీయ మానవ హక్కుల రక్షణ మండలి ప్రతినిధిగా నియమితుల య్యారు. ఈమేరకు మామిడి ఉదయ్ శంకర్ను రాష్ట్ర ప్రజా సంబంభందాల విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మండలి జాతీయ అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మామిడి ఉదయ్‌శంకర్ మాట్లాడుతూ అన్ని రంగాలోనూ మానవ హక్కులు హరించబడుతున్నాయని చెప్పారు. ఎక్కడైనా మానవ హక్కులకు భంగం వాటిల్లుతున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే బాధితులు తరపున పోరాడుతామని చెప్పారు.

# ఇసుకతోట రామాలయం వీధిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

## జాబితా తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు -వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు

మధువాడ, జూలై 14, ప్రభావార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పట్టణ ఆరోగ్య కేంద్రము ఇసుకతోట రామాలయం వీధి ని సందర్శించి అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అడల్ట్ బిసిజివాక్సిన్ సెషన్ ప్లానింగ్ లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పుల సూచనలు చేశారు. అదేవిధంగా ఎనిమియా మీద ఏఎన్ఎంఎస్, ఆశా కార్యకర్తలు సూపర్ వైజర్స్ ను లబ్దిదారులను గుర్తించి ప్రతీ గర్భిణీ స్త్రీ కు ఐరన్ మాత్రలు అందజేయాలని తెలిపారు. ఆశా కార్యకర్తలకు, వైద్యాధికారులకు సాదారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సి సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా స్టాప్ డయేరియా ప్రోగ్రాం అవగహన కార్యక్రమాలు చేపట్టాలని, రాబోయే వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని తెలియజేశారు. పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఇంటిచుట్టుపక్కల ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి, టైర్‌లలో కొబ్బరి బొండాలలో,ఇంటిలో ఫ్రిడ్జి వెనుక బాగాన వాటర్ హెడ్ ట్యాంక్‌స లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. పూల కుండీలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు లార్వా పెరుగుతుందని కనుక పరిసర ప్రాంతాన్ని కూడా డ్రై డే ఫ్రై డే పాటించాలని ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అవగాహన కలగజేశారు. కేంద్ర వైద్యులు, నాగభూషణం ఎంపిహెచ్‌ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చీ

ఆరిలోవ, జూలై 14, ప్రభాతవార్త



నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టి న సిపి శంఖబ్రత బాగ్చీని ఆదివారం ఆరిలోవ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరిలోవ స్టేషన్ పరిధిలోగల శివారు ప్రాంతా లను, నిర్మానుష్య ప్రాంతా లను నేరుగా వెళ్ళి పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో ఏటువంటి అసాంఘిక కార్యకాలాపాలు జరుగకుండా తీసు కోవల్సిన చర్యలను పరిశీలించి పెట్రోలింగ్ పార్టీ లను ఏర్పాటు చేయాలనీ, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, అవసరం మేరకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. విధులలో ఎటువంటి అధికార దుర్వినియాగానికి పాల్పడిన కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహిం చరాదని తెలియజేశారు. అనంతరం ముఖ్యమైన ఫైల్‌ను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరి తగతిన పరిష్కారించాలని, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పోలీసులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# కావ్యకు ఎమ్మెల్యే వంశీకృష్ణ అభినందనలు

ఆరిలోవ, జూలై 14, ప్రభాతవార్త



చినగదిలి ప్రాంతానికి చెందిన జిబ్బిడి కావ్య ఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు సాధించి ఈ ప్రాంతంలో అగ్రగామిగా నిలవడంతో పాటు పంజాబ్ ఐఐటీలో మంచి పోటి ఉన్న ఎయిర్ స్పేస్ ఇంజనీరింగ్ సీటును సాధించి అందరు మన్ననలు అందుకుంది. మద్దిల పాలెం ఎస్‌వికే జూనియర్ కళాశాలలో చదువుకున్న కావ్య ఐఐటీలో సీట్ సాధించినందుకు గాను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదివారం ఉదయం ఆమెను, తల్లిదండ్రులను అభినందించారు.

# వివిధ శస్త్ర చికిత్సలు, ఆధునిక చికిత్స విధానాలపై సదస్సు

## -ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త




విశాఖ జిల్లా శాఖ నందలి హోమియో వైద్యులు ఈ దినము సిరిపురం నందలి భాయ్‌హాల్ నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమములో ప్రముఖ ఆర్థపెడిక్ సర్జన్, విశాఖ నీ క్లినిక్ అధినేత డాక్టర్ వివి రాజశేఖర్ మోకాలుకు సంబంధించిన సమస్యల గుర్చి వివిధ శాస్త్ర చికిత్సలు, ఆధునిక చికిత్స విధానాలను వివరించి సమా వేశంలో తదుపరి ఆంశంగా మనహోమియో వైద్యులు డాక్టర్ శీతల్ మదన్ చే మోకాలు బాధలకు తగినహోమియో చికిత్యలు వాటి వైద్య విధానలు బోధించారు. సభకు విశాఖ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పి రఘువేంద్రరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సంస్థ జాతీయ ఉప కార్యదర్శి డా.రాజా శ్రీకాంత్ కార్యక్రమాన్ని నిర్వహించగా డా.ఎస్.శ్రీనివాస్ డా.జగదాద్రి డా.సుధాకర్, కడా. జగన్నాథ రావు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరం విజయవంతం

-మధురవాడ, జూలై 14, ప్రభాతవార్త




చుక్క యాదగిరి రెడ్డి, చాట్ల బాబురావు రెడ్డి ఆధ్వర్యంలో దొండపర్తి రామాలయం అర్చి దారిలో గల బాల త్రిపుర సుందరి సమాజం క్లబ్బులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు, వీడెంటల్ వారు పళ్లను మ్యాక్సీవిజన్ ఐ హాస్పిటల్, అక్షయ ఆసుపత్రి లో డాక్టర్లు వివిధ రోగులను పరీక్షించి పళ్ళు, కళ్ళు ఎముకలు వివిధ సమస్యలకు సంబంధించి పరీక్షలు చేశారు. బీపీ షుగర్ తదితర పరీక్షలు చేశారు. ఈకార్యక్రమంలో డా. సురేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాథులైన వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయోరియా లకు సంబందించి తగిన జాగ్రత్తలు సూచనలు తెలిపారు. దీనిలో క్లబ్ మెంబర్లు, వి డెంటల్ డైరెక్టర్ కెఎం కె.రమేష్ అక్షయ హాస్పిటల్ స్టాఫ్ టీ ప్రభాత శ్వాస మేనేజరు పిఎస్ ఆర్ మూర్తి పి సూరిబాబు, పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచున చింతూరు వద్ద శబరి వంతెన!

## గ్రానైట్ రవాణా ఒరిస్సా టూ తెలంగాణ వయా ఎపి -పరిమితికి మించిన బరువులు-పాతవంతెనలకు మొదలైన పగుళ్ళు -వయస్సు మీదపడ్డ శబరి వంతెన శ్రేయస్కరమేనా?

చింతూరు, జూన్ 14, ప్రభాతవార్త




చింతూరు వద్ద శబరినదిపై 1973లో నిర్మించిన వంతెన ప్రమాదపుటంచుల్లో చిక్కుకుంది. వంతెన నిర్మాణం పూర్తి అయ్యి దాదాపు 50 సం.లు దాటింది.వయస్సు మీదపడ్డ శబరి వంతెన శ్రేయస్కరమేనా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.ఈ వంతెనపై నుంచి పరిమితి కి మించిన బరువులతో భారీ ట్రాలీ వాహనాలు గ్రానైట్ రాళ్ళతో తిరుగుతుండటంతో వంతెన పరిస్థితి రోజు రోజుకు దిగజారటంతో పాటు ఎన్ని మరమత్తులు చేసినా పగుళ్ళ ఏర్పడుతూనే ఉన్నాయి.వంతెన అప్రోచ్ లో ఉన్న రెండు వైపుల రోడ్డు తుక్కు తుక్కు అవ్వగా వంతెన ప్రారంభంలో ఉన్న మరో చిన్న వంతెనకు ఇరువైపుల బిటిరోడ్డు దిగిపోయిన దృశ్యం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది.అయినా దీనిపై స్పందించి పట్టించుకున్న అధికారి లేదు.ఒకవేళ వంతెన కూలిపోతే రావాణా సౌకర్యం ఆగమ్య గోచరమే.వంతెన పైన ఎక్స్‌పెన్షన్ జాయింట్‌లతో పాటు గెడ్డర్లపై ఉన్న స్లాబు సైతం మద్యలో గుండ్రంగా పగుళ్ళు ఇచ్చింది అంటె దీనికి అర్దం ఎంటో సంబంధిత అధికారులకే తెలియాలి.ఇక అసలు విషయానికి వస్తె వెంకిపెండ్లి సుబ్బిచావుకు వచ్చిందని అక్కడక్కడ అప్పుడప్పుడు మనం సమేత వింటూ ఉంటాం. ఇది అచ్చం అచ్చుగుద్దినట్టు అలాంటిదె. ఒకప్పటి ఖమ్మం జిల్లా,ఆతరువాత తూర్పుగోదావరి జిల్లా, ఇప్పుడు ఎయస్‌ఆర్ జిల్లా ఆ తరువాత ఏజిల్లానో చెప్పలేని చింతూరు మండలం ఒరిస్సా-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులకు కేవలం 8కిలోమీటర్ల దూరంలో ఉంది.ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లా మోటు తాలుకా కేంద్రానికి 18కిలోమీటర్ల దూరంలో పేట అనే గ్రామం వద్ద గ్రానైట్ క్వారీని ఒకరు తెలంగాణా నుంచి మరోకరు ఆంధ్రా నుంచి సుమారు 50సం॥లపాటు లీజుకు తీసుకున్నారు.అక్కడ క్వారీ నుండి గ్రానైట్ రాళ్ళను తీసి పెద్ద పెద్ద రాళ్ళను ట్రాలీల్లో తెలంగాణాలోని ఖమ్మం,ముదిగొండ, వరంగల్ అక్కడ నుండి మళ్ళీ కాకినాడ పోర్టు,అక్కడి నుండి విదేశాలకు భారీ ఎత్తున తరలిస్తున్నారు.తద్వారా కోట్ల రూపాయాల లాభాలను ఆర్జిస్తున్నారు.అది వారి వ్యాపారం.వారి ఇష్టం.మరి మనకేంటా నష్టం? అంటె చింతూరు మండలం కల్లేరు వద్ద ఎపి ప్రభుత్వం గత 10సం॥ల క్రితం ఒరిస్సాలోని మోటు,తూర్పుగోదావరి(అప్పటి) జిల్లా చింతూరు మండలం కల్లేరు వద్ద సుమారు రూ॥14కోట్లతో సీలేరునదిపై వంతెన నిర్మాణం చేసింది.దాంతో రెండు రాష్ట్రాల మద్య రవాణా సౌకర్యం విపరీతంగా పెరగటంతో పాటు వందలాది కిలోమీటర్ల దూరం తగ్గింది.వంతెన నిర్మాణంతో క్వారీ నిర్వాహకులకు కాలం కలిసి వచ్చింది.పేట నుండి గ్రానైట్ లారీలు సీలేరు వంతెనను దాటి చింతూరు వద్ద శబరి వంతెనను దాటి భద్రాచలం వద్ద తెలంగాణాలోకి ప్రవేసిస్తున్నాయి. అయితె ఇక్కడే చిన్న కిటుకు వచ్చి పడింది. భారీ ట్రాలీలు,ఆపై అనుమతికి మించిన బరువు,అధిక వేగం కారణంగా చింతూరు వద్ద శబరి వంతెనపై గడ్డర్లపై ఉన్న స్లాబుల మద్య (ఎక్స్‌పెన్షన్ జాయింట్స్) గ్యాప్స్ ఏర్పడి పగిలిపోతున్నాయి. వంతెనపై నడిచే పశువుల, లేదా మనుషులు అమాంతం ఆ గ్యాపుల్లో నుండి నదిలోకి జారిపోయే పరిస్థితి వచ్చింది.దానిపై గతంలో ప్రభాతవార్త శబరి వంతెనపై పొంచి ఉన్న ప్రమాదం అని కథనం ప్రచురిచటంతో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి స్పందించి సంబంధిత అధికారులను మరమత్తులు చేయాలని ఆదేశించటంతో ఆర్‌అండ్‌బి అధికారులు పరిస్థితిని చక్కదిద్దారు. అయినా ఉపయోగం లేదు.మళ్ళీ మొదటికి రావటంతో పాటు పరిస్థితి గతంకంటె ఇబ్బంది కరంగా మారింది. అయినా గ్రానైట్ లారీలు ఆగలేదు. మళ్ళీ వేరు వేరు ప్రాంతాల్లో పగుళ్ళు మొదలై ప్రమాదం ముంచు కొస్తుంది. ఇది ఒకవిధమైన నష్టం అయితె గ్రానైట్ లారీల కారణంగా, అధిక బరువు కారణంగా శబరి వంతెనను ఆనుకోని ఎప్పుడో 1973కు ముందు నిర్మించిన అప్రోచ్ వంతెన కూలటానికి సిద్దంగా ఉంది .2006 వరదల్లో ఈ వంతెన తీవ్రంగా దెబ్బతింటె మరమత్తులు చేశారు.2022 వరదలకు వంతెన రెండు వైపుల రోడ్డు, మట్టి, కాంక్రీట్ కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అయితె ఈ వంతెన పై నుండి భారీ బరువులతో ట్రాలీ లారీలు వెళ్ళుతుండటంతో వంతెన రోజు రోజుకు కుంగిపోతుంది. ఈ విషయం వంతెనపై కుంగిపోతున్నట్టు స్పష్టంగా కనపడుతుంది.ఇప్పటికే స్లాబ్ పెచ్చులు ఊడిపోయి దర్శనమిస్తుంది.ఒక వైపు స్లాబులోని రాడ్లు బయటకు కనిపిస్తున్నాయి.వంతెన క్రింద భాగం భయం కరంగా ఉంది.వరదలకు కోతలకు గురై ఉంది.అలాంటి వంతెనపై ఇలాంటి భారీ బరువులు తరలిస్తె వంతెన కూలిపోతె రవాణా సౌకర్యం దెబ్బతిని ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడాలి.ఇది శబరి నదిపై ఉన్న పెద్ద వంతెనకు ముందు ఉన్న అప్రోచ్‌రోడ్డుపై ఉన్న వంతెన పరిస్థితి.ఇక శబరి వంతెనపై అయితె పరిస్థితి మరింత దారుణంగా ఉంది.భారీ వాహనాలు ముఖ్యంగా గ్రానైట్ లారీలు వెళ్ళేటప్పుడు పెద్ద పెద్ద శబ్దాలు రావటం, వంతెన వైబ్రేషన్ కూడా ఎక్కువగా వస్తుంది.ఈ వంతెన నుండి యన్.హెచ్.30 యన్.హెచ్ 326 మధ్య కేవలం దూరం 1.5కిలోమీటర్లు మాత్రమే. రెండు జాతీయ రహదారులను,మూడు రాష్ట్రాలను కలిపే ఈ వంతెన పటిష్టతపై పరీక్షలు నిర్వహించాలి. వంతెన వయస్సును దృష్టిలో పెట్టుకోని మరో వంతెన మంజూరుకు ప్రయత్నం చేయాలి. లేకుంటె వంతెన పరిస్థితి ప్రమాపుటంచుల్లో ఉన్నట్టె. వెంకి పెండ్లి అంటె గ్రానైట్ వ్యాపారులది, సుబ్బిచావు అంటె వంతెన కూలిపోతె ఇబ్బంది పడబోయే ప్రజలది.మరి అధికారులు చర్యలు తీసుకోని కట్టడి చేస్తారా?.లేక వంతెన కూలిపోయేవరకు చేతులు ముడుచుకోని వేచి చూస్తారా? అనేది అధికారుల ఇష్టా ఇష్టాల పై ఆధారపడి ఉంటుంది. వంతెన యదార్ధ పరిస్థితిపై ఉన్న విషయాన్ని ఉన్నట్టుగా విషయం పాఠకులకు, ప్రజలకు, అధికారులకు అర్ధం అయ్యేలా పక్కా ఫోటోలతో ప్రభాతవార్త చింతూరు నుంచి వెలుగులోకి తెచ్చి ప్రచురించింది. ఆ తరువాత ఏమిటా అన్నది అధికారులే తేల్చాలి. మా కర్తవ్యం మేము పూర్తి చేశామని భావిస్తున్నాం. ఇక ఎవరి కర్తవ్యం మిగిలిఉందో వారి కర్తవ్యాన్ని వాళ్ళు నిర్వర్తించి ఎటువంటి ప్రమాదం, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన భాధ్యత అధికారులపై ఉందని ప్రభాతవార్త కోరుకుంటుంది.



మండంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాలలో బికెఆర్ స్టీల్స్ కంపెనీ పాఠశాలకు అవసరమైన ప్రింటర్ను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యయులు రోమర్ ప్రింటర్ బహుకరించిన బికెఆర్ స్టిల్స్ ఇందుకు సహకరించిన గ్రామ ఉపసర్పంచ్ కంచరావు శ్రీను కి ఫణికిరణ్ పీయస్ ఉపాధ్యాయునికి పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలిపారు.
( ఆనందపురం, ప్రభాతవార్త)

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 15 జూలై, 2024




## మోదకొండమ్మకు పోటెత్తిన భక్తులు

- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ



9లో



### విశేషంగా స్వర్ణపుష్పార్చన

సింహాచలం, జూలై 14 ప్రభాతవార్త :

శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారికి ఆదివారం స్వర్ణపుష్పార్చన విశేషంగా జరిగింది. ఉదయం ఏడు గంటలకు ఆలయ కల్యాణ మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజ స్వామి శ్రీదేవి,భూదేవిను వేంజేపచేశారు. 108 స్వర్ణసెంపెంగపుష్పాలతో అర్చకులు స్వామికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. విశేషంగా హారతులు అందజేశారు. పూజలో పాల్గొన్న ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం ,శేషవస్త్రాలును అందజేశారు. ఆలయ ఇన్‌చార్జ్ ప్రధానార్చకులు ఇరగవరపు రమణాచార్యులు తదితరలు ఈ పూజ నిర్వహించారు.

## సమాజ సేవలో రోటరీ వైజాగ్ కపుల్స్ క్లబ్

కొత్త బృందాన్ని అభినందించిన విశాఖ ఎంపి శ్రీభరత్




8లో

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి పాలన

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



8లో

## రామచంద్రమ్మ వారికి..
## ఎమ్మెల్యే సుందరపు విజయ్ పూజలు



8లో

## క్రీస్ట్ చర్చిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ఘన సన్మానం



8లో

## ఘనంగా గీతం వర్సిటీ స్నాతకోత్సవం

- 1218 మంది గ్రాడ్యుయేట్లకి పట్టాలు అందజేత



6లో

## ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి శంఖబ్రత బాగ్చి



8లో

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఆధ్వర్యంలో...

## 129 వ ఉచిత కంటి వైద్యశిబిరం

- 450 మందికి పైగా కంటి పరీక్షలు



8లో

## పోలీసులు ఆత్మస్థైర్యంతో పనిచేయాలి

-కానిస్టేబుల్‌పై యువకుడి దాడి- సెవెన్ హిల్స్ హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించిన హోంమంత్రి అనిత



8లో



## జివిఎంసిలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- అదనపు కమిషనర్ కెఎస్ విశ్వనాథన్

8లో

## ఏపిలో పెట్టుబడి వెల్లువ

- ఆసక్తి చూపుతున్న అంతర్జాతీయ సంస్థలు
- వెల్లడించిన మాజీమంత్రి కిడారి శ్రావణ్‌కుమార్



9లో

## మడుతూరులో విజయోత్సవ ర్యాలీ

జనసేన వీర మహిళ త్రివేణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ్‌కు ఘన స్వాగతం



9లో

# ఏజెన్సీలో భారీ వర్షాలు



- పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం
- నీట మునిగిన వరి నారు మడులు

8లో

# ప్రమాదపుటంచున చింతూరు వద్ద శబరి వంతెన!



- విచ్చలవిడిగా గ్రానైట్ రవాణా...
ఒడిశా టూ తెలంగాణ వయా ఏపి -
పరిమితికి మించిన బరువులతో లారీల రాకపోకలు
-పాత వంతెనలకు మొదలైన పగుళ్ళు - వయస్సు మీదపడ్డ శబరి వంతెన శ్రేయస్కరమేనా?

6లో

# సెవెన్ హిల్స్‌ను కొనుగోలు చేసిన ఎంజీఎం హెల్త్‌కేర్

ఆరిలోవ, జూలై 14, ప్రభాతవార్త

ప్రఖ్యాత మల్టీ-స్పెషాలిటీ క్వాటర్నరీ-కేర్ గ్రూప్, ఎంజీఎం కార్పొరేట్ ఇన్‌స్టెన్సీస్ రిజల్యూషన్ ప్రక్రియలో సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సెవెన్‌హిల్స్ హాస్పటల్ కొనుగోలు చేసినట్టు ప్రకటించింది. ఈ కొనుగోలుతో, ఎంజీఎం హెల్త్‌కేర్ గ్రూప్ మొదటి ఆసుపత్రిని ప్రారంభించిన 5 సంవత్సరాలు స్వల్ప వ్యవధిలో 1000 కంటే ఎక్కువ పడకల మైలురాయిని సాధించింది. కొనుగోలు గురించి వ్యాఖ్యానిస్తూ డాక్టర్ ప్రశాంత్ రాజగోపాలన్, డైరెక్టర్, ఎంజీఎం హెల్త్‌కేర్ ఇలా అన్నారు. ఎంజీఎం హెల్త్‌కేర్, సెవెన్‌హిల్స్ ఆసుపత్రిని వ్యూహాత్మకంగా కొనుగోలు చేయడం వెన్నె వెలుపల కూడా మా ఉనికిని విస్తరించాలనే మా ప్రయత్నాన్ని, మరియు నాణ్యమైన, సరసమైన వ్యక్తికేంద్రీకృత ఆరోగ్య సంరక్షణను అందించాలనే మా లక్ష్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తున్నాయన్నారు. వైజాగ్‌లో గొప్ప వారసత్వం కలిగిన గౌరవ నీయ సంస్థ అయిన సెవెన్‌హిల్స్‌తో భాగస్వామ్యం ద్వారా, మేము వైజాగ్‌తో పాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని రోగులకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# ఏపీఎల్ ఛాంపియన్స్ వైజాగ్ వారియర్స్‌కు 10 లక్షల నజరానా

ఆరిలోవ, జూలై 14, ప్రభాతవార్త

ఆంధ్రా ప్రీమియర్ లీగ్ 2024లో వైజాగ్ వారియర్స్ ఛాంపియన్స్ టైటిల్స్ కైవసం చేసుకుంది. విశాఖలో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్‌లో వైజాగ్ వారియర్స్ ఉత్తరాంధ్ర లయన్స్‌తో తలపడింది. మొదట బ్యాటింగ్ చేసిన వైజాగ్ వారియర్స్ 190 పరుగులు సవాలు లక్ష్యాన్ని నిర్దేశించింది. ధీటైన ప్రయత్నం చేసినప్పటికీ, ఉత్తరాంధ్ర లయన్స్ 16.3 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటైంది. దీంతో వైజాగ్ వారియర్స్ సహ- యజమాని, లైఫ్‌స్పాన్ యజమాని డా. నరేంద్రరామ్ వారి అద్భుతమైన ప్రదర్శనకు ప్రశంసగా ప్రత్యేకంగా జట్టుకు రూ.10 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్రరామ్ తన ఆనందాన్ని వ్యక్తం చేసి వైజాగ్ వారియర్స్ జట్టు సభ్యులకు, క్రీడా సిబ్బందికి, మీడియా, స్పాన్సర్లకు అభినందనలు తెలిపారు.

## ఏపీఎల్ సీజన్3 విజేతలకు లక్ష నగదు బహుమతి



జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త

మనలోని ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాన్సీ, నిత్యాజాన్సీ పేర్కొన్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ 3 (2024) విజేతగా నిలిచిన ఆరెంజ్ ఆర్మీ, పర్పుల్ క్యాప్ విజేతలు ప్రత్యేకంగా అభినందించారు. ఆరెంజ్ క్యాప్ విన్నర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టోర్నమెంట్ దక్కించుకున్న కె.అశ్విన్ హెబ్బార్ కు లక్ష రూపాయల బహుమతి, పర్పుల్ క్యాప్ విన్నర్ సుదర్శన్ కొండ వండ్లకు లక్ష రూపాయల బహుమతి సన్ ఇనిస్టిట్యూట్ ద్వారా అందజేసారు. విశాఖలోని క్రీడాకారులకు కొదువలేదని, చదువుతోపాటు క్రీడలను సైతం ఛాలెంజ్‌గా తీసుకోవాలని కోరారు. చదువుతోపాటు క్రీడలు, సామాజిక అంశాలు, వ్యక్తిగత అభివృద్ధిపై తామెప్పుడు ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.

# అత్యంత వైభవంగా కళాభారతిలో రుక్మిణి కళ్యాణం

### -26,27,28 తేదీల్లో హరికథ ఉత్సవాలు



జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త

నారాయణ తీర్థుల స్వామి వారి జయంతి సందర్భంగా తరంగాలు అన్ని కృష్ణుడిపై ఉండటంవల్ల రుక్మిణి కళ్యాణం మహోత్సవం వైదిక సంప్రదాయ బద్ధంగా అత్యంత వైభవంగా కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. అర్చకస్వాములు, రుక్మిణి కళ్యాణ మహోత్సవాన్ని చూసినంత మాత్రాన పెళ్ళికాని వారికి పెళ్ళి అవుతుందన్నారు. సద్గురు శ్రీనారాయణ తీర్థ విరచిత శ్రీకృష్ణలీలాతరంగిణిలో ద్వాదశ తరంగాల రుక్మిణి కళ్యాణము నుండి కొన్ని గానము చేసి వైదిక ప్రక్రియను అనుసంధానం చేస్తున్న 200ల సంవత్సరాలుగా కొనసాగుతున్న విశిష్ట సంప్రదాయమును ఈ రోజున కళాభారతిలో నిర్వహించారు. కళాభారతి కార్యదర్శి డా.రాంబాబు కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈనెల 26,27,28 మూడురోజులు హరికథ ఉత్సవాలు ఉంటాయని, ప్రముఖ హరికథ కళాకారులు తెనాలి, గుంటూరునెల్లూరు నుంచి వచ్చి ఈ మూడు హరికథలు చెప్పనున్నారని తెలిపారు. ఆగస్టు 24 నుంచి 29వరకు 6 రోజులు జాతీయపురస్కారసభ, సంగీత, నృత్యనాటకోత్స వాలు ఉంటాయని 2024కి గాను 94 సంవత్సరాల కారెనెట్ విద్వాంసులు పద్మశ్రీ ఎకెసి నటరాజన్ 'నాదవిద్య భారతి' బిరుదు ప్రదానంతో, స్వర్ణకమలంతో సత్కరించనున్నామన్నారు. అన్ని రోజులు అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

# సురక్షిత నీటిని త్రాగాలి : సర్పంచ్ గొల్లపూడి రమణి

రాజవొమ్మంగి, జూలై 14, ప్రభాతవార్త



ప్రజలందరూ సురక్షిత నీటిని త్రాగాలని రాజ వొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి అన్నారు. ఆదివారం రాజ వొమ్మంగి జయలక్ష్మి పంక్షన్‌హాల్ సమీపంలోని వేటిపంపు మరమ్మత్తులకు గురైతే వెంటనే వినియోగంలోకి తెచ్చారు. వర్షాలు కురు స్తున్న రీత్యా కలుషితమైన నీటిని త్రాగరాదు. పంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడితే తనకు తెలపాలన్నారు. సర్పంచ్ గొల్లపూడి రమణి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన మోహన్, మదిపల్లి శ్రీనె, వరదా సత్తిబాబు, అయినపల్లి యోహాన్, వర్సుమెంబర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


# ప్రజల ఆశలు ఆకాంక్షలు అందుకునే దిశగా కూటమి పాలన

**విశాఖ ఉక్కును కాపాడుకున్నాం -వైసీపీ భూ కబ్జాలపై విశాఖ ఫైల్స్ విడుదల చేస్తాం -సింహాచలం బిఆర్‌టిఎస్ బాధితులకు అండగా ఉంటాం : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీ ఇచ్చిన విధంగానే అయిదు దస్త్రాలపై సంతకాలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నామని చెప్పారు. ఎంపిపి కాలనీలోని తన నివాసంలో ఆదివారం జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఆయదేళ్లుగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ జరగక నిస్పృహతో ఉన్న యువతకు భవిష్యత్తు పై భరోసా కల్పించేలా 16, 347పోస్టుల తో మెగా డీఎస్సీ ప్రకటించామని సామాన్యులను సైతం భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. అన్నమాట ప్రకారం పెంచిన పెన్షన్ ఎరియర్స్‌తో కలిపి జూలై లో రూ.7వేలు చెల్లి ంచామని ఆగస్టు 15నుంచి రాష్ట్రంలో 183 అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తున్నామని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో స్టీల్ సిమెంట్ కంటే ప్రియమైపోయిన ఇసుక ధరలకు కళ్లెమేస్తూ కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గడచిన అయిదేళ్లలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా అయిపోయాయని ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రం ఉడ్తా ఆంధ్రప్రదేశ్ గా మారే ప్రమాదం ఉండేదని అందుకే రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్నవిశాఖ ఉక్కును ప్రైవేటు పరంగా కాకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకోగలిగిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు, 70వేల కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు జాతీయ రహదారుల విస్తరణ వంటి పనులను కేంద్రం నుంచి తెచ్చుకున్నామని తెలిపారు. ఆంధ్రుల కల రాజధాని అమరావతిని జగన్మోహన్‌రెడ్డి స్మశానంగా మార్చారని గంటా విమర్శించారు. 2014-2019లో 72శాతం పోలవరం పనులు పూర్తిచేసిన చంద్రబాబునాయుడు ఆంధ్రుల జీవనాడిగా పేర్కొనే ఆ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి వీలైన నిర్ణయాలను తీసుకుంటున్నారని ఆయన చెప్పారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలుంటే అంత మందికి పధకం అందుతుందని నకిలీ జీఓతో వైసీపీ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధిదారులను గందరగోళానికి గురి చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులా విశాఖ అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు గ్రోత్ ఇంజన్ లా పని చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం హోదాలో జగన్మోహన్‌రెడ్డి హెలికాప్టర్ మీద వెళ్లినా రోడ్డు మీద ట్రాఫిక్ నిలిపివేసే వారని పాపులు మూయించివేసేవారన్నారు. ముఖ్యమంత్రి అలాంటి పెట్టేడని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రెడ్ కార్పెట్ వేసే సంప్రదాయాన్ని కూడా వద్దన్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం లో దందాలతో కబ్జాలకు పాల్పడిన నాయకుల లెక్క తెలుస్తామని ప్రకటించారు. సాక్షాత్తు మాజీ సీఎస్ గత ప్రభు త్వంలో పెద్దల విశాఖ కేంద్రంగా జరిగిన భూదోపిడిని బయటకు తీస్తామని విశాఖ ఫైల్స్ పేరుతో ఆ వివరాలను విడుదల చేస్తామని ఆయన చెప్పారు. బాధితులకు అండగా నిలబడతామన్నారు. ప్రజల విజ్ఞప్తులతో సంబంధం లేకుండా ఏకపక్షంగా డిజైన్‌చేసిన భోగాపురం భీమిలి బీచ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను అవసరమైన చటోల మారుస్తామని తెలిపారు. పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఇళ్లు నిర్మించుకున్న వాళ్లకే కాకుండా ఖాళీస్థలాలు రైతులకు న్యాయం చేస్తామని వివరించారు. అందులో భాగంగానే మంగళవారం సాయంత్రం సింహాచలంలో బిఆర్‌టిఎస్ రోడ్డు సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.

# భారీ వర్షంతో పొంగిన గెడ్డలు




దుంబ్రిగుడ రూరల్ జూలై, 14, ప్రభాతవార్త

రెండు రోజుల నుంచి మండల వ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో సంపంగి గెడ్డ, చాపరాయి గెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో ఆ ప్రాంతానికి వెళ్లవలసిన గిరిజనులు రాకపోకలకు తీవ్ర అంతరయం కలిగింది. గిరిజనులు పండించిన పంటలను వారపు సంతల్లో విక్రయానికి వెళ్లాలంటే గెడ్డలు దాటుకోలేక ఇంట్లోనే ఉండిపోయాయని గిరిజన రైతులు వాపోతున్నారు. వెంటనే ఆ ప్రాంత గెడ్డలపై వంతెనలు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వాటర్ ట్యాంక్‌పై కప్పు నిర్మాణం చేపట్టండి

**గుత్తేదారు నిర్లక్ష్యంతో నీటి కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు**



గూడెం కొత్తవీధి, జూలై, 14, ప్రభాతవార్త

వాటర్ ట్యాంకు పైకప్పు నిర్మాణం చేపట్టకపోవడంతో నీటి కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నేలపాడు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారు పూర్తిస్థాయిలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపటకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందని వర్షాకాలంలో వాటర్ ట్యాంకులో నీరు చేరి కలుషితం కావడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. లక్షల రూపాయల నిధులు కాజేసి పైప్ లైన్ పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో నీటి సమస్య ఎదురవుతుందని సంబంధిత అధికారులు స్పందించి గుత్తేదారుని పై చర్యలు చేపట్టి వాటర్ ట్యాంక్ పైకప్పు పైప్ లైన్ పూర్తిస్థాయిలో నిర్మించాలని కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆనందపురం, జూలై 14, ప్రభాతవార్త



మండలంలోని గొట్టుపల్లి ఉన్నత పాఠశాలలో గతంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకున్నారు. 2007- 2008 విద్యాసంవత్సరలో పదో తరగతి చవువుకున్న విద్యార్థులు పద్మనాభం మండలం రేవిడిలోనూ 2010-2011 విద్యాసంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆనందపురం మండలం గుడిలోవ లోనూ కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకుం టూ హాయగా గడిపారు. స్నేహితులలో ఎవరికి కష్టం వచ్చినా మిగతా వారిమి సహాయంగా ఉంటామని జీవితాంతం స్నేహబంధం ఇలాగే కొసాగిస్తామని ఒకరికి ఒకరు హామీ ఇచ్చుకొని వీడ్కోలు చెప్పుకున్నారు.

# ఘనంగా గీతం వర్సిటీ 15వ వార్షిక స్నాతకోత్సవ వేడుకలు

### -1218మంది గ్రాడ్యుయేట్లకి పట్టాలు అందజేత

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ తన బెంగళూరు క్యాంపస్‌లో ద 15వ వార్షిక స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా గ్రాడ్యు యేట్ అయిన 1218మంది విద్యార్థులకు ఈ స్నాతకోసమే వేడుకలు పట్టాలు అందజేశారు. ఈకార్యక్రమానికి హాజరైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విజనరీ ఇంజనీర్ సుధాం శు మణి ఈ సందర్భంగా మాట్లాడుతూ సంప్రదాయ విద్యను అధగమించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అత్యాధునిక నైపుణ్యాలు క్రాస్ సాంస్కృతిక యోగ్య తతో ముడిపడి ఉన్న యుగంలో, భవిష్యత్తు ఈ రంగాలలో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని కోరుతుం దన్నారు. పెరుగుతున్న పరస్పర అనుసంధానిత ప్రపంచంలో విజయం సాధిం చానికి విద్యా సంస్థలు తమ విద్యార్థులలో ఈ సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రాధ్యానత ఇవ్వాల న్నారు. విద్య అనేది జ్ఞానాన్ని పొందడం మాత్రమే కాదు వాస్తవ ప్రపంచ సవాళ్లనున పరిష్కరించడానికి దానిని అన్వ యిం చడం కూడా అన్నారు. ఈ నేపథ్యంలో ఇన్నొవేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్స హించడంలో గీతం వర్సిటీ నిబద్ధత కొనియాడరు గీతం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.దయానంద సిద్ధపట్టం మాట్లాడుతూ అసాధారనమైన జ్ఞానంతో నడిచే సంస్థగా విశ్వవిద్యాలయం నిబద్ధతను హైలైట్ చేశారు. గీతం ఒక అసాధారణమైన జ్ఞాన ఆధారిత సంస్థగా ఉండలనేది మా దృష్టి అన్నారు. అనువాద కార్య క్రమాలపై పరిశోధనపై మల్టీడిసిప్లినరీ యూనిట్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచ సవాళ్లను పరిష్క రించడానికి మేము బహుళ క్రమశిక్షణ సహకారాన్ని ప్రోత్సహింస్తాము నేటి గ్రాడ్యుయేట్లు విద్య పరిశోధనలలో శ్రేష్టతకు తమ నిబద్ధతకు నిదర్శనం అని చెప్పారు. గీతం చైర్మన్ ఎం శ్రీభరత్ మాట్లా డుతూ విద్యార్థి కేంద్రీకృత విధానం ప్రాముఖ్యతను చెప్పారు. తాము 360డిగ్రీల అభ్యస అనుభవాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. విద్యార్థులు తమ ఇకిగాయ్‌ను కనుగొనగలిగే వాతావరణాన్ని సృష్టించడం అద్భుతమై పరిశోధనలను కొసాగించడం ప్రపంచంలో మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్న కారుణ్య నైపుణ్యం కలిగిన నిపుణులుగా ఎదగడం తమ లక్ష్యం అన్నారు. ప్రతి విద్యార్థి అందు బాటులో ఉన్న అన్ని అవకాశాలను స్వీకరించాలని యాథాతథస్థితిని సవాఉ చేయాలని, మన సమాజం లో సానుకూల మార్పును తీసుకువచ్చే ఆవిష్కర్తలు నాయకులుగా ఉండటానికి ప్రతి విద్యార్థిని ప్రోత్స హిస్తున్నామని తెలిపారు. ఈవేడుకల్లో సాంకేతికత సైన్స మేనేజ్‌మెంట్‌తో సహా వివిద డొమైన్ ల నుంచి వారి అసాధారణమైన విద్యా ప్రదర్శనలు సహకారాలను గుర్తించి అత్యుత్తమ విద్యార్థులకు బంగారు పత కలు అందించబడ్డాయి. ప్రఖ్యాత నర్తకి, పద్మశ్రీ గ్రహీత లీలా శాంసన్, నీటి సంరక్షణ ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందిన లేక్‌మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌కు గౌరవ డాక్టరేట్‌లు ప్రధానం చేయబడ్డాయి.

# గుమడ-రాయగడ సెక్షన్‌లో మౌళిక సదుపాయాలు, భద్రత మెరుగుదలను సమీక్షించిన డిఆర్ఎం

జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త



డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభప్రసాద్, భద్రత, సిగ్నల్ అండ్ టెల్కామ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, ఆపరేషన్స్ తదితర సీనియర్ అధికారు లతో కలిసి ఆది వారం గుమడ-రాయగడ సెక్షన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. కొనసాగుతున్న పనుల పురోగతి, ప్రయాణీకుల సౌకర్యాలు, భద్రతలో మెరుగు దలను సమీక్షించడంపై ఈ తనిఖీపై దృష్టి సారించింది. రాయగడ రైల్వేస్టేషన్‌లో, తనిఖీలో యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్, యాక్సిడెంట్ రిలీఫ్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ పరికరాలు, సేఫ్టీ గాడ్జెట్‌లు తదితర వాటి యొక్క సమగ్ర తనిఖీని కలిగి ఉంది. డిఆర్ఎం శ్రీసౌరభ ప్రసాద్ సిబ్బందితో వారి నైపుణ్యాలు, భద్రత నిర్వహణ, నిర్వహణలో వారి నైపుణ్యాలను అంచనా వేసారు. భద్రతా ప్రోటోకాల్‌లో ఉండే గాడ్జెట్‌లు, వివిధ అంశాలు.గుమడ, జిమిడిపేట, కూనేరు స్టేషన్లలో ఫుట్‌ఓవర్‌బ్రిడ్జిలు, సర్క్యులేటింగ్ ప్రాంతాలు, స్టేషన్ బిల్డింగ్ మెరుగుదలలు, భద్రతా అంశాలను అధికారులతో కలిసి డిఆర్ఎం పరిశీలించారు. కఠినమైన ప్రోటో కాల్‌లతో భద్రతా సమ్మతి, ప్రయాణీకుల సౌకర్యాలు, మౌళిక సదుపాయాల పెంపుదల రెండింటిని తనిఖీ నొక్కి చెప్ప బడింది. రైల్వేస్టేషన్లలో తనిఖీ సమయంలో డిఆర్ఎం సౌరభ ప్రసాద్ ఒక వివరణాత్మక సేఫ్టీ ఆడిట్‌ను నిర్వహించారు. భద్రతా నియమాలు, సేఫ్టీ ప్రోటోకాల్స్‌లో వారి నిష్ణాతులను అంచనా వేయడానికి సిబ్బందితో సంభాశించారు. డిఆర్ఎం విభాగం యొక్క విండో-ట్రైలింగ్ తనిఖీని కూడా నిర్వహించింది. కొనసాగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది ఈ విభాగంలోని సౌకర్యాల పురోగతిని సమీక్షించింది. ఈ తనిఖీ విభాగం అంతటా భద్రతా ప్రమాణాలు, వివిధ సౌకర్యాలు, మౌళిక సదుపాయాలను పెంపొందించే లక్ష్యంతో వ్యూహాత్మక ప్రణాళికలో భాగం డిఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ తనిఖీ కార్యక్రమం అని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు.

# జాతీయ రహదారి పనులతో ముంపుకు గురైన వరి నారుమళ్ళు : రైతులు ఆందోళన

రాజవొమ్మంగి, జూలై 14, ప్రభాతవార్త

మండలంలో చెరుకుంపాలెం పంచాయతీ మర్రిపాలెం వద్ద జరుగుతున్న 516ఈ జాతీయ రహదారి పనుల్లో వాగునీటిని డైవర్షన్ లేక వరి నారుమళ్ళు ముంపుకు గురైనాయని యంపిటిసి మీనవల్లి సుబ్బారావు తెలిపారు. మర్రిపాలెం వద్ద రహదారి కల్వర్టు పనులు జరుగుతున్నాయి. ఈపనుల ప్రక్కనే ఉన్న కాలువలోకి కొక్కిరిగెడ్డ కాలువ నీరు వస్తోంది. ఈనీరు సమీప పొలాల్లోకి వెళ్తోంది. ఎడతెరుపు లేకుండా వర్షాలకు వరదనీరు ఎక్కువగా వచ్చి సాగు పనులకు ఇబ్బందికరంగా ఉందని గిరిజన రైతులు కోటం శ్రీను, సీతయ్య, బీముని సూరిబాబు, కోన్ల రామకృష్ణ రైతులు అంటున్నారు. 100 ఎకరాల్లో వరి నాట్లుకు ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందని సుబ్బారావు అన్నారు. ఈవిషయంపై ఏఇ చక్రవర్తిని ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా తన దృష్టికి ఈసమస్య రాలేదని, పరిష్కరిస్తామన్నారు.

# తీవ్రంగా కురుస్తున్న వర్షాలకు ఉప్పొంగుతున్న వాగులు

**జాగ్రత్తలను పాటించాలి : సిఐ సన్యాసినాయుడు**

రాజవొమ్మంగి, జూలై 14, ప్రభాతవార్త

ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి 8.30 నుండి ఆదివారం ఉద యం ఎనిమిది గంటలు వరకూ కురిసిన వర్షం 36.4 మి.మీ (3.6 సెం.మీ)గా నమోదయ్యిందని ఇన్‌చార్జి ఏయస్‌ఓ చైతన్య తెలిపారు. జెడ్డంగి గ్రామం వద్దమదేరు ఆనకట్ట, రాజవొమ్మంగి వట్టిగడ్డ రిజర్వాయిర్, ఎ.వణక రాయి గ్రామ వద్ద గల పాలకాల్వతో బాటు శరభ వరం, నెల్లిమెట్ల, శాంతినగర్, ఎర్రంపాడు, పెదగర్రంగి, జి.కొత్తపల్లి, లబ్బర్తి, లాగరాయి, గ్రామాల సమీపంలో గల వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. మడేరు ఆనకట్ట వద్ద 15 అడుగులలో వరదనీరు ప్రవహిస్తోంది. నెల్లిమెట్ల..నెల్లిమెట్ల కాలనీ వద్ద రహదారిపై కాలువ ప్రవహించే ప్రాంతం, ఎర్రంపాడు వద్ద వాగు ప్రాంతాల్లో ప్రయాణించే సందర్భాలో తగు జాగ్రత్తలను పాటించాలని సిఐ సన్యాసి నాయుడు, ఎస్.ఐలు వెంకయ్య, టి.రఘనాధరావులు సూచిస్తున్నారు. రాత్రివేళల్లో వాగుల ప్రవాహస్థితి తెలియదని సిఐ అన్నారు. వాగులు పొంగే సందర్భాల్లో ద్విచక్ర వాహనాలు, వాహనాలు వెళ్ళే ప్రయ త్నాలను చేయడం ప్రమాదకరమన్నారు. ప్రత్యామ్నాయ రహదారుల ద్వారా గమ్యాలను చేరుకోవాలని సిఐ సన్యాసినాయుడు అన్నారు.

# ప్రమాదంలో గాయపడి వైద్యసేవలు పొందుతూ మరణించిన గిరిజన మహిళ

**మానవత్వం చాటిన ఎమ్మెల్యే దంపతులు**

రంపచోడవరం, జూలై 14, ప్రభాతవార్త

రంపచోడవరం మండలం పెద్ధబారంగి గ్రామం మార్గమధ్యంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మడకం చిన్న మల్లమ్మ అకస్మాత్తుగా జారిపడటంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. హుటాహుటిన చిన్నమల్లమ్మను రంప చోడవరం ఆసుపత్రికి తరలించారు. రంపచోడవరంలో ప్రాధమిక చికిత్స చేసి, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిపర్ చేసారు. వైద్యసేవలు పొందుతూ చిన్నమల్లమ్మ మరణించింది. వైద్యసేవలు నుండి పోస్టమార్టమ్ వరకూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త తెలుగు యువత అద్యక్షులు విజయ్‌బాస్కర్ ప్రత్యేక తోడ్పాటును అందించారు. మృతదేహాన్ని స్వగ్రామాన్ని తరలించడానికి అంబులెన్స్ లేకపోవడంతో ప్రత్యేక వాహనాన్ని ఎమ్మెల్యే ఆర్థిక సహాకారంతో ఏర్పాటు చేయించారు. చిన్నమల్లమ్మ మృతదేహాన్ని స్వగ్రామమైన పెదబీరంపల్లి తరలించడానికి కృషి చేసారు. ఈకార్యక్రమాలను మోహనాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గొర్లె రాజ్‌కుమార్ చూసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే శిరీషాదేవి, విజయ్‌బాస్కర్‌లు అన్నారు. ఆపద సమయంలో మానవత్వం చాటిన ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త విజయ్‌బాస్కర్‌లకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# జీవీఎంసీ నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

విశాఖపట్నం - ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జూలై 15న సోమవారం ఉదయం 11గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు నిర్వహించబడునని జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాధన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవెన్యూ, యుసిడి ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరచుకోవచ్చని నగర ప్రజలకు తెలిపారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

**పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించండి -ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలి -వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి**

విశాఖ క్రైం -ప్రభాతవార్త

సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఆదివారం ఆయన ఒకటవ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు. స్టేషన్ ఆనుకుని ఉన్న ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు. స్టేషన్‌తోపాటుగా, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. స్టేషన్‌లో ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్‌గా ఉండాలని ఆదేశించారు. సిబ బ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు. సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు. అలాగే సిబ్బందికి కుటుంబం, ఉద్యోగం పరమైన సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 79950 95799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు. అనంతరం స్టేషన్‌కు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదు దారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకున్నారు. కేసులను పారదర్శకంగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. క్రైం పోలీస్ స్టేషన్ ఆవరణలో గలసీజ్ చేయబడిన వినియోగంలో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్‌లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న పూర్ణా మార్కెట్ వంటి ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు పరిశీలించారు. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఫిషింగ్ హార్బర్, పోర్టు ప్రాంతాలు గల స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైం పోలీసులు పోలీసింగ్ చేయాలన్నారు. క్రైం ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసిక్యూషన్‌కు ఎంతో ఉపయోగపడే సీసీ టీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలన్నారు. గంజాయి రవాణా దారులను అరెస్టు చేయాలని, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు.

# రామచంద్రమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

ఎలమంచిలి, జూలై 14, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో ధర్మవరంలో వెలిసిన శ్రీ రామచంద్రమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తీర్చుకున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సార్వత్రిక ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలుపొందితే అమ్మవారికి మొక్కులు తీర్చుకంటానని మొక్కుకున్నారు. ఆదివారం అమ్మవారికి మొక్కులు తీర్చుకొని నియోజకవర్గం అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని అమ్మవారి దయతో మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తనని అన్నారు. అనంతరం ఆయనకు స్థానిక నాయకులు శ్రీ అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. జనసేన, టీడీపీ బిజెపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆత్మస్థైర్యంతో పనిచేయాలి...

**పోలీసులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది.. యువకుడి దాడిలో గాయపడిన కానిస్టేబుల్‌ని పరామర్శించిన హోం మంత్రి అనిత...**

విశాఖ క్రైం - ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ఆత్మస్థైర్యంతో పనిచేయాలని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. యువకుడి దాడిలో గాయపడి సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ అప్పారావును ఆదివారం ఆమె పరామర్శించారు. ఈ కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఏపీలో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పోలీసులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కానిస్టేబుల్ అప్పారావు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శనివారం అర్ధరాత్రి మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఎస్.అప్పారావు (పి.సి.157) చినవాల్తేరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన పికెట్ విధులు నిర్వహిస్తుండగా డ్రంక్ స్టేజ్‌లో ఉన్న ఓ వ్యక్తి కానిస్టేబుల్ అప్పారావును గాయపరిచాడు.

# విశాఖలో కానిస్టేబుల్‌పై దాడి

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

రాత్రి వేళ పహార కాస్తున్న పోలీస్ కానిస్టేబుల్‌పై చిన్నవాల్తేరుకు చెందిన భార్గవ్ రెడ్డి దాడి చేశారు. పెదవాల్తేరు నుంచి మానసిక ఆసుపత్రికి వెళ్ళే రహదారిలో రాత్రిపూట అసంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసే విధంగా పోలీసులుప్రత్యేక చర్యలు చేపట్టారు. అక్కడ పహార కాసిన కానిస్టేబుల్ ఎస్ అప్పారావుపై చిన్నవాల్తేరు చెందిన భార్గవ్ రెడ్డి గొడవపడి దాడి చేశారు. సీఐ పార్థసారధి కేసు నమోదు చేశారు.

# 129వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

**ఈ ఆరోగ్య కార్యక్రమం కింద 450మందికి పైగా కంటి పరీక్షలు**

విశాఖపట్నం, జూలై14, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 700మంది హాజరు కాగా 450మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్యశిబిరంలో 229కి ఉచిత అద్దాలను అందించి మిగతా 110మందికి మందులు ఇవ్వడం జరిగింది. 50మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. ఈకార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక పలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్ నర్ దొరస్వామి ఈకార్యక్రమంగురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండ్ క్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈకార్యక్రమం లక్ష్యం అని అన్నారు.

# సమాజ సేవలో రోటరీ వైజాగ్ కపుల్స్ క్లబ్

**కొత్త బృందాన్ని అభినందించిన విశాఖ ఎంపీ శ్రీభరత్**

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

రోటరీ వైజాగ్ కపుల్స్ క్లబ్ చార్టర్ 27060, జిల్లా 3020విభాగ నూతన కార్యవర్గ సమావేశం ఆదివారం విశాఖలోనిఓ హోటల్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా విశాఖ ఎంపీ శ్రీభరత్‌కార్యవర్గ ఎన్నికల అధికారి రోటేరియన్ డాక్టర్ వెంకటేశ్వరరావు (డిస్ట్రిక్ట్ గవర్నర్) రోటేరియన్ సునీత లావణ్య (అసిస్టెంట్ గవర్నర్) హాజరై మాట్లాడారు. ఈ క్లబ్ చేస్తున్న కార్యకలాపాల్ని తాను విన్నానని సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలన్న దృక్పధంతోనే సభ్యులుంటారని భరత్ కొనియాడారు. ఈ క్లబ్ లో చేరితే సమాజం పట్ల సేవ చేసుందుకు వెంటనే ఆకర్షితులై పోతారన్నారు. ఓ సమస్య పరిష్కారానికి సభ్యులు ఏ విధంగా స్పందిస్తారో తెలుసుకోవాల్సిందేనన్నారు. అమెరికాలో ఉన్న తెలుగు వాళ్లంతా ఇప్పుడు సమాజ సేవ కోసం ముందుకొస్తుండడం అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షులు రొటేరియన్ శివకుమార్‌గంటూరు కార్యదర్శి ఆర్‌వీఎస్ రాజు తదితరులు కొత్త సభ్యులకు స్వాగతం పలికారు. కొత్త కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ధర్మేందర్ వారాడ, శ్రావణి చిట్టూరితో పాటు ఐదుగురు డైరెక్టర్లు 12మంది కమిటీ చైర్‌పర్సన్ల్ సేవల్ని అభినందించారు. ధర్మేంద్ర వారాడ మాట్లాడుతూ ప్రముఖ ప్రాంతాల్లోని పర్యావరణ పరరక్షణ స్కిల్ డెవలెప్‌మెంట్ అనే అంశాలపై ఈఏడాది దృష్టి సారిస్తామని హామీఇచ్చారు. అదే సమయంలో ఆరోహన్ ట్రైబుల్ సొసైటీ అనే స్వచ్ఛంధ సంస్థతో తాము ఒప్పందం కుదుర్చుకున్నామని గిరిజన ప్రాంతాలలో స్కిల్ డెవలెప్‌మెంట్ సహా ఇతర సేవల్ని సంయుక్తంగా నిర్వహిస్తామన్నారు.


# క్రిస్ట్ చర్చ్‌లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకి ఘన సన్మానం


విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

36వ వార్డు పరిధిలో గల గుడారి గోతులు వద్ద గల క్రిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నిఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా మరిన్ని సేవలు అందిస్తానని, ఏమైన సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల ముందు క్రిస్టి చర్చ్‌లో తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గం అభివృద్ధితో పాటు క్రైస్తవ కుటుంబ సభ్యులకు ఎప్పుడు తాను అండగా నిలబడతానని తెలిపారు. ఈకార్యక్రమంలో చర్చ్ ప్రెసిడెంట్ విజయ, సెక్రటరీ వెంకటేశ్, జార్జ్ మాస్టర్ అల్బర్ట్‌తో పాటు స్థానిక పెద్దలు కొప్పుల వెంకటరావు గణపతిరావు శ్రీనివాస్ సూర్యప్రకాష్ కూటమి నేతలు పాల్గొన్నారు.

# పాడేరు ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాలు..

పాడేరు, జూలై, 14, ప్రభాతవార్త





అల్లూరి జిల్లా ఏజెన్సీలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ భారీ వర్షాలు కారణంగా ఏజెన్సీ లో ఉన్న వాగులు వంకలు, గెడ్డలు పొంగిప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాల్లో ఉన్న వంతనలపై నుంచి వర్షపు నీరు పొంగి ప్రవహించడంతో పు గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఏజెన్సీ ప్రధాన గెడ్డలు రాళ్లగెడ్డ, మత్యగెడ్డ, గేమ్మెలి, రాయిగెడ్డ, తడిగిరి, అద్దుమండ గెడ్డలు పై నుంచి వర్షం నీరు ఉధృతంగా ప్రహిస్తు ఉన్నాయి. దీంతో తడిగిరి పంచాయితీ వెల్లె మార్గం లో ఉన్న ఎనిమిది గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. అలాగే కొత్తపల్లి జలపాత ఉధృతంగా ప్రవహిస్తుంది. ఏజెన్సీలో అన్ని గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షం గత. రెండు రోజులుగా కురుస్తుండటం తో పంటపొలాలన్నీ నేటితో నిండి కళ కలడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటం తో ఖరీఫ్ వ్యవసాయానికి సమృద్ధిగా నీరు అందుబాటులోకి రావడంతో గిరిజన రైతులు పొలాల్లో దుక్కు దున్నేపను ల్లో కొంతమంది వరినారు వేసేపనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ వర్షాలు కారణంగా రైతుల వ్యవసాయానికి లాభదాయకంగా ఉంది. భారీ వర్షాలు కారణంగా కొన్ని చోట్ల రహదారులు జలమయంగా మారాయి. కొన్ని రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారాయి. వర్షాలతో కొన్ని చోట్ల చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ వైర్లు తెగిపాడటంతో ట్రాన్కో అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎప్పటి కప్పుడు మరమత్తులు చేస్తూ విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మన్యంలో మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు పడనున్నాయని దీంతో మన్యంలో వాగులు మరింతగా పొంగిప్రవహించనున్నాయి.

# అంగన్వాడీ కేంద్రానికి బోరు ఏర్పాటు...



నక్కపల్లి, జూలై, 14, (ప్రభాతవార్త

మండలంలోని వెదుళ్లపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనం వద్ద నూతనంగా బోర్ ఏర్పాటు చేశారు ఆదివారం గ్రామ సర్పంచ్ వెదుళ్ళ వరలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు వెదుళ్ళ వెంకటరమణ ,వెదుళ్ళ పాపారావు , ఉప సర్పంచ్ దేశెట్టి జయలక్ష్మి , దేశెట్టి రమేష్, దేశెట్టి భాస్కరావు, బండి బాబురావు, వెదుళ్ళ బాబూరావు, కరణం వెంకటసత్యం, అంగన్వాడీ టీచర్ బండారు సుబ్బలక్ష్మి తదితర చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు .

## మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబుకు వీడ్కోలు



గాజువాక, జూలై, 14,(ప్రభాతవార్త

విశాఖ పర్యటన అనంతరం తిరిగి ఆదివారం మిజోరం వెళ్తున్న మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు కు విశాఖ విమానాశ్రయంలో బీజేపీ నేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు రవీంద్ర మేడపాటి,గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,నాయకులు జిని నాయుడు, వంశీయాదవ్, సుహాసిని, సుజాత,కేశవ్ కాంత్,బాల రాజేశ్వరరావు,బొత్స.దిలీప్,జగదీష్,రంగనాయకులు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## మౌలిక సదుపాయాలకు కృషి



గాజువాక, జూలై, 14,(ప్రభాతవార్త

వార్డ్ లోని మౌలిక సదుపాయాలకు, ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్నామని 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం హరిజన జగ్గయ్యపాలెం గ్రామం లో నూతనంగా నిర్మించిన సిమ్మెంటు కాలువలు, సిమ్మెంటు రోడ్డు నిర్మాణ పనుల్ని 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద నరిశీలించారు. గ్రామములో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మట్లాడి మిగిలిన సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు రామంజనేయులు, ప్రధాన కార్యదర్శి వంగలపూడి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పద్యాలు పోటీ



అనకాపల్లి, జూలై, 14, (ప్రభాతవార్త

మా ఊళ్లో గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆదివారం పాటిపల్లి గ్రామంలో పద్యాల పోటీ నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు కిల్లాడ ప్రసాదరావు పిల్లలకు నెలరోజుల పాటు పద్యాలు పాడించడంలో శిక్షణ ఇచ్చారు. పద్యాల పోటీలో ప్రతిభ చూపిన చిన్నారులకు గ్రంథాలయం అధ్యక్షులు భీశెట్టి ధన శ్రీను బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం కార్యదర్శి యల్లపు సంజీవరావు, మహిళా డైరెక్టర్ లు భీశెట్టి తులసీ, యల్లపు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఐయామ్ కలాం చిత్ర ప్రదర్శన



పాడేరు, జూలై, 14, ప్రభాతవార్త

ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆదివారం ఐ యామ్ కలాం చలనచిత్రాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే విధంగా చలనచిత్రాలను ఆశ్రమ పాఠశాలలో ప్రదర్శించి విద్యార్థులకు మానసిక వినోదాత్మకమైన చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. ఆదివారం శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఐ యామ్ కలాం చలన చిత్రం ప్రదర్శించారు. విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. సెలవు రోజులలో విద్యార్థులు ఇక్కట్లు చెక్కకుండా ఐటీడీఏ అధికారులు ప్రయోగాత్మకంగా సెలవు దినాలు విజ్ఞానాన్ని అందించే విధంగా చలనచిత్రాలను ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరుజల్లులతో ఆకుమడులు సిద్ధం : నాగలి పట్టిన రైతన్న



ఎలమంచిలి,జూలై, 14, ప్రభాతవార్త

గత రెండు రోజుల నుంచి పడుతున్న చిరుజల్లులకు రైతన్న సిద్ధం చేసిన వరి ఆకుమడులలో వరి విత్తనాలు వేసే పనిలో బిజీ బిజీ అయ్యారు. ఈ ఏడాది ముందుగానే తొలకరి వర్షాలు రావడంతో రబీ వరి రైతులు మొదట్లో ఆశలు పెట్టుకొని ఆనందంగా ఉత్సాహంగా వరి నారు లు వేసుకుంటున్నారు. ఇకనుంచి కాలం శ్యం గా జరిగితే రైతులకు పంట పండినట్లే.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరం కానివ్వకుండా పెంచన్నారులందరూ కృషి చేయాలి



మాధవధార, జూలై, 14, ప్రభాతవార్త

హార్బర్ అండ్ పోర్ట్ పెంచనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం కళింగ నగర్ లో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వొరర అప్పారావు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కానివ్వకుండా పెంచన్నారులందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఉక్కుర్ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పోరాటానికి వ్యతిరేకంగా సమ్మె చేయాలని తెలియజేశారు. అదేవిధంగా పోర్టు పెంచన్నారులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా పోర్టు పెంచన్నారులకు ఫోటో ఐడెంటి కార్డులను తక్షణమే ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా కొన్ని పెంచన్నారులు పలు సమస్యలపై చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి శివప్రకాశ్రావు, అన్నెపు నారాయణరావు, రెహమాన్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సాధ్యం


### పిఆర్టియు అల్లూరి జిల్లా అధ్యక్షులు యు వి గిరి



ముంచంగిపుట్టు, జూలై, 14, ప్రభాతవార్త

పిఆర్టియు తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సాధ్యమని అల్లూరి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు యు వి గిరి అన్నారు. ఆదివారం విజయవాడలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో ఏర్పాటు చేసిన కార్యనిర్వాహక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అల్లూరి జిల్లాలో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర కార్యవర్గ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు.గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తూ విడుదల చేసిన చీకటి జీవోను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ అమలు చేయాలన్నారు. సుప్రీం కోర్ట్ రద్దు చేసిన జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యేక చట్టం కోసం ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి విశాఖ ఏజెన్సీ లో బదిలీ అయిన మైదాన ప్రాంత ఉపాధ్యాయులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి మైదాన ప్రాంతాలలో బదిలీ చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి ఉపాధ్యాయులపై ఆప్షన్ పని ఒత్తిడి లేకుండా బోధనపై సమయాన్ని కేటాయించేలాగా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లో జెడ్పిపిఎఫ్ ఖాతాలలో మరియు ఏపీజీఎల్ఐ ఖాతాలలో ఖాతాలలో నమోదు కాకుండా ఉన్నటువంటి క్రెడిట్ ను సంబంధిత శాఖలతో సరి చేయించాలన్నారు. ఎస్ఎస్ఏ మరియు కేజీబీవీ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతభత్యాలు నెలవారి సక్రమంగా చెల్లించేటట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మిట్ట కృష్ణయ్య, గిరి ప్రసాద్ రెడ్డి, ఉత్తరాంధ్ర మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ వై కరుణానిధి మూర్తి పాల్గొన్నారు.

## ఉపమాకలో పూరిల్లు దగ్ధం..



నక్కపల్లి, జూలై, 14, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక పంచాయతీ శివారు గ్రామమైన, అయ్యన్నపాలెం లో ఆదివారం విద్యుత్ షాక్ సర్క్యుట్ వల్ల ఒక పూరిల్లు దగ్ధమైంది ఎలమంచిలి సత్యవతి కి చెందిన పూరిల్లు, కరెంటు షార్ట్ సర్క్యూట్ పూర్తిగా దగ్ధమైంది, ఉపమాక విఆర్ఓ , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ , నక్కపల్లి మండలం టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కొప్పిశెట్టి బుజ్జి , ఉపమాక గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు , ఎలమంచిలి వెంకటేష్ , యూనిట్ ఇన్ఛార్జ్ కొప్పిశెట్టి వాసు , సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం సంభవించింది...

## దాడికి గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్‌ను పరామర్శించిన సీపీ శంఖబ్రాత బాగ్చి



విశాఖ క్రైమ్, జూలై, 14,, ప్రభాతవార్త

మద్యం తాగి దుర్భాషలాడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకునే క్రమంలో దాడికి గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ను నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి పరామర్శించారు. శనివారం అర్ధరాత్రి మాధవ పట్టణ పోలీసు స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ ఎస్.అప్పా రావు(పి.సి-157) చిన వాల్తేరు ప్రాంతములో ఏర్పాటు చేసిన పికెట్ విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో డ్రంక్ స్టేట్ లో ఉన్న ఓ వ్యక్తి కానిస్టేబుల్ అప్పారావును గాయపరిచాడు . ఈ మేరకు ఆదివారం సిపి ఆసుపత్రికి వెళ్లి కానిస్టేబుల్ ను పరామర్శించారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అప్పారావు పూర్తి గా కోలుకునేంత వరకూ పూర్తి బాధ్యత పోలీసు శాఖ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

## పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్...



ఎలమంచిలి,జూలై, 14, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గ రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశాన్ని జనసేన.పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జూలై 18 నుండి 28 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు క్లస్టర్ ఇన్చార్జులు, నియోజవర్గనాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# ఉక్కు విలీన దీక్ష ప్రారంభం

### విశాఖ ఉక్కును తక్షణమే సెయిల్‌లో విలీనం చేయాలి : స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ డిమాండ్



గాజువాక, జూలై, 14,ప్రభాతవార్త

విశాఖ స్టీల్ప్లాంట్ ను తక్షణమే సెయిల్ లో లేదా ఎన్ ఎం డి సి లో చేసి, నూరు శాతం ఉత్పత్తితో నడపాలని స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ (సీ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం సీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ క్యాండిల్ జంక్షన్ నుంచి అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు ఉక్కు నగరం సెక్టార్ -1 , 2, 3, 4 మీదుగా సీ భవన్ వరకు పాదయాత్ర చేస్తూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటికరణ నుంచి కాపాడాలంటూ నినాదాలు చేసారు. అనంతరం ఉక్కు సీ భవన్ ప్రాంగణం లో ప్రారంభమైన ఉక్కు విలీన దీక్ష లో పాల్గొన్నారు. ఈ దీక్షలో సీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కె.ఎస్.ఎస్ చంద్ర రావు, కె.వి డి ప్రసాద్, ఉపాధ్యక్షులు చంద్ర వెంకటేశ్వర రావు, సంయుక్త కార్యదర్శి రమా వత్ నరసింహ , ఉక్కు బౌద్ధ విహార్ అధ్యక్షులు పరమట సత్యనారాయణ , వి.ఎస్.పి ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి భయ్యే మల్లయ్య , రిటైర్డ్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాటూరీ శ్రీనివాసరావు, ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి. ఆనంద్ తో పాటు ఉక్కు లోని కార్మిక సంఘాల నాయకులు, అధికారులు , ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీసీసీ సిబ్బందిని వేధిస్తున్న చింతపల్లి డి.ఎంపై చర్యలు తీసుకోవాలి

### టీడీపీ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కు ఫిర్యాదు



పాడేరు, జూలై, 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో చింతపల్లి జీసీసీ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న జీసీసీ సిబ్బంది ఆదివారం మాజీ మంత్రి, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు .ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌తో జీసీసీ సిబ్బంది మాట్లాడుతూ చింతపల్లి డి.ఎం పి. దేవరాజు గత ఎన్నికలలో వైసీపీ పార్టీని గెలిపించాలని సిబ్బందిపై తీవ్రమైన ఒత్తిడి తీసుకుని వచ్చి మానసికంగా వేధించారాని అలాగే జీసీసీలో పని చేస్తున్న గిరిజన ఉద్యోగులపై పెత్తనం చాలయించి సులకన భావంతో వేధిస్తున్నారని డౌనూరు లో కాఫి గోడౌన్ నిర్మాణం కోసం గతంలో ఉన్న నాలుగు పాత గోడౌన్ లను కూల్చేసిన విలువైన టేకు దుంగలను అక్రమంగా డి.ఎం దేవరాజు 30వేల రూపాయలు అమ్ముకోవడం జరిగిందని అదే విధంగా నకిలీ తేనే కొనుకోలు చేసి రాజమండ్రి ప్రాసెసింగ్ యూనిట్ కి తరలించగా నకిలీ తేనే అని తెలడంతో తిరిగి చింతపల్లి జీసీసీ కి తీసుకుని రాగ ఎక్సపైర్ డేట్ అయిపోవడంతో సుమారుగా 15వేల రూపాయలకు డి ఎం దేవరాజు బాధ్యత వహించాలని గతంలో సుమారుగా 16 సం,లుగా జీసీసీలో గిరిజన నిరుద్యోగులు డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న వారిని డి.ఎం దేవరాజు వారికీ సంబందించిన వ్యక్తులను విధులు ?తీసుకోవడం చాలా దారుణమని తక్షణమే డి.ఎం దేవరాజుపై చర్యలు తీసుకోవాలని జీసీసీ సిబ్బంది మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు ఫిర్యాదు చేసారు.ఈ కార్యక్రమంలో ఎల్. రమణ మూర్తి, ప్రవీణ్ కుమార్, శ్రీనివాసరావు, రామారావు, శంకర్ రావు, నెహ్రూ బాబు, గంగరాజు, రమణ మూర్తి, భారతి, అప్పారావు,చిన్నబ్బాయి,కృష్ణ, సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, మాజీ జడ్పీటీసీ సుబ్బారావు క్లస్టర్ ఇంచార్జ్ లు త్రినాధ్ మురలి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీలో పెట్టుబడుల వెల్లువ..

### ఆసక్తి చూపుతున్న అంతర్జాతీయ సంస్థలు: అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్.



పాడేరు, జూలై, 14, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ ముందు చూపుతో అనేక అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని ఇది కేవలం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి రాష్ట్ర ప్రజలకు మంచి చేద్దామనే తపన ప్రభుత్వంలో కనిపించడమే కారణమని అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఇది చూసి ఓర్వలేని వైసిపి తప్పుడు ప్రచారాలకు తెరలేపుతుందని వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను రాష్ట్ర ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని అయన అన్నారు. ఇప్పటికే రిఫైనరీ ఏర్పాటుకు బీపీసీఎల్ సమస్థ సుమారు 70 వేల కోట్లు పెట్టబడులతో ముందుకు రాబోతుందని దీని కారణంగా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పెరిగి నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడబోతుందని అన్నారు. అదే మారుగా వియత్నం కు చెందిన ఆటోమొబైల్ సంస్థ తో పాటు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొస్తున్నాయని ఈ మధ్యకాలంలో నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతలో జరిగిన మెటెక్ జోన్ ప్రతినిధుల సమావేశంలో నేను ప్రత్యక్షంగా పాల్గొన్నానని ఈ సమావేశంలో రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తు కొరకై చర్చలు జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు, పట్టుదల చూస్తే నాకు ఎంతో ఆశ్చర్యం అనిపించిందని ఏడుపదుల వయసులో కూడా అలుపెరుగని పోరాట యోధుడి వలె చాకచౌకంగా ముందుకు వెళుతూ ఒక వైపు అన్ని శాఖలకు చెందిన అది కారులతో నిత్య కృత్యంగా సమీక్షలు నిర్వహిస్తూ ఉన్నారని మాజీ మంత్రి అన్నారు. గత ప్రభుత్వ అసమార్థత పాలన వల్ల కుదేలైనా అనేక వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూ ముందుకు వెళుతున్నారని మరోవైపు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సురక్షిత మంచినీరు కోసం అధికారులతో సమీక్షలు నిర్వహించి ఇంటింటికి సురక్షిత మంచినీరు అందించాలనే సంకల్పంతో నిర్ణయాలు చేపడుతున్నారని అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలియజేశారు.

## అడ్వాన్స్డ్ గ్రోహైర్ గ్లోస్కిన్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, జూలై, 14,, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని సంపత్ వినాయక టెంపుల్ రోడ్డు, జీవీఎంసీ కమీషనర్ బంగ్లా ఎదురుగా వున్న చక్రవర్తి ప్యాలెస్ భవనంలో 3వ అంతస్థులో అడ్వాన్స్డ్ గ్రోహైర్ గ్లోస్కిన్ క్లినిక్ ను ఆదివారం భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు .. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడతూ అందం ఆత్మవిశ్వాన్ని మరింత పెంచుతుందని, రెట్టింపు అందంగా కనిపించేందుకు విభిన్న అత్యాధునికి చికిత్సలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.ఫ్రాంచైజీ భాగస్వాములు మాట్లాడుతూ, క్లినిక్ హెయిర్ రీగ్రోత్ బ్రాండ్‌గా అగ్రగామిగా ఉందని, అత్యాధునికి, సాంకేతిక చికిత్సల ద్వారా హెయిర్ గ్రోత్, పెర్క్యుటేనియస్ ఎఫ్.యు.ఈ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, పీఆర్పీ ప్రోం, లేజర్ హెయిర్ థెరపీ, అడ్వాన్స్‌డ్ గ్రోహైర్ కాస్మెటిక్ సిస్టమ్ వంటి క్లినికల్ , నాన్-క్లినికల్ చికిత్సలతో జుట్టు తిరిగి పెరగడం కోసం క్లినిక్ పూర్తి యుఎస్ - ఎఫ్.డి.ఏ ఆమోదించిన అధునాతన సేవలను అందిస్తుందన్నారు.హెయిర్ రీగ్రోత్ సొల్యూషన్స్ తో పాటుగా , ఈ క్లినిక్ గ్లూటాతియోన్, హైడ్రాఫేషియల్, క్యూ స్విచ్డ్ లేజర్, కెమికల్ పీల్, బోటాక్స్, ఫిలర్స్, థ్రెడ్ లిఫ్ట్, ఫుల్ బాడీ లేజర్, ఫేస్ పిఆర్పి, మొటిమల తొలగింపు వంటి అసాధారణమైన చర్మ చికిత్సలను అందిస్తుందన్నారు. ఈ క్లినిక్ అత్యాధునిక పరికరాలను కలిగి ఉందని, సౌందర్య వైద్య రంగంలో ప్రపంచ స్థాయి నిపుణులచే జాగ్రత్తగా నిర్వహించబడుతున్న పేటెంట్ పొందిన హై-ఎండ్ యంత్రాలను ఉపయోగించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.బి.ఎల్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ ,ప్రిజం డిగ్రీ అండ్ పీజీ కళాశాల , లైఫ్ మెంబర్ అకాడెమిక్ సెనేట్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి. సత్యనారాయణ్ రెడ్డి తదితర అతిదులతో పాటుగా ఫ్రాంచైజీ యజమానులు, క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మడుతురు గ్రామంలో విజయోత్సవ ర్యాలీ...



ఎలమంచిలి,జూలై, 14, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం మడుతురు గ్రామంలో జనసేన పార్టీ వీర మహిళ త్రివేణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుందర విజయకుమార్ కు ఘన స్వాగతం పలికారు. మడుతూరు గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం బహిరంగ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్. గ్రామంలో శ్రీశ్రీ చింతలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మడుతూరు గ్రామాన్ని మోడల్ గ్రామంలో తీర్చిదిద్దే బాధ్యత నాది అని ప్రతి గ్రామాన్ని పారిశుద్ధ్య రహిత గ్రామము గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఇండస్ట్రీస్ వల్ల పొల్యూషన్ రాదు మనం వాడే చెత్త వల్ల పొల్యూషన్ వస్తుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు ప్రతి గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశం అని ఒక పేదవాడు అనేది లేకుండా చేస్తే ఆ గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని, రాజకీయాలు ఎన్నికల ముందు మాత్రమే ఎన్నికల అయిపోయిన తర్వాత అందరూ సమిష్టిగా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా గ్రామంలో గల నాయకులు అందరూ సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



పాడేరు, జూలై, 14, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మ వారిని దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచి బారులు తీరారు.దీంతో అమ్మ వారి ఆలయం లోపల బయట భక్తులతో కిటకిటలాడింది.అమావారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.ఆదివారం ఉదయం నుంచి పాడేరులో బొరుసా వర్షం పడుతున్నా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు.ఆలాగే అమ్మవారికి భక్తులు మెక్కులు తీర్చుకోవడానికి అమ్మవారి ఘటాలతో డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయం వరకూ ఊరేగింపుగా వచ్చి మొక్కులను తీర్చుకున్నారు.దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని ఆలయకమిటీ పంపిణీ చేశారు. అలాగే పాడేరు ఘాట్ లో ఉన్న అమ్మవారి పాదాలను దర్శించుకోవడానికి వివిధ మైదానం ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారి పాదాలను దర్శించుకుని వెళ్లారు.దీంతో పాదాలు ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది.

## ఘాట్ ప్రమాద బాధితులకు రూ.50 వేలు ఆర్థికసాయం అందజేత



పాడేరు, జూలై, 14, ప్రభాతవార్త

శ్రీ సిద్ధివినాయక మైక్ & లైటింగ్ అసోసియేషన్ ఆత్మీయ కలయిక సమావేశం అనకాపల్లి జిల్లా యలమంచిలి పట్టణం లో ఆదివారం నిర్వహించారు.ఈసమావేశంలో ఉత్తరాంధ్ర ఈవెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచన మేరకు అల్లూరి జిల్లా పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి టెంట్స్ & మైక్, లైటింగ్ యూనియన్ తరపున ఇటీవల పాడేరు ఘాట్ లో జరిగిన వ్యాన్ ప్రమాదంలో మృతి చెందిన SSV సౌండ్స్ ప్రమాద బాధితులకు 50 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో అల్లూరి జిల్లా యూనియన్ అధ్యక్షులు ధన్నేటిపలాసి రాము, వైస్ ప్రెసిడెంట్ రీమల ఆనంద్, రమేష్,ఏవిఆర్ బుజ్జి,ఎస్ సి.రవి,నాగేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## లిటిల్ హగ్స్ బాలల ఆశ్రమంలో 80 మంది పిల్లలకు అల్పాహారం విందు ఏర్పాటు



భీమునిపట్నం జూలై, 14, ప్రభాతవార్త

భీమిలి పట్నం మండలం తగరపువలస, చిట్టీవలస నాగవంశ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కాళ్ల గురునాయుడు 80వ జయంతిని పురస్కరించుకొని కె. జి. యన్ చారిటీబుల్ ఆధ్వర్యంలో లిటిల్ హగ్స్ బాలల ఆశ్రమంలో అల్పాహారం విందు ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమం లో చారిటి అధ్యక్షులు కాళ్ల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పిట్ట వెంకటరావు, ప్రవాశబారతీయులు మద్దిల దినేష్, సభ్యులు కాళ్ల పురుషోత్తం, వి. రమేష్, చిల్ల. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

## నక్కపల్లి ఆసుపత్రిలో రోగులకు భోజనాలు పంపిణీ



నక్కపల్లి, జూలై, 14, ప్రభాతవార్త

హెూంమంత్రి వంగలపూడి అనిత సూచన మేరకు నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు భోజనాలు పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ఆదివారం ప్రారంభించారు. నక్కపల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు, కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు . రోగులకు భోజనాలు నిలిచిపోయిన విషయాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న హెూం మంత్రి వంగలపూడి అనిత సంబంధిత అధికారులతో మాట్లాడి భోజనాలు ఏర్పాటుచేసి దానికి సంబంధించిన బిల్లులు కాంట్రాక్టరుకి త్వరగా చెల్లించేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు శిరీష సమక్షంలో . భోజనాల పంపిణీ తిరిగి ప్రారంభించడం పట్ల రోగులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ ఈశ్వర్ ప్రసాద్.. సిబ్బంది స్వాతి . సుమ.. శ్రీదేవి. టిడిపి పట్టణ నాయకులు కక్కిరాల సురేష్ పాల్గొన్నారు.

## బోర్ ఏర్పాటు



నక్కపల్లి, జూలై, 14, ప్రభాతవార్త

మండలం కేంద్రమైన నక్కపల్లి పంచాయతీ పరిధిలో కర్రి వీధిలోని జడ్పిటిసి గోశల కాసులమ్మ నిధులతో మంజూరైన బోరును మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్, వీసం రాజు ,వార్డు సభ్యులు కర్రీ బాబ్జి, అల్లాడ కొండబాబు, కొల్లాటి నానాజీ, దేవరపు వెంకట సత్తయ్య, టైలర్ బుజ్జి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యుడిగా కొల్లాటి సాయి



నక్కపల్లి, జూలై, 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యుడిగా నక్కపల్లి కి చెందిన కొల్లాటి నిమితులయ్యారు. విజయవాడలోని స్వర్ణ ప్యాలస్లో ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి ఏరియా ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సాయిని రాష్ట్ర కార్యవర్గం సభ్యుడిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కుప్పం ఎలక్ట్రికల్ ఉపాధ్యక్షులుగా ఉన్న మంజూను రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఎలక్ట్రికల్ కార్మికుల సమస్యల పరిష్కారం పై నిరంతరం పోరాడుతామని ప్రభుత్వం ద్వారా కార్మికులకు మంచి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. రాష్ట్ర యూనియన్ లో కుప్పం వారికి అవకాశం కల్పించడం పట్ల కుప్పం ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## అఖిలభారతీయ అగర్వాల్ సమ్మేళన్


### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా వినీత్ లోహియా



విశాఖపట్నం, జూలై, 14,, ప్రభాతవార్త

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మహాలక్ష్మి అమ్మ శక్తిపీఠం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ అధ్యక్షులు గోపాల్ శరన్ గార్గ్ తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీకి 190 కిలోమీటర్ల దూరంలోని హర్యానా రాష్ట్రంలో గల అగ్రుహలో ఈ శక్తిపీఠం నిర్మిస్తున్నట్లు చెప్పారు. సుమారు అయిదువందల కోట్ల రూపాయల వ్యయంతో రెండేళ్ల క్రితం ప్రారంభమైన శక్తి పీఠం నిర్మాణం వచ్చే ఏడాదికి తొలి దశ నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. సమ్మేళన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ మహెూత్సవానికి విశాఖ విచ్చేసిన గోపాల్ శరన్ గార్గ్ ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి గోపాల్ గోయల్, దక్షిణ భారత కార్యదర్శి చాంద్మాల్ అగర్వాల్, దక్షిణ భారత నిర్వాహక కార్యదర్శి శశికాంత్ అగర్వాల్, అధికార ప్రతినిధి అశోక్ బన్సాల్తో కలసి పాత్రికేయులతో మాట్లాడారు. 108 అడుగుల ఎత్తు, 108 అడుగుల పొడవు, 108 అడుగుల వెడల్పు కొలతలతో పది ఎకరాలలో మహాలక్ష్మి అమ్మ మందిరం నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. రాజస్థాన్ లోని బన్సీ పహాడ్ పూర్ నుంచి దోల్పూర్ (గులాబి రంగు) రాయితోనిర్మాణంచేస్తున్నట్లు చెప్పారు. ఇనుము వినియోగించకుండా గులాబీ రంగు రాయితో ఆలయం నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. అయోధ్య రామమందిరం తరహాలో మహాలక్ష్మి అమ్మ శక్తిపీఠం రూపుదిద్దుకుంటుందని అన్నారు. హిందూ సనాతన ధర్మం కలకాలం నిలిచేవిధంగా అగ్రుహలోని మహాలక్ష్మి శక్తిపీఠం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఆయన చెప్పారు.హిందూ ధర్మం, హిందూ సంక్షేమం, మానవ కళ్యాణం, శాంతి స్థాపనకు అగర్వాల్ సమ్మేళన్ నిరంతరం కృషి చేస్తోందని గోపాల్ శరన్ గార్గ్ అన్నారు. అగర్వాల్ సామాజిక వర్గానికి ఆరాధ్య దైవం అగ్రసేన మహారాజ్ను స్ఫూర్తి గా తీసుకునిఅయిదు దశాబ్దాల క్రితం ఆవిర్భవించిన అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధమయ్యిందని చెప్పారు. కలియుగ అవతారీ, పేదలపాలిట పెన్నిది, ధర్మ సంస్థాపనకారి, అహింసా పూజారీ అగ్రసేన్ మహరాజ్ యుగపురుషుడని ఆయన అభివర్ణించారు. మహా భారత యుద్ధాన్ని బార్బికుడు, అగ్రసేన్ మహారాజ్ ఈ ఇరువురు మాత్రమే చివరి వరకు వీక్షించిన అదృష్టవంతులని ఆయన తెలిపారు. బార్బకుడు ఖాటూలో శ్యామ్ బాబాగా పూజలు అందుకుంటున్నారని అన్నారు. అగ్రుహ రాజధానిగా క్రీస్తు పూర్వం 5178 ప్రాంతంలో అగ్రసేన్ మహారాజ్ పాలన చేశారని ఆయన తెలిపారు. అగ్రసేన్ మహారాజ్ గురించి 20వ దశకంలో బాహ్య ప్రపంచానికి తెలిసిందని అన్నారు. ఈ చారిత్రిక నగరం పురావస్తు తవ్వకాలలో 20వ దశకంలో బయటపడిందని చెప్పారు.యుగపురుషుడు అగ్రసేన్ మహారాజ్ కేవలం అగర్వాల్ సామాజిక వర్గానికే కాకుండా యావత్తు హిందూ సమాజానికి పూజ్యనీయుడని గార్గ్ వివరించారు. అగ్ర భాగవత్ పేరిట ఒక గ్రంథాన్ని అగార్వల్ సమ్మేళన్ తీసుకువచ్చిందని అన్నారు. దేశంలో 14 భాషల్లో ఈ గ్రంథం ముద్రితం అయిందని చెప్పారు.అగర్వాల్ కుటుంబాలు ఆర్థికంగా నిలబడటానికి చేయూత ఇవ్వడం, వ్యాపారంలో ఆర్జించిన లాభంలో కొంత మొత్తాన్ని ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయడం, అగర్వాల్ ఆరాధ్య దైవం అగ్రసేన్ మహారాజ్ జయంతిని ప్రతి కుటుంబంలో నిర్వహించడం ఈ మూడు ప్రధాన లక్ష్యాలతో సమ్మేళన్ పనిచేస్తుందని వివరించారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఇటుక, ఒక రూపాయి విరాళంగా ఇవ్వడం ద్వారా ప్రతి ఒక్కరూ సొంత ఇంటిని నిర్మించుకున్నారని తెలిపారు. అదే విధంగా వ్యాపారం అగర్వాల్ జాతి లక్షణంగా నిర్ణయించారని చెప్పారు. ఈ క్రమంలోనే రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలలో వ్యాపారాలు ప్రారంభించారని అన్నారు. అలా మొదలైన అగర్వాల్ వ్యాపార విస్తరణ విశ్వ వ్యాప్తమైందనితెలిపారు. వారి సంపాదనలో కొంత ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయడం అనవాయితీగా వస్తోందని గోపాల్ శరన్ గార్డ్ చెప్పారు. పాత్రికేయుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ కార్యదర్శి బాబూలాల్ పొద్దర్, అగర్వాల్ మహా సభ విశాఖపట్నం అధ్యక్షులు బిజేంద్ర కుమార్ గుప్తా, సమ్మేళన్ ప్యాట్రన్స్ సుమన్ ప్రకాశ్ సరోగి, పవన్ కుమార్ కన్సారియా, విజయ్ గుప్తా పాల్గొన్నారు.

## బాబురావు మాస్టర్ సేవలు భేష్ : కోనవానిపాలెం గ్రామస్తుల కితాబు



ఎస్.రాయవరం (నక్కపల్లి), జూలై, 14, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ,ఎస్.రాయవరం మండలం ,తిమ్మాపురం గ్రామానికి చెందిన జనసేన నాయకులు సేనాపతి బాబురావు మాస్టర్ సేవలు భేష్ అని కోనవాని పాలెం గ్రామస్తులు కోన అప్పలరాజు అన్నారు. శనివారం కోనవానిపాలెం లో ఏర్పాటు చేసిన సమావేశంకు బాబురావు మాస్టర్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అప్పలరాజు మాట్లాడుతూ బాబురావు మాస్టర్ మన పంచాయతీ లో పుట్టడం మన అదృష్టం అని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రం కు ఫ్యాన్లు పంపిణీ చేసారన్నారు. అలాగే విద్యార్థులకు క్రికెట్ కిట్లు అందజేశారు. చాలా సేవా కార్యక్రమాలు చేపట్టారు అని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు నాగరాజు మాట్లాడుతూ బాబురావు మాస్టర్ తమ గ్రామానికి ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అప్పికొండ లోవరాజు ,కొండబాబు ,సత్యనారాయణ,నానాజీ ,దమ్మురాజు ,జనసేన ,తెదేపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# జనసేన పార్టీలో సభ్యత్వ నమోదు

శృంగవరపుకోట, జూలై 14 ప్రభాతవార్త :




జనసేన పార్టీలో నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నామని ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యన్నారాయణ తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరు నూతన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని జనసేనపార్టీ పిఎసి చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నియోజకవర్గం నుంచి 50 మంది వాలంటీర్లతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపారు. నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోకజవర్గ పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని కృషి చేయాలని జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయ సాధనకు పాటు పడదామని వబ్బిన సత్యనారాయణ పిలుపునిచ్చారు

# పాఠశాలకు క్రీడా గ్రౌండ్ లేక విద్యార్థులు ఇక్కట్లు

బలిజిపేట, జూలై 14 ప్రభాతవార్త :



మండలంలోని అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆడేందుకు క్రీడా గ్రౌండ్ లేక పోవడం విదార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల నిర్మించిన భవనాలు స్కూల్‌కే పక్కపక్కన నిర్మించడంతో ఆడేందుకు విముఖత చూపుతున్నారు. సాయంత్రం వేళలో ప్రతి విద్యార్థికి క్రీడలు ఎంత అవసరమో అయినప్పటికీ సరైన వసతులు లేకపోవడంతో క్రీడా వ్యవస్థ నిరీ ర్వర్యమవుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇటీవ మరుగుదొడ్లు కూడా నిర్మించడంలో మరి బౌండరీకి దగ్గరలో నిర్మించి ఉన్న స్థలాన్ని ఆక్రమించి నిర్మించడం జరిగిందని కాబట్టి అధికారులు ఇప్పటికైనా క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తారని విద్యార్థినీ విద్యార్థులు కోరుకుంటున్నారు.

# లక్షలు వెచ్చించి కట్టారు గాలికి వదిలేశారు.




లక్కవరపుకోట, జూలై 14 ప్రభాతవార్త :

మండలంలోని గంగుబూడి పంచాయతీలో రైతులు కోసం అని వైద్య సేవల నిమిత్తం ఉపాధి హామీ నిధులు సుమారు 21-80 లక్షల అంచనా వ్యయంతో 2020 ఏడాదిలో నిర్మించిన రైతుభరోసా వెల్నెస్ కేంద్రాలను గాలికి వదిలేయడంతో అవి నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఇప్పుడు అవి రైతులు, రోగులు కంటే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారికి బాగా ఉపయోగపడుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. ఎందుకు కట్టారు ఎందుకు అలా వదిలేశారోనని విషయం అదికారులే చెప్పాలి 80 లక్షలు ప్రజల సొమ్ము ఇప్పుడు ఇలా వ్యర్థంగా పోయింది అటు నిర్మాణం దా ్వరా కాంట్రాక్టర్‌లు బాగుపడ్డారు గాని సచివాలయ పరిధిలోని రైతులు, రోగులు ఎంతో కొంత తమకు ఉపయోగపడుతుందలే అని ఆశ పడి భంగపడ్డారనే చెప్పాలి. ఈ విషయంపై జిల్లా అధికారులు స్థానిక ఎమ్మెల్యే కోళ్ళ లలితకమారి దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# చిన్న పాపపై అఘాయత్నం బాధకరం : మంత్రి సంద్యారాణి

సాలూరు, జూలై 14 ప్రభాతవార్త :




ఐదు నెలల పసిపాప అయిన సొంత మనవరాలిపై అఘాయత్నం చాలా బాధకరమని మహిళ శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి అన్నారు. ఆదివారం జరిగిన ఈ ఘటనపై మంత్రి సంద్యారాని తీవ్రంగా స్పందించారు. రామభద్రపురం మండలం జీరికవలస గ్రామానికి చెందిన ఎర్రాపుదొర తన ఐదు నెలల సొత మనవరాలిపై అఘాయిత్యానికి పాల్పడటం చాలా దారుణమని అలాగే మానవ మృగాలను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి వారిని చట్టపరంగా నడిరోడ్డుపై ఉరిశిక్ష వేసి శిక్షించాలని కోరారు. అలాంటి విక్ష/ల వేస్తే గాని ఇలాంటి మానవ మృగాలకు బుద్ధి రాదని స్పష్టం చేశారు. వీరికి ఏ లాయర్లు కోర్టులు బెయిల్ ఇవ్వకుండా కఠిన శిక్ష పడేలా చేయాలని అప్పుడే ఇలాంటి వారికి తమ చేసిన తప్పు ఏమిటో తెలిసి వస్తుందని మంత్రి సంద్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు.

# ఈపీఎఫ్ పింఛన్ పెంపుదల కోసం పార్లమెంటులో ప్రశ్నించండి



గరివిడి, జూలై 14 ప్రభాతవార్త :

కార్మికుల భవిష్య నిధి పింఛన్ తొమ్మిది వేలకు పెంచాలని కోరుతూ విజయనగరం ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడుకి ఈపిఎఫ్ పింఛన్ దారుల సంఘం నాయకులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో ఎంపి సతీమణికి తమ విజ్ఞాపన పత్రాన్ని అందించి తమ గోడు వెళ్ళగక్కుకున్నారు. 18 నుంచి జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో ఈపిఎఫ్ పింఛన్ తొమ్మిది నెలలకు పెంచాలని కోరాలని వారు ఎంపికి విన్నవించారు. కర్మాగారాల్లో పనిచేసి చితికి పోయిన శ్రామిక వర్గం ఉద్యోగ విరమణ అనంతరం రెండు వేలు పింఛన్ పొంది దయనీయ స్థితిలో కొట్టి మిట్టాడుతున్నారు. ప్రభుత్వం ఈపీఎఫ్ పింఛన్ అంశంలో ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ఎంపి సమావేశాల్లో గళం విప్పి రిటైర్డ్ శ్రామిక వర్గానికి పింఛన్ పెంపుదల చేసి న్యాయం చేయాలని కోరారు. ఈపిఎఫ్ పెన్షనర్ల సంఘం జిల్లా బాధ్యులు అంబళ్ళగౌరినాయుడు, గరివిడి మండల నాయకులు ఓ.ఎస్.ఎస్ మూర్తి బట్టా జగదీష్, కలిశెట్టి సూరప్పుడు, గంట్యాడ అప్పలరాజు తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.



# అక్రమ నిర్మాణాలు తొలగింపు

భోగాపురం, జూలై 14 ప్రభాతవార్త :

వైసీపీ హయాంలో నెల్లిమర్ల నియోజకవర్గం మోపాడ పంచాయతీలో గల ప్రభుత్వ వైద్యశాల వద్ద అక్రమంగా నిర్మించి పశువులషెడ్ నెల్లిమర్ల నియోజవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆదేశాల మేరకు కలెక్టర్ ఆద్వర్యంలో అక్రమ నిర్మాణాలు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం

## ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తాం

విజయనగరం, జూలై 14 ప్రభాతవార్త ప్రతినిధి :



బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి భరోసా ఇచ్చారు. అత్యాచారానికి గురైన శిశువు కుటుంబాన్ని ఘోషాసుపత్రిలో ఆదివారం ఆమె పరామర్శించారు. బాలికకు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. శిశువుకు మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యులను ఆదేశించారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాల అండగా ఉంటామని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మంత్రి సంద్యారాణి మీడియాతో మాట్లాడుతూ బాధిత శిశువు కుటుంబానికి అన్నిరకాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రకటించారు. చట్టపరంగా అందించాల్సిన ఆర్థిక సాయాన్ని వెంటనే అందిస్తామనానరు. నిందితుడిని వీలైనంత త్వరగా, కఠినంగా శిక్షించేందుకు పాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు ఐదు నెలలు శిశువపై అత్యాచారానికి ఒడిగట్టిన ఇటువంటి మానవ మృగాలకు, కనీసం బెయిల్ కూడా రాకుండా చూడాలని న్యాయవాదులకు ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బాలికలు, మహిళందరికీ రక్షణ కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఆ దిశగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చర్యలు తీసకుంటున్నారని సంద్యారాణి తెలిపారు. ఆమె వెంట ఐసిడిఎస్ పి.డి బి.శాంతకుమారి, రామభద్రపురం తహాశీల్దార్ సులోచనారాణి, ఇన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆ స్మశాన స్థలం ప్రభుత్వానిదే

## సామాజిక అవసరంగానే స్మశానం ఏర్పాటు చేశాం- చిక్కాల దంపతులు,వైసిపి నాయకులు స్పష్టీకరణ

నెల్లిమర్ల, జూలై 14 ప్రభాతవార్త :



నెల్లిమర్ల నగరపంచాయితీ పరిధిలోని తామస్‌పేట ప్రజలకు చంపావతి నది పరీవాహక ప్రాంతంలో స్మశానం ఏర్పాటు చేసిన స్థలం ప్రభుత్వానిదని, ఈ విషయంలో మిల్లు యాజమాన్యం పెత్తనమేమిటని నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, పూన పాటి రగ ఎఎంసి మాజీ చైర్‌పర్స న చిక్కాల అరుణకుమారి, నగరపంచాయితీ వైస్ చైర్మన్‌లు సము ద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు ప్రశ్ నించారు. నెల్లిమర్లలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.స్మశానం ఏర్పాటు చేసిన స్థలం ప్రభుత్వానికి చెందిన ఇరిగేషన్ పోరంబోకు (సర్వే.నం.27) అని వారు తెలిపారు. వందల సంవత్సరాలుగా తామస్‌పేట ప్రజలు స్మశానం లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, ఈ విషయాన్ని గమనించి చంపావతి నదికి ఆనుకుని ఉన్న స్థలాన్ని అందరి ప్రయోజనం కోసం స్మశానం గా మార్పు చేశామని, ఇందుకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు కోసం నెల్లిమర్ల నగరపంచాయితీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి రెవెన్యూ అధికారులకు నివేదించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఇటీవల జారీ అయిన కోర్టు ఆదేశాల ప్రకారం ఆ తర్వాత కాలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా నిలుపుదల చేయడం జరిగిందని వారు వివరించారు. అయితే స్మశానం అభివృద్ధికి ఆర్థికంగా సహకరించిన పలువురు దాతలకు రెవెన్యూ అధికారులు ఇటీవల నోటీసులు జారీ చేయడం బాధాకరమని , దీనిపై తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని వారు చెప్పారు. ఈ సమస్యపై సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌లో వినతి పత్రం అందజేయనున్నట్లు సాంబశివరావు, అరుణకుమారి, రామారావు, వెంకటకృష్ణారావు చెప్పారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్,చిక్కాల సుమతి, వైసిపి నాయకులు బూర సత్తిబాబు, మజ్జి గణేష్, మహంతి అప్పలనాయుడు, ఇడదీసి శ్రీనివాసరావు, బోని మధు తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అదితి...!.

విజయనగరం, జులై 14 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా స్థాయి 17వ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలన్నారు. క్రీడల వలన ఆత్మ రక్షణతో పాటు క్రమ శిక్షణ, పట్టదల, మానసిక ధైర్యం కలుగుతాయన్నారు.తైక్వాండో అనేది ఆత్మ రక్షణకు తోడ్పడుతుందన్నారు. క్రీడలలో మరింతగా రాణించి ఉన్నత స్థాయికి రావాలని ఆమె ఆకాంక్షించారు. తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు గురాన అయ్యలు మాట్లాడుతూ ఈ పోటీలకు జిల్లావ్యాప్తంగా 170 మంది హాజరయ్యారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారిని ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఆయన సతీమణి సింధు కూడా పాల్గొన్నారు. కాగా కార్యక్రమం అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ పోటీల్లో మొదటి స్థానాన్ని విజయనగరం, రెండవ స్థానం బొబ్బిలి, మూడవ స్థానం పార్వతీపురం గెలుపొందాయని నిర్వాహకులు తెలిపారు.




# కిమిడి నాగార్జున అధ్యక్షతన విజయనగరం పార్లమెంటు సమన్వయ కమిటీ సమావేశం

విజయనగరం, జూలై 14, ప్రభాతవార్త



విజయనగరం పార్లమెంటు సమన్వయ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి హాజర య్యారు. వీరితో పాటు సమావేశంలో రాష్ట్ర మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కావలి ప్రతిభా భారతి, శాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# విజయనగరం జిల్లాలో అమానుషం...!.



రామభద్రపురం (విజయనగరం జిల్లా), జులై 14 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో దారుణం జరిగింది. మండలంలోని జీలికవలస గ్రామంలో అమానుషమైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముక్కుపచ్చలారని ఆరు నెలల పసికందుపై అత్యాచారం చేసిన సంఘటన వెలుగు చూసింది. జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. కొండకెంగువ పంచాయతీ జీలికవలస గ్రామానికి చెందిన ఆరు నెలల పసికందుపై వరుసకు చిన తాత అయిన వ్యక్తి అత్యాచారం చేశాడని డీఎస్పీ శ్రీనివాసరావు చెబుతూ సంఘటనకు సంబంధించిన అంశాలను వివరించారు. జన్నివలస పంచాయతీ నేరళ్ళవలస గ్రామానికి చెందిన బోయిన ఎరకన్న దొర (40) చుట్టరికానికి జీలికవలస గ్రామానికి వచ్చాడు. శనివారం పసికందుకు తల్లి స్నానం చేయించి ఉయ్యాలలో వేసింది. అనంతరం పసికందు తల్లి నిత్యావసరాలు కొనేందుకు వెళ్ళింది. ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న ఎరకన్న ఉయ్యాలలో ఉన్న పసికందును బయటకు తీసి అత్యాచారానికి ఒడిగట్టాడు. ఆ పసికందు ఏడవడంతో సమీపంలోనే ఉన్న పసికందు అక్క చెల్లి ఏడుస్తోందని, త్వరగా రావాలని తల్లిని పిలిచింది. క్షణాల్లో పసికందు తల్లి ఇంట్లోకి రావడం చూసిన ఎరకన్న పసికందును ఉయ్యాలలో పడేశాడు. ఉయ్యాలకు రక్తం మరకలు ఉండడాన్ని చూసిన పసికందు తల్లి కర్ర తీసుకుని ఎరకన్నను కొట్టేందుకు ప్రయత్నించింది. దీంతో అప్పటికే మద్యం మత్తులో ఉన్న ఎరకన్న బయటకు పరుగు పెట్టి పరారయ్యాడు. చుట్టు పక్కల గ్రామస్తులు వెంబడించినప్పటికీ అతడు దొరకలేదు. పసికందు తల్లి వెంటనే గ్రామస్తుల సహకారంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విషయాన్ని తెలియచేసింది. పోలీసులు తొలుత పసికందును ప్రాథమిక చికిత్స కోసం బాడంగి పీహెచ్‌సీకి అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయనగరంలోని ఘోషాసుపత్రికి తరలించారు. పసికందుపై అత్యాచారం జరిగిందని అక్కడి వైద్యులు నిర్ధారించిన అనంతరం దుర్ఘటనకు పాల్పడిన ఎరకన్నపై పోక్సో కేసు నమోదు చేశామని డీఎస్పీ శ్రీనివాసరావు వివరించారు. అంతేకాకుండా ఆదివారం ఉదయం ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు నేరెళ్ళవలస వెళ్ళి ఎరకన్నను అదుపులోకి తీసుకున్నారని, అతడిని సోమవారం కోర్టులో ప్రవేశపెడతామని డీఎస్పీ చెప్పారు. బొబ్బిలి గ్రామీణ సీఐ బి.తిరుమలరావు, ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, ఏఎస్ఐ అప్పారావు, ఇతర పోలీసు సిబ్బంది నాగార్జున, లీల కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం...!.

### -మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

రామభద్రపురం మండలంలో జరిగిన అమానుష సంఘటనపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆమె ఆదివారం మధ్యాహ్నం విజయనగరం వచ్చి ఘోషాసుపత్రిలో పసికందు కుటుంబాన్ని పరామర్శించారు. పసికందుకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని ఆమె స్పష్టం చేశారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి...!.

### --హోమ్ మంత్రి వంగలపూడి అనిత

విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో జరిగిన సంఘటనపై హోమ్ మంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలను ఆమె సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇదే సంఘటనకు సంబంధించి విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజుతో పాటు అధికారులతో కూడా అనిత మాట్లాడారు. నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసు అధికారులను ఆదేశించారు.

## జెడ్పీ ఛైర్మన్ దిగ్భ్రాంతి...!.

రామభద్రపురం మండలంలో జరిగిన అత్యాచార సంఘటనపై విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తీవ్రంగా స్పందించారు. సంఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటనను తీవ్రంగా ఖండించడంతో పాటు పసికందు ఆరోగ్య పరిస్థితి గురించి సంబంధిత అధికారులను, ఆస్పత్రి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. పసికందుకు మరింత మెరుగైన వైద్యం అందించాలని సూచిస్తూ నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# నిందితుడిని కఠినంగా శిక్షించాలి...!.

## -జనసేన నాయకుడు గురాన అయ్యలు

విజయనగరం, జులై 14 ప్రభాతవార్త ప్రతినిధి



రామభద్రపురం మండలంలో జరిగిన అత్యాచార సంఘటనపై జనసేన నాయకుడు గురాన అయ్యలు తీవ్రంగా స్పందించారు. సంఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటనను తీవ్రంగా ఖండించడంతో పాటు పసికందుకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా నిందితుడిని కఠినంగా శిక్షించడంతో పాటు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్యాకల్టీ డెవలప్‌మెంటు ప్రొగ్రాం విజయవంతం

విజయనగరం, జూలై 14 ప్రభాతవార్త ప్రతినిధి :

విజయనగరంలోని ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) డేటా ఇంజనీరింగ్ విభాగం డీఎస్‌టి-సెర్బ్ స్పాన్సర్ చేయబడిన ఇంటిలిజెంట సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ బ్లాక్ చెయిన్‌టెక్నాలజీ, తాజా ట్రెండ్స్ అప్లికేషన్స్‌పై ఒక వారం ప్యాకల్టీ డెవలప్‌మెంటు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. వాలెడక్టరీ పంక్షన్ ద్వారా ఆ వారం పూర్తిగా ఆసక్తికరమైన సెషన్లు, ప్రాక్టికల్ వర్క్‌షాప్‌తో ముగిసింది. ఎంవిజిఆర్ ఐ.క్యూ.ఏ.సి కన్వీనర్ డాక్టర్ వి.నగేష్ ముఖ్య అతిథిగా ముగింపు సమరోహోంలో స్పీకర్‌గా పాల్గొని ఈ కార్యక్రమం అంతా చురుకుగా నిమగ్నమై ఉత్సాహంగా ప్యాకల్టీ పార్టిసిపెంట్స్, రీసెర్చ్ స్కాలర్లు పాల్గొన్నారని కన్వీనర్ కొనియాడారు. ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ఆర్.రమేష్, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.ఎస్.సీతారామరాజు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి సర్టిఫికేట్‌ను అందించడంతో ముగిసింది.



# శ్రీకాకుళం వార్త



## ఎరువులు, విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలి

### రాష్ట్రష వ్యవసాయశాఖమంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన ఆదివారం నిమ్మాడ గ్రామంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతుల కోసం అమలు చేస్తున్న గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ (జీఏపీ), పొలంబడి, భూసార పరిరక్షణ, పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, రాయితీపై విత్తనాలు సరఫరా, గ్రామస్థాయిలో విత్తనోత్పత్తి, వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రీయ వ్యవసాయం వంటి శాస్త్రీయ అంశాలపై పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది పారదర్శకంగా రైతులకు సేవలు అందించాలని, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రైతుల సమస్యలకు సకాలంలో సూచనలు అందించాలని పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతులను ముందుకు నడిపించడానికి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయాధికారులు ఉన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్




రణస్థలం, జూలై 14ప్రభాతవార్త

రక్తదానం చేయడం వలన ప్రాణదానం చేసినంత ఫలితం ఉంటుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. లావేరు మండలం గురుగుబిల్లి గ్రామంలో మహా మాధురి చారిటబుల్ ట్రస్ట్ నూతన ప్రారంబోత్సవ సందర్భంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేయడంలో యువత స్వచ్ఛందంగా ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆయన రక్తదానం చేసిన ప్రతీఒక్కరిని అభినందిస్తూ పండ్లు, ఎనర్జీడ్రింక్ అందిస్తూ ట్రస్ట్ తరుపున సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాడిత లక్ష్మణరావు, తెదేపా, బీజేపీ నాయకులు ఇనపకుర్తి తోటయ్యదొర, లుకలాపు అప్పలనాయుడు ముక్కు ఆదినారాయణ, బాడిత చిట్టిబాబు, బాడిత వెంకటరావు, ట్రస్ట్ ప్రతినిధులు జాన్ దండాసి, ఉపాధ్యాయులు దువ్వాన అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త

కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ ఇటీవల వైజాగ్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న ఆముదాలవలసలకు చెందిన గయ సందీప్‌కు విఫర్ నీడ్ అసోసియేషన్ (అమెరికా) 10వేలు రూపాయలు ఆర్థికసాయం అందించింది. ఆపరేషన్ అనంతరం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో బాధితునికి సంతబొమ్మాళి మండలం యరకన్నపేట కాలనీకి చెందిన ఇచ్ఛాపురం లచ్చయ్యకు 10వేల రూపాయలు, వల్లేవలస గ్రామానికి చెందిన డయాలసిస్ పేషెంట్ దుర్గారావుకు రూ.10వేలు విఫర్ నీడ్ సంస్థ అందించారు. పై ముగ్గురు బాధితులకు ఈ సహాయాన్ని మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ వల్లేవలస సభ్యులు ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో మనబడి అసోసియేషన్ ప్రతినిదులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, రావాడ గోవిందరావులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు వెళ్లే రహదారిని శుభ్రపర్చిన యువత



సంతబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త

గ్రామాల్లో ఎటువంటి సమస్యలకైనా పరిష్కారం చూపగలం అని నిరూపించారు సంతబొమ్మాళి గ్రామానికి చెందిన యువకులు. గతంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన యువత తాజాగా పిచ్చి మొక్కలతో నిండిన సంతబొమ్మాళి స్మశాన వాటిక రహదారి ఆదివారం శుభ్రపరిచారు. స్థానిక ఎర్రబంద సమీపంలో ఉన్న స్మశానవాటిక రహదారి పిచ్చిమొక్కలతో నిండి చెత్త చెదారంతో దుర్భరంగా తయారైంది. ఇది పరిశీలించిన యువత ముందుకొచ్చి పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రపరిచారు. అలాగే రహదారికి ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ ప్రధాన రహదారిపై బహిరంగ మలవిసర్జన చేసిన వారికి 500 రూపాయలు జరిమానా విధించే విధంగా పంచాయతీ నుంచి హెచ్చరిక జారీ చేయించారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్ పంచాయతీ జనసేన నాయకులు దూబ భాస్కరరావు, యువకులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లికి వెండి పంచపాత్ర, ఉద్దరిని కానుకగా అందజేసిన జడ్జి హరిప్రియ

కోటబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త



స్థానిక శ్రీకొత్తమ్మతల్లికి నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి చందక హరిప్రియ రూ.26వేలు విలువ చేసే వెండి వస్తువులు పంచపాత్ర, ఉద్దరినిలు కానుకగా ఆదివారం అమ్మవారి సన్నిధిలో ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణకు అందజేశారు. 263 గ్రాముల 200 మిల్లి గ్రాముల బరువు కలిగిన వెండి వస్తువులైన ఉద్దరిని, పంచపాత్రలు అమ్మవారికి కానుకగా అందజేశారు. వీరికి ఆలయ ఈఓ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రాజేష్ అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మవారి విశిష్టతను వివరించి ప్రసాదం అందజేశారు. ఆమె వెంట పలువురు న్యాయవాదులు ఉన్నారు.

## నారాయణ కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

కంచిలి, జూలై 14 ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో పెద్ద అంపురం గ్రామానికి చెందిన ఎదూరు నారాయణ మరణించడం జరిగింది. నారాయణ కుటుంబ పరిస్థితి బాగోలేక పలు సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేశాయి. అలాగే నారాయణతో కలిసి మఠం సరియాపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న తోటి పదవ తరగతి 2001 బ్యాచ్ స్నేహితులు కలిసి తలో చెయ్యి వేసి రూ.40,700లు సేకరించి వాళ్ల పాప జెస్సీ పేరు మీద సుకన్య యోజనలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ డాక్యుమెంట్‌ని వాళ్ల కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2001 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన వాసాల రమేష్, పైల వెంకటరావు, అశ్విని, వాసు, ఖగరాజు, సంతోష్, కేశవ, అంపురం గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మనిషి జీవన గమనంలో యోగా భాగం కావాలి

### మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బగ్గు సుగుణమ్మ



నరసన్నపేట, జూలై 14 ప్రభాతవార్త

యోగాతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, మనిషి జీవన గమనంలో యోగా భాగం కావాలని మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బగ్గు సుగుణమ్మ అన్నారు. ఆదివారం గుండివిల్లిపేట సర్వమంగళ కళ్యాణ మండపంలో ఆనందం ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమం ఈ నెల 9 నుంచి 14 తేదీ వరకు, తిరిగి ఆనందోత్సవం ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్స్ డాక్టర్ కింజరాపు అమ్మనాయుడు, సందీప్, సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కింజరాపు సూర్యనారాయణ, యాళ్ల వేణుగోపాలరావు, శిమ్మ జగన్నాధం, యోగా శిక్షణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీ అవినీతి నిరూపించి జైలుకు పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి



కొత్తూరు, జూలై 14 ప్రభాతవార్త

వైకాపా జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావుచేసిన తప్పులను సాక్ష్యాధారాలతో నిరూపించి నీకు జైలుకు పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కొత్తూరు మండల తెలుగుదేశం నేతలు అన్నారు. ఆదివారం మండలంలోని రెండో అతిపెద్ద కూడలి అయిన మెట్టూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నీవు నిజాయితీ పరుడువైతే పోలీస్ స్టేషన్‌లో నీపై రౌడీషీట్ ఎందుకు ఓపెన్ చేశారని సూటిగా సమాధానం ఇవ్వాలని అన్నారు. నీ కుటుంబ సభ్యుల పేరు మీద అక్రమ కట్టడాలు చేపట్టి ప్రభుత్వ భూములకు పట్టాలు చేసుకున్నది నీవు కాదా అని వారు ప్రశ్నించారు. నిర్వాసితుల ప్యాకేజీ అక్రమాలపై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు జరిపి కోటి ఐదులక్షలు రికవరీ కట్టమనడం వాస్తవం కాదా అన్నారు. చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మాతల గాంధీ, మెట్టూరు బిట్ 1వ సర్పంచ్ అదపాకల శంకరరావు, కొయిలాపు శ్రీనివాసరావు, అరుబోలు ధశరధరావు, తీమర జగదీశ్వరరావు, వావిలాపల్లి వెంకటరమణ, టోంపల తిరుపతిరావు, ముగితి కృష్ణ, పెద్దిన అమర్నాథ్, బర్రె గోవిందరావులతో సహా పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పాలపోలమ్మ సంబరాలు



సంతబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త

మండలంలో నౌపడ గ్రామంలో ఆదివారం కోర్కెలు తీర్చే తల్లి, కొంగు బంగారమైన శ్రీపాలపోలమ్మ గ్రామదేవత (బల్లోల సంబరం) సందడిగా గ్రామస్తులు, యువత, లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో



ప్రారంభించారు. పగటి వేషాలు, సినీ కోలాటం, డీజే డాన్సులతో గ్రామంలో అన్ని వీధుల్లో యువకులు సందడి చేశారు. పోలమ్మ తల్లి ఆలయానికి, అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలంకరణతో అందంగా తీర్చిదిద్దారు. రాత్రికి నరసన్నపేట వారిచే సభ్యుల ఆధ్వర్యంలో బుర్రకథ ఏర్పాటు చేశారు. సోమవారం పగటి వేషాలు, శివ పార్వతి, అఘోరాలు నృత్యం, మెగా డాన్స్ నిర్వహించబడునని మంగళవారం తెల్లవారుజాము నుంచే పసుపు కుంకుమ మొక్కుబడులు చెల్లించడం, ముర్రాటలతో ఊరేగింపు, తీర్థప్రసాదాలు స్వీకరించడం,పులి వేషాలు, రాత్రికి యువకులచే డీజే ఊరేగింపు వంటి కార్యక్రమాలు జరుపబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీతయ్య ఫౌండేషన్‌కు వాటర్ ప్యూరీఫైర్ అందజేత



కంచిలి, జూలై 14 ప్రభాతవార్త

సీతయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో ఆశ్రయం పొందుతున్న గిరిజన విద్యార్థులకు సహాయంగా మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో పద్మనాభం గ్రామ యువకులు, ప్రాణదాత బ్లడ్ బ్యాంకు పలాస మేనేజర్ సాయి మహంత్, మణికంఠ మహాపాత్రో, మంగి శివకృష్ణలు 26వేల రూపాయలు విలువైన అక్వా వాటర్ ప్యూరీఫైర్‌ను సహాయంగా అందజేశారు. ఆశ్రమ విద్యార్థులకు తాగునీరు కల్పనకు వస్తు రూపంలో సహాయం అందించిన పద్మనాభపురం గ్రామ యువతకు, సహచర స్వచ్ఛంద సంస్థ మిత్రులకు సీతయ్య ఫౌండేషన్ తరపున ఆశ్రమ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహన్ సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పద్మవ్యూహంలో ఆముదాలవలస!



ఆముదాలవలస, జూలై 14 ప్రభావార్త

ఆముదాలవలస పట్టణంలో ప్రధాన రహదారికి అనుసరించి షాపులు, ఇళ్లు ఉండడంతో ప్రధాన రహదారి చాలా దారుణంగా తయారైందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా షాపుల ముందు దుకాణాలు, తోపుడు బండ్లు పెట్టడం వల్ల బస్సులు, లారీలు, వ్యాను తదితర వాహనాలు ప్రయాణించడం వల్ల పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచి ఏకధాటిగా రైల్వేస్టేషన్ రోడ్డులో నిరంతరం ట్రాఫిక్ జామ్ వల్ల రైల్వే ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు బస్సులు, ఆర్టీసీ బస్సులు ఒకదాని పక్కన ఇంకొకటి పెట్టడం వల్ల వెనుక నుంచి వచ్చిన వాహనదారులకు గంటల కొలది దారి లేకపోవడంతో ఒకానొక సమయంలో రైల్వే ప్రయాణీకులు రైలు తప్పిపోయి వెనుదిరిగే పరిస్థితులు చాలా ఉన్నాయి. ఆముదాలవలసకు చెందిన కొన్ని ప్రైవేటు బస్సులు పోటీ పడి రోడ్డు మీద నిలిపి వేసి గంటల కొలది బస్సులు తీయకపోవడంతో ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీటికి తోడు రోడ్ల మీద ద్విచక్ర వాహనాలు రోడ్డుకి అడ్డంగా నిలపడంతో ప్రజల అసహనానికి గురవుతున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న షాపుల యజమానులు కాలువలు కప్పి వేసి తోపుడు బండ్లు పెట్టడం వల్ల ఇరుకైన రోడ్లతో ప్రయాణీకులు బాధలు వర్ణణాతీతం. ఉదయం విద్యార్థులు బస్సులు కోసం నిరీక్షణ చేసిన సమయంలో ఆటోలు, ప్రైవేటు వాహనాలు హడావుడి అంతా ఇంత కాదు. వాటికి తోడుగా వ్యాపారస్తులు తమ యొక్క సరుకులను రోడ్డు మీద నిలిపి లారీలను అన్‌లోడింగ్ చేస్తున్నారు. ప్రైవేటు బస్సులు అప్పట్లో కృష్ణాపురం జంక్షన్ వరకు వెళ్లేది ఇప్పుడు పాలపోలమ్మ గుడి దగ్గరలో యూటర్న్ చేసి తిప్పడం వల్ల చాలా సేపు అక్కడ ట్రాఫిక్ నిలిచిపోతుంది. గతంలో రైల్వేస్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ నియంత్రణ నిమిత్తం పోలీసులు ఉండేవారు. కానీ అక్కడ ఇటీవల ఎవరు లేకపోవడంతో ప్రైవేటు బస్సు యజమానులు తమకు నచ్చిన రీతిలో రోడ్ల మీద పెట్టి ప్రయాణీకులకు ఇబ్బందులు గురి చేస్తున్నారని పలువురు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఆముదాలవలస ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నూతన ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆముదాలవలస ట్రాఫిక్‌పై దృష్టి పెట్టి వాటి నివారణకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

ఆముదాలవలస, జూలై 14 ప్రభాతవార్త



ఆముదావలస మండలం వంశధార, నాగావళి నదీ ప్రాంతాల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు చేపడతామని తహశీల్దార్ వేణు గోపాలరావు అన్నారు. ఆముదాలవలస మండలం కొత్తవలస వద్ద నాగావళి నదీ ప్రాంతం నుంచి రాత్రి సమయాల్లో ఇసుక ట్రాక్టర్‌లతో తరలిస్తున్నారని కొందరు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో తహశీల్దార్ స్పందించి నదీ ప్రాంతానికి వెళ్లే రహదారిలో జెసిబిలతో ఎటువంటి వాహనాలు వెళ్లకుండా గోతులు తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దులబళ్లు ద్వారా ఎవరైనా ఇసుక రవాణా చేసుకోవచ్చని అయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శి సర్టిఫికేట్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎం.శిరీష, వీఆర్వో రాంబాబు ఉన్నారు.

15-7pg10.qxd:15-7pg10.qxd 1/1/02 5:42 AM Page 1



ఆట

# వింబుల్డన్ ఛాంపియన్‌గా క్రిచికోవా



**ఢిల్లీ:** వింబుల్డన్ మహిళల సింగిల్స్ విభాగంలో కొత్త ఛాంపియన్ అవతరించింది చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెన్నిస్ ప్లేయర్ బార్బరా క్రిచికోవా వింబుల్డన్-2024 టైటిల్ సాధించింది. లండన్ వేదికగా జరిగని ఫైనల్లో క్రిచికోవా ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలిపై గెలుపొందింది. 6-2, 2-6, 6-4 తేడాతో జాస్మినను ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం కనపరచిన ప్రపంచ 31వ ర్యాంకర్ క్రిచికోవా వరల్డ్ 7వ ర్యాంకర్ జాస్మిన్‌కు చెమటలు పట్టించింది. అయితే రెండో సెట్‌లో మాత్రం క్రిచికోవాను సమర్థవంతంగా జాస్మిన్ ఎదుర్కొంది. ఈ క్రమంలో కీలకమైన మూడో సెట్‌లోనూ దూకుడుగా ఆడిన జాస్మిన్ తన ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టగలిగింది. కానీ వెంటనే దాని నుండి తిరిగి కోరుకున్న క్రిచికోవా ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా దూకుడును ప్రదర్శించి, జాస్మిన్‌కు మరో అవకాశం ఇవ్వకుండా దూసుకుపోయింది. కాగా 28 ఏళ్ల క్రిచికోవా 2021లో ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ ట్రోఫీని గెలిచింది. మరోవైపు 28ఏళ్ల జాస్మిన్ గతనెలలోఫ్రెంచ్‌ఒపెన్ ఫైనల్లో ఇగా స్వియాటెక్ చేతిలో ఓడిరన్నరప్‌తో సరిపెట్టుకుంది. తాజాగా మహిళావింబుల్టన్ సింగిల్స్ ఫైనల్లోనూ ఆమెకు ఇలా చేదు అనుభవమే ఎదురైంది.

# ఢిల్లీ క్యాపిటల్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఔట్

## కొత్త కోచ్‌గా సౌరభ్ గంగూలీ!



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో మెగా వేలం జరగనున్న నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ క్యాపిటల్ జట్టు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న రికీ పాంటింగ్‌ను ఆ బాధ్యతల నుండి తొలగించింది. ఈ మేరకు ఢిల్లీ ఫ్రాంచైజీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ 7 సీజన్ల తర్వాత రికీ పాంటింగ్‌ను వదులుకుంటుంది. పాంటింగ్‌తో జర్నీ అద్భుతం. థ్యాంక్యూ కోచ్ అంటూ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. దీంతో ఢిల్లీతో పాంటింగ్‌కు ఉన్న అనుబంధం ముగిసినట్లయింది. కాగా 2018లో రికీ పాంటింగ్ ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో చేరాడు. అప్పటి నుండి ఢిల్లీ టీమ్‌కు హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన రికీ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 వరకూ ఆ పదవిలో కొనసాగాడు. అయితే ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఛాంపియన్‌గా నిలపడంలో పాంటింగ్ విఫలమయ్యాడు. కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి సీజన్‌లోనే ఢిల్లీ క్యాపిటల్ జట్టు ఆఖరి స్థానంలో నిలవగా, 2019 సంవత్సరంలో ప్లే ఆఫ్స్, 2020లో ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత 2021లో ప్లే ఆఫ్స్‌కు చేరిన ఢిల్లీ క్యాపిటల్స్ 2022, 2023, 2024 సీజన్‌లలో టాప్-4లో నిలవలేకపోయింది. కాగా ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్‌కు డైరక్టర్‌గా ఉన్న సౌరభ్ గంగూలీకి హెడ్ కోచ్ పదవి దక్కే అవకాశం ఉంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ పదవి పై సౌరభ్ కూడా ఆసక్తి కనపరుస్తున్నాడు. కొత్త కోచ్ గురించి ఫ్రాంచైజీ త్వరలోనే ఒక ప్రకటన చేయనుంది. ఈ విషయమై సౌరభ్ స్పందిస్తూ 2025 ఇండియ్ ప్రీమియర్ లీగ్ కోసం ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఈ సారి ఢిల్లీ క్యాపిటల్స్ ఛాంపియన్స్‌గా నిలవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. భారత్‌కు చెందిన వారిని హెడ్ కోచ్‌గా నియమించాలని మేనేజ్‌మెంట్‌తో మాట్లాడతానని చెప్పాడు. ముఖ్యంగా తాను హెడ్ కోచ్ అవ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. ఈ సారి వేలంలో చురుగ్గా పాల్గొనాలని, కొత్త ప్లేయర్లను జట్టులోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గంగూలీ అభిప్రాయపడ్డాడు.

# వరల్డ్ ఛాంపియన్స్‌గా భారత్ లెజెండ్స్

## ఫైనల్లో చిత్తయిన ప్రత్యర్థి పాకిస్థాన్

### 5 వికెట్ల తేడాతో టోర్నీ కైవసం చేసుకున్న టీమిండియా



**ఢిల్లీ:** వరల్డ్‌నఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీ విజేతగా టీమిండియా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ఛాపియన్‌పై 5 వికెట్ల తేడాతో టీమిండియా ఛాంపియన్ ఘన విజయం సాధించింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ నాయకత్వంలో భారత్ ఆటగాళ్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. దాయాది పాక్‌పై భారత్ సత్తా ఏమిటో చూపించి చిత్తుగా ఓడించారు. ఈ గెలుపుతో భారత్ ఛాంపియన్లు ట్రోఫీపై తమ పేరును నిలబెట్టుకున్నారు. ఈ ఫైనల్ పోరులో తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకుని భారత్‌కు 157 పరుగుల టార్గెట్‌ను విధించింది. టీమిండియా 19.1 ఓవర్లలో కేవలం 5 వికెట్లు కోల్పోయి ఈ లక్ష్యాన్ని అందుకుంది. ఈ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భాగంగా లీగ్ రౌండ్‌లో పాక్ చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు, ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను టీమిండియా సొంతం చేసుకుంది. భారత్ తరపున అంబటి రాయుడు మెరుపు హాఫ్ సెంచరీతో మెరిశాడు. 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 50 పరుగులు చేసిన రాయుడు తదుపరి ఔటయ్యాడు. రాబిన్ ఊతప్ప 10 పరుగులు చేశాడు. సురేష్ రైనా 4 పరుగులతో వెనుదిరిగాడు. గురుకీరత్ మాన్ 34 పరుగులు చేశాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్‌లు భారత్‌కు విజయాన్ని అందించారు. ఇర్ఫాన్ విన్నింగ్ షాట్ కొట్టాడు యువరాజ్ 15 పరుగులు, ఇర్ఫాన్ 5 పరుగులు చేశారు. ఆఖర్లో యూసుఫ్ పఠాన్ 16 బంతుల్లో 30 పరుగులు, 1 ఫోరు, 3 సిక్స్‌లతో మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను విజయానికి చేరువ చేశాడు. పాకిస్థాన్ బౌలర్లలో అమిరాన్ యమీన్ 2 వికెట్లు తీశాడు. సయీత్ అజ్మల్, వాహబ్ రియజ్, షోయబ్ మాలిక్ తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా అంబటి రాయుడు నిలవగా, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు యూసఫ్ పఠాన్‌ను వరించింది. కాగా అంతకు ముందు టాస్ గెలిచిన పాకిస్థాన్ బ్యాటింగ్ ప్రారంభించింది. పాక్ బ్యాటర్లలో షోయబ్ మాలిక్ అత్యధికంగా 41 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడితో పాటు, క్రమాన్ అక్మల్ 24 పరుగులు, మక్సూద్ 21 పరుగులతో రాణించారు. ఇక మిస్బా ఉల్ హక్ 18 పరుగులు, సోహైల్ తన్వీర్ 19 పరుగులు, షర్జీల్ ఖాన్ 12 పరుగులు చేశారు. దీంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. భారత్ తరపున అనురీత్ సింగ్ 3 వికెట్లు తీశాడు. అలాగే ఆర్ వినయ్ కుమార్, నేగి, ఇర్ఫాన్ పఠాన్ చెరో వికెట్ తీశారు.

## చెస్ ఒలింపియాడ్‌లో గ్రాండ్ మాస్టర్ అర్జున్

ఢిల్లీ: ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసి అర్జున్ పోటీ పడనున్నాడు. సెప్టెంబరులో హంగేరీలోని బుడాపెస్ట్‌లో జరిగే ఈ టోర్నీలో పోటీపడే భారత్ పురుషుల, మహిళల జట్లు ఖరారయ్యాయి. దీనికి సంబంధించి ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) చెస్ ఒలింపియాడ్‌లో పోటీ పడే ప్లేయర్లను ప్రకటించింది. పురుషుల విభాగంలో ఇరిగేసి అర్జున్‌తో పాటు, హారికృష్ణ, గుకేశ్, ప్రజ్ఞానంద, విదిత్ సంతోష్ ఉన్నారు.



# తుదిపోరులోనూ భారత్ భేరి

## 42 పరుగుల తేడాతో జింబాబ్వే ఓటమి

### 4-1తో ముగిసిన టీమిండియా పర్యటన

**ఢిల్లీ:** టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకుని 5వ, చివరి మ్యాచ్‌లోనూ భారత్ జట్టు పంజా విసిరింది. నామమాత్రమైన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టుపై 42 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. మొత్తంగా జింబాబ్వేపై 4-1తో దిగ్విజయంగా టీ 20 టోర్నీని టీమిండియా ముగించింది. భారత్ బౌలర్ ముకేశ్ కుమార్ (4/22) విజృంభణకు జింబాబ్వే బ్యాటర్లు విలవిల్లాడారు. భారత్ నిర్దేశించిన 168 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వే జట్టు 18.3 ఓవర్లలో 125 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియాను జింబాబ్వే కెప్టెన్ సికిందర్ రజా ఆదిలోనే దెబ్బకొట్టాడు. గత మ్యాచ్ హీరో యశస్వీ జైస్వాల్‌ను 12 పరుగుల వద్ద బౌల్డ్ చేసి ఆతిథ్య జట్టుకు బ్రేక్ ఇచ్చాడు. దాంతో శుభమన్ గిల్ 13 పరుగులు, అ తర్వాత వచ్చిన అభిషేక్ శర్మ 14 పరుగులతో ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేసినా ఫలించ లేదు. ముబర్‌బని ఓవర్లో అభిషేక్ ఔటైన కాసేపటికే గిల్‌ను గరవ బోల్తా కొట్టించాడు. దాంతో 40 పరుగులకే 3 కీలక వికెట్లు పడిన దశలో సంజు శాంసన్ పట్టుదలగా ఆడాడు. టాపార్డర్ విఫమైనా సంజూ శాంసన్ 58 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి ఆదుకున్నాడు. పవర్ ప్లేలోనే కష్టాల్లో పడిన జట్టును రియాన్ పరాగ్ 22 పరుగులతో కలిసి వికెట్ల పతనాన్ని అడ్డుకుని స్కోర్ బోర్డును ఉరికించాడు. నాలుగో వికెట్‌కు పరాగ్‌తో కలిసి 65 పరుగులు జోడించి జట్టు స్కోర్‌ను 100 పరుగులు దాటించాడు. హాఫ్ సెంచరీ కొట్టాక భారీ షాట్ ఆడబోయిన శాంసన్ ఔటైనా అఖర్లో శివం దూబే 26 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. గరవ వేసిన 19వ ఓవర్లో వరుసగా 4, 6, 4 కొట్లాడు. చివరి ఓవర్లో దూబే రనౌట్ అయ్యాక రింకూ సింగ్ 11 పరుగులతో నాటౌట్‌గా సిక్సర్, ఫోర్ బాదడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. దీంతో 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేకపోయింది. తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోయిన అ జట్టు క్రమ అంతరాల్లో వికెట్లు కోల్పోయి భారత్ నిర్దేశించిన స్కోరును అధిగమించ లేకపోయింది. జింబాబ్వే ఇన్నింగ్స్‌లో డియాన్ మయర్స్ టాప్ స్కోరర్ కాగా, మరుమణి, బ్రియాన్ బెన్నెట్, ఫరక్ అక్రమమ్ మాత్రమ రెండంకెల స్కోరు చేయగలిగారు. డియాన్ మయర్స్ 34 పరుగులు, తడివనశె మరుమని 27 పరుగులతో పోరాడినా మిగిలిన బ్యాటర్లు చేతెలెత్తేయడంతో ఆతిథ్య జట్టు ఓటమి నుండి తప్పించుకోలేకపోయింది. భారత్ బౌలర్లలో ముకేశ్‌తో పాటు శివమ్ దూబే, (4-0-25-2), తుషార్ దేశ్‌పాండే (3-0-26-1), వాషింగ్టన్ సుందర్ (2-0-7-1), అభిషేక్ శర్మ (3-0-20-1) వికెట్లు పడగొట్టారు.

# బీమా రంగానికి భారీ రాయితీలు!

**న్యూఢిల్లీ, జులై 14:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం దేశంలో ప్రజలందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బడ్జెట్‌లో లభించే రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలపై లెక్కలు వేసుకుంటున్నారు. బీమా రంగ నిపుణులు కూడా బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. బీమా రంగానికి ఇచ్చే రాయితీల కోసం ఎదురు చూస్తున్నారు. జీవిత బీమాపై జిఎస్‌టి తగ్గించడం, ఆరోగ్య పథకాలపై పన్ను మినహాయింపు కోసం బీమా రంగ నిపుణులు ఎదురు చూస్తున్నారు. దీనివల్ల ఊతం లభిస్తుందని ఆ రంగ నిపుణులు భావిస్తున్నారు. కేంద్రబడ్జెట్‌లో తాము ఆశిస్తున్న ప్రయోజనాలను దేశంలోని ప్రముఖ బీమా సంస్థల నిపుణులు తెలిపారు. ఆరోగ్య బీమాకు జిఎస్‌టి తగ్గించడం వారి ప్రధాన అంచనాలలో ఒకటి. అలాగే ప్రజలు, వారిపై ఆధారపడిన వారికి, సీనియర్ సిటిజన్లలైన తల్లిదండ్రులకు చెల్లించే ఆరోగ్య బీమా ప్రీమియాల కోసం సెక్షన్ 80డి కింద మినహాయింపు పరిమితి పెరుగుదల ఆశిస్తున్నారు. యూనియన్ బడ్జెట్‌లో రిస్క్ మేనేజ్‌మెంట్, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య బీమా ప్రీమియాలపై పన్ను మినహాయింపు గరిష్ట పరిమితిని రూ.75 వేలకు పెంచారు. ఎలక్ట్రిక్ వాహనాలపై బీమా కోసం ఆర్థిక మద్దతు, పన్ను ప్రయోజనాలను కల్పించాలి. సైబర్ రిస్క్, డేటా ఉల్లంఘనలను తట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి సైబర్ బీమా కోసం, అలాగే చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు పన్ను ప్రయోజనాలను అందించాలి. కార్మికుల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఆరోగ్య బీమాలను ఆయా యజమానులు తప్పనిసరిగా చేయించాలి. జీవితబీమా ఉత్పత్తులపై జిఎస్‌టిని తగ్గించాలి. జీవిత బీమా యాన్యుటీ, పెన్షన్ ఉత్పత్తులను నేషనల్ పెన్షన్ స్కీమ్‌తో అనుసంధానం చేయాలి. అధిక విలువ కలిగిన సాంప్రదాయ జీవిత బీమా ప్లాన్‌లకు దీర్ఘకాలిక మూల ధనం లాభం పన్ను విధానాన్ని ప్రవేశపెట్టాలి. బీమా ఉత్పత్తుల స్థోమత, యాక్సెసిబిలిటీని పెంపొందించే కార్యక్రమాలుచేపట్టాలి. పన్ను ప్రోత్సాహకాలను పెంచడం వల్ల ఎక్కువ మంది బీమా చేయించుకునే అవకాశం కలుగు తుంది.



దేశంలో బీమా రంగం మరింత ముందుకు వెళ్లడంతో పాటు ప్రజలకు ఆరోగ్య సంరక్షణ లభిస్తుందని చెబుతున్నారు. బీమా ఉత్పత్తులను మరింత ఆకర్షణీయంగా, విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరిస్తున్నారు. దేశంలో బీమా రంగం ఇటీవల క్రమంగా ముందుకు సాగుతోంది. ఆరోగ్యంపై ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకోవడం వల్ల బీమా పాలసీలకు ఆదరణ కూడా పెరిగింది. గతంలో పట్టణలు, నగరవాసులకే వీటిపై అవగాహన ఉండేది. ఇప్పుడు గ్రామీణులు కూడా పాలసీలు కడుతున్నారు. కేంద్ర బడ్జెట్లో బీమారంగానికి ప్రోత్సాహకాలు పెంచితే మరింత

# రెండు మూడేళ్లలో 10 లక్షల కొలువులు!

**న్యూఢిల్లీ, జులై 14:** భారతదేశ సాంకేతిక రంగంలో రానున్న 2-3 యేళ్లకుగాను 10 లక్షల మంది టెక్నాలజీ ఇంజినీర్ల అవసరం ఉందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అంచనా వేశారు. విద్యార్థుల్లో కంపెనీలకు అవసరమయ్యే నైపుణ్యాలను పెంచితే తప్పా ఈ డిమాండ్‌ను పూడ్చలేమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంగీతా గుప్తా మాట్లాడుతూ, రాబోయే 2-3 యేళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తోపాటు ఇతర రంగాల్లో అధునాతన నైపుణ్యాలు కలిగిన దాదాపు 10 లక్షల మంది టెక్ ఇంజినీర్ల అవస రం ఉంది. దురదృష్టవశాత్తు కళా శాలలు విద్యార్థులకు తగినంత ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడం లేదు. దేశవ్యాప్తంగా నెలకొనే ఇంజినీర్ల కొరతను తీర్చాలంటే విద్యార్థుల్లో పెంపొందించేలాప్రభుత్వం శిక్షణ అందించాలి. ఏఐ, బిగ్ డేటా అనలిటిక్స్, సైబర్-సెక్యూరిటీ వంటి రంగాల్లో భారీ ఉద్యోగాలు రానున్నా యి. ప్రస్తుతం ఆయా రంగాల్లో పని చేస్తున్నవారు కూడా అధునాతన నైపుణ్యాలు పెంచుకోవాలి. వేగంగా మారుతున్న డిజిటల్ టెక్నాలజీలో కొలువులు సాధించాలంటే నిత్యం కొత్త సాంకేతికతనే నేర్చుకోవాల్సిందేనని చెప్పారు. కంపెనీ అవసరాలకు తగిన నైపుణ్యాలు లేకపోవడం వల్ల 80వేల ఉద్యోగాలను భర్తీ చేయలేకపోయామని గతనెలలో టిసిఎస్ తెలిపింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఏఐపై శిక్షణ పొందిన ఉద్యోగుల సంఖ్యను కూడా రెట్టింపు చేసినట్లు చెప్పింది. ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణ సంస్థగా పేరున్న లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ జూన్‌లో తమ ఐటి, ఐటి ఆధారిత సేవల యూనిట్‌లో 20వేల ఇంజినీర్ల కొరత ఉందని పేర్కొంది. 2028లో డిజిటల్ నైపుణ్యాలకు సంబంధించిన డిమాండ్ సరఫరా అంతరం 25శాతం నుంచి 29శాతానికి పెరుగుతుందని నాస్కామ్ అంచనా వేసింది. మార్కెట్లో ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ సరైన నైపుణ్యాలు లేక కంపెనీలు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దేశ టెక్నాలజీ రంగ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఈ రంగంలో దాదాపు 5.4 మిలియన్ల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో టెక్నాలజీ సేవలు 7.5శాతంగా నమోదవుతున్నాయి.



# సిఎఫ్‌ఒను మార్చేసిన ఫండ్స్

**ముంబై, జులై 14:** ఇటీవలి కాలంలో మార్కెట్ రెగ్యులేటర్ సెబి ప్రముఖ ఫండ్ హౌస్ క్వాంట్ మ్యూచువల్ ఫండ్ కార్యాలయాల్లో ఫ్రంట్ రన్నింగ్ ఆరోపణలతో సోదాలు చేపట్టడం మార్కెట్లో పెద్ద కుదుపుకు దారి తీసిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తాజాగా కొన్ని చర్యలకు దిగింది. కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌పై అనుమానిత ఫ్రంట్ రన్నింగ్‌పై సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్ నిర్వహించిందని జూన్23న తర్వాత గార్డు మార్పు జరిగింది. మునుపటి సిఎఫ్‌ఒ రాజీనామా చేసిన ఫిబ్రవరి 2024 నుంచి కొత్త సిఎఫ్‌ఒ నియామకం పనిలో కంపెనీ ఉన్నట్లు సిఇఒ, వ్యవస్థాపకుడు సందీప్‌టాండన్ వెల్లడించారు. మాజీ సిఎఫ్‌ఒ హర్షల్ పటేల్ జనవరి 2024లో రాజీనామా చేసి, మే 19న తన చివరి రోజున పనిచేశారని కంపెనీ పేర్కొంది. కొత్త సిఎఫ్‌ఒ జూన్10న కంపెనీలో చేరగా, జులై 1న బోర్డు సమావేశం తర్వాత సిఎఫ్‌ఒగా నియమితులయ్యారు. పటేల్ 2015లో ఆర్టికల్‌షిప్ పూర్తి చేసిన తర్వాత 2016లో క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌లో చేరారు. గత 8యేళ్లలో ఆయన ప్రయాణాన్ని పరిశీలిస్తే, 2016లో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌గా ప్రయాణాన్ని ప్రారంభించి, ఫైనాన్స్‌అండ్ అకౌంట్స్ కోసం మేనేజర్, సీనియర్‌మేనేజర్‌గా పదోన్నతులు పొందుతూ ప్రస్తుత స్థాయికి చేరుకున్నారు. అయితే గతనెలలో అనుమానాస్పద ఫ్రంట్ రన్నింగ్ మధ్య క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌పై సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్‌ను సెబి నిర్వహించినట్లు తెలియడం చాలామంది ఇన్వెస్టర్లు తమ డబ్బును విత్‌డ్రాచేసుకున్న విషయంవిదితమే. కంపెనీ ప్రస్తుతం దేశంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ అయిన క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఒక ఇ-మెయిల్ ఎఫ్ఎక్యూలో డేటాను సేకరించి విశ్లేషించడానికి రెగ్యులేటర్ ద్వారా సెబి దర్యాప్తు ఒక సాధారణ ప్రక్రియ అని పేర్కొంది.

# వాణిజ్యం

# బ్యాంకులో డబ్బులేకున్నా యుపిఐ చెల్లింపులు!

**ముంబై, జులై 14:** దేశంలో యుపిఐ చెల్లింపుల విధానం ఎంత వేగంగా వృద్ధి చెందిందో మనందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉంటేనే యుపిఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉండేది. అయితే త్వరలో డబ్బులు లేకున్నా చెల్లింపులు చేయడానికి అవకాశం రాబోతోంది. రానున్న రోజుల్లో యూజర్లు తమ బ్యాంకు ఖాతాలో డబ్బు లేకపోయినా సులభంగా యుపిఐచెల్లింపులు చేయగలుగుతారు. యుపిఐ ఉపయోగించే కస్టమర్ల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా త్వరలో క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని ప్రారంభించబోతోంది. వాస్తవానికి యుపిఐపై క్రెడిట్ లైన్ 9నెలల క్రితమే ప్రకటించబడింది. ఈ సదుపాయం ప్రారంభించిన తర్వాత వినియోగదారుల యుపిఐ ఖాతా క్రెడిట్ కార్డు లాగా పని చేస్తుంది. వాస్తవానికి యుపిఐపై క్రెడిట్ లైన్ అనేది బ్యాంకు ఖాతాలను ఉపయోగంచే కస్టమర్‌ను ముందస్తుగా ఆమోదించ బడిన రుణం. ప్రతి కస్టమర్ తన సిబిల్ స్కోర్ ప్రకారం క్రెడిట్ లైన్ పొందుతారని కార్పొరేషన్ చెబుతోంది. దీని ద్వారా బిజినెస్ ఖాతాలకు మాత్రమే చెల్లింపులు చేయడం కుదురుతుంది. అయితే ఈ క్రెడిట్ లైన్ వినియోగించుకున్నందుకు బ్యాంకులు నిర్దిష్ట వడ్డీని వసూలు చేస్తాయి. ఈ విషయమై ఇప్పటికే పలు ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులతో కార్పొరేషన్ చర్చలు జరిపింది. ఇప్పటివరకు ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు చేరడానికి అంగీకరించాయి. ఈ సౌకర్యం వినియోగదారులకే కాకుండా దుకాణదారులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రస్తుతం క్రెడిట్ కార్డు ద్వారా రూ.2వేల కంటే ఎక్కువ చెల్లింపు చేస్తే దుకాణదారులు దాదాపు రెండు శాతం ఛార్జీని చెల్లించాలి. యుపిఐలో క్రెడిట్ లైన్ పొందిన తర్వాత అటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదని తెలుస్తోంది. క్రెడిట్‌కార్డు ద్వారా రూపే కార్డుయూజర్లు తన బిల్లింగ్ సైకిల్ కాలంలో చేసే చెల్లింపులకు ఎలాంటి వడ్డీని చెల్లించనక్కర్లేదని మనందరికీ తెలిసిందే. అయితే యుపిఐ క్రెడిట్ సింపుల్‌గా చెప్పాలంటే ఇది ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం లాగా పని చేస్తుంది.



# ఖాతాదారుల భద్రతకు 'సేఫ్టీ రింగ్'..

**ముంబై, జులై 14:** పెరుగుతున్న సైబర్ మోసాల నుంచి రక్షణకోసం ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు ఇటీవల తన ఇంటర్నెట్ బ్యాంకింగ్ సిస్టమ్, మొబైల్ బ్యాంకింగ్ సిస్టమ్‌లో కొత్త భద్రతా ఫీచర్ 'సేఫ్టీ రింగ్'ని ప్రవేశపెట్టింది. మోసగాళ్లు అనధికారికంగా యాక్సెస్ చేసే సంభావ్య నష్టాలను తగ్గించడానికి ఈ మెకానిజం అదనపు భద్రతను అందిస్తుందని పిఎన్‌బి ఒక ప్రకటనలో తెలిపింది. సేఫ్టీ రింగ్ అనేది ఐచ్ఛిక ఫీచర్. ఇది ఆన్‌లైన్ మూసివేతపై టర్మ్ డిపాజిట్లకు సంబంధించిన రోజువారీ లావాదేవీల పరిమితిని సెట్ చేయడానికి కస్టమర్‌లను అనుమతిస్తుంది. సెట్ పరిమితి మొత్తం వరకు టీడీలపై ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని పొందుతుంది. కస్టమర్ నిర్ణయించిన పరిమితి కన్నా లిడేటెడ్ డిజిటల్ ఛానెల్ల పరిమితిగా ఉండాలి. దాని వరకు కస్టమర్ టీడీని మూసివేయవచ్చు. లేదా టీడీలో ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాన్ని పొందవచ్చు. సెట్ చేసిన తర్వాత భద్రతా ఫీచర్ 'సేఫ్టీ రింగ్' ఏ డిజిటల్ ఛానెల్ల ద్వారా కస్టమర్ నిర్వచించిన పరిమితిని మించి టీడీని మూసివేయడం, ఉపసంహారించుకోవడం, రుణాల కోసం (ఓవర్‌డ్రాఫ్ట్) ఉపయోగించడం కుదరదు. అదేవిధంగా ఇటీవల ప్రైవేట్ రుణదాత ఐసిఐసిఐ బ్యాంకు తన కస్టమర్లు ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ నుంచి సహాయం తీసుకోకుండా తక్షణమే బహుళ బ్యాంకింగ్ సేవలను లాక్/అన్‌లాక్ చేయడానికి వీలుగా 'స్మార్ట్‌లాక్' అనే ప్రత్యేకమైన భద్రతా చర్యను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఫీచర్ ఐ మొబైల్ పేలో అందుబాటులో ఉంది. ఇది ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐ, క్రెడిట్, డెబిట్ కార్డులకు యాక్సెస్‌ను లాక్/అన్‌లాక్ చేయడానికి వినియోగదారులకు అధికారం ఇస్తుంది. కేవలం ఒక బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా వారి భద్రతను నిర్ధారిస్తుంది. స్మార్ట్ లాక్ కస్టమర్‌లు మొత్తం ఐమొబైల్ పేలాక్/అన్‌లాక్ చేయడానికి కూడా అనుమతిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.